307045

Solitaire amongst Diamond Merchants
నాథాలాల్ & కం.
వజ్రాలు చేయువారు
రాయపేటవారు, మద్రాసు-600 003
ఫోన్: 32396 & 21843

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO.

స్వాన్ మిండ్స్
అమృతాంజన్ లిమిటెడ్
వారి మరొక గొప్ప రచనా

ANDHRA PATRIKA—Regd. No. H/HD 231—Licenced to post without prepayment – హైదరాబాదు – బుధవారం – 16-4-1986 – సంపుటం: 73 – సంచిక: 14 – పుటలు: 8 – వెల: 70 పైసలు – HYDERABAD EDITION

లిబియాపై అమెరికా దాడి

గడాఫీ భవనంపై బాంబులు: రేవు, విమానాశ్రయం ధ్వంసం

ట్రిపోలీ, ఏప్రిల్ 15:

నేటి ఉదయం అమెరికా వైమానిక దళం లిబియాపై దాడి చేసింది. లిబియా అధ్యక్షుడు కర్నల్ గడాఫీ భవనం కూడా దాడికి గురైంది.

భారత్, పాకిస్తాన్, చైనా, అలీనోద్యమ సదస్సు అత్యవసర సమావేశం అమెరికా చర్యను తీవ్రంగా గర్హించాయి. అయితే బ్రిటన్ మాత్రం అమెరికాను సమర్థించింది.

ఈ దాడిపట్ల అమెరికా అధ్యక్షుడు శ్రీ రీగన్ సంతృప్తిని వ్యక్తం చేస్తూ "ఇది గడాఫీ భీభత్స పాలనకు అంతం" అని అభివర్ణించారు. అంతేకాక అవసరమైతే మళ్ళీ దాడి చేస్తామని కూడా శ్రీ రీగన్ హెచ్చరించారు.

లిబియాలోని ట్రిపోలీ, బెంఘాజి నగరాలలో తమ ఆస్తులను అమెరికా గడాఫీఅంతర్జాతీయ తీవ్రవాదానికిపాల్పడు యుద్ధ విమానాలు పేల్చివేశాయి. వాటిలో నాట్లు తమ వద్ద సాక్ష్యం వుందని. లిబియా నాయకుడు కర్నల్ గడాఫీ వట్టిమ బెర్లిన్ ప్రేలుళ్ళకు ఆయన కారకుడని అమెరికా వాదిస్తోంది.

ఈ దాడి భారత కాలమానం ప్రకారం ఉదయం 5.30 గంటలకు జరిగింది. దాడి తరువాత బ్రిటన్ స్థావరంనుండి బయలుదేరిన బాంబుడు విమానం కానీ క్షేమంగా లేదని అమెరికా రక్షణమంత్రి శ్రీ కాస్పర్ వీన్ బెర్గర్ తెలిపాడు.

కర్నల్ గడాఫీ ఇద్దరువులు కొందరు యీ దాడిలో గాయపడ్డారని, మూడు జెట్ విమానాలను తాము కూల్చివేశామని లిబియా రేడియో ప్రకటించింది. అయితే కూలిపోయిన విమానం కూలిపోయిందని ఆమోదించటానికి వీలులేదని శ్రీ వీన్‌బెర్గర్ అన్నాడు. అమెరికా విమానాలు ట్రిపోలి రేవులు, సైనిక విమానాశ్రయం, ట్రిపోలీ విమానాశ్రయంలోని సైనిక విభాగం, రెండు బారాక్‌లు, ఒక శిక్షణా కేంద్రాన్ని నాశనం చేశాయని బెలిజిన్ తెలిపింది.

శ్రీ గడాఫీ ప్రధాన కార్యాలయ విధ్వంసం తమ లక్ష్యమని ఒక అమెరికా అధికారి తెలిపాడు. ఈ దాడి 20 నిముషాలపాటు సాగిందని బెలిజిన్ విలేకరులు తెలిపారు. బెంఘాజీ సమీపంలోని రెండు లక్ష్యాలు కూడా నాశనం చేశాడు. గత వారం యీ ప్రాంతం నుండి రష్యా నౌకలు తొలగిపోవటంతో అమెరికాకు దాడిచేయటానికి అవకాశం లభించిందని పెంటగన్ అధికారి ఒకరు తెలిపాడు.

సోమవారం రాత్రి ట్రిపోలికి ఉత్తరంగా 30 యుద్ధనౌకలు, 270 విమానాలతో కూడిన అమెరికా విమానవాహక యుద్ధ బృందాలు కేంద్రీకృతమైనాయి, గతనెల అమెరికా షష్టమదళం లిబియా దళాలతో ఏట్రిజలసంధి వివాదం కారణంగా తలపడింది, లిబియా నాయకుడు తమ ఆస్తులను అమెరికా గడాఫీఅంతర్జాతీయ తీవ్రవాదానికిపాల్పడు యుద్ధ విమానాలు పేల్చివేశాయి. వాటిలో నాట్లు తమ వద్ద సాక్ష్యం వుందని. లిబియా నాయకుడు కర్నల్ గడాఫీ వట్టిమ బెర్లిన్ ప్రేలుళ్ళకు ఆయన కారకుడని అమెరికా వాదిస్తోంది.

ఆ ప్రేలుడులో ఒక అమెరికా సైనికుడు, ఒక్కవనిత మరణించగా 230 మంది గాయపడ్డారు. అయితే శ్రీ గడాఫీ యీ ఆరోపణలను తిరస్కరించాడు.

నేటి దాడికి ముందు లిబియా ఒక ప్రకటనలో యూరోపియన్ దేశాలు లిబియాపై ఆంక్షలు విధించటం ద్వారా రాజకీయ, ఆర్థిక తీవ్రవాదాన్ని అవలంబిస్తున్నాయని విందించింది. అంతేకాక స్నేహపూరితమైన ఐరోపా రాజ్యాల మధ్య వ్యాపిస్తున్న హింసాకాండను గూర్చి చర్చించటానికి మధ్యధరా దేశాల అంతర్జాతీయ సదస్సుకు పిలుపునిచ్చింది.

లిబియాపై దౌర్జన్యకర చర్యలను అమెరికా, యూరోపుదేశాలు పంచుకుంటున్నాయని, అమెరికా సైనిక తీవ్రవాదానికి పాల్పడుతుంటే, యూరోపుదేశాలు రాజకీయ, ఆర్థిక తీవ్రవాదానికి పాల్పడుతున్నాయని జనరల్ పీపుల్స్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ గడాఫీ అభిప్రాయపడ్డారు.

గడాఫీ కుమార్తె మరణం

అమెరికా జరిపిన దాడిలో లిబియా నాయకుడు కర్నల్ గడాఫీ పెంపుడు కుమార్తె మరణించింది. ఇద్దరు కొడుకులు,ఇద్దరు సభ్యులు గాయపడ్డారు. బి. బి. సి. వార్తాసంస్థ విలేకరి ఒకరు ఈ సమాచారాన్ని వెల్లడించారు. లిబియా రేడియో మిగిలిన వివరాలను ప్రకటించలేదు.

ఇదిలా వుండగా సిరియా, అరబ్‌లీగ్‌లోని 21 సభ్య దేశాలు లిబియాకు తమ మద్దతును ప్రకటించాయి. ఈ రెండు దేశాలమధ్య సరిహద్దు వివాదానికు అరబ్ దౌత్యవేత్తలు కృషి చేయాలని పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రి శ్రీ డీట్రిచ్ జెన్‌స్చెర్ విజ్ఞప్తి చేశాడు.

లిబియా దౌత్యవేత్తల రాకపోకలపై యూరోపుదేశాలు ఆంక్షలు విధించాయి, ఆయుధ విక్రయంపై కూడా నిషేధం విధించాడు. లిబియన్ల వీసా విధానం క్లిష్టతరం చేశాడు. యూరోపు దేశాలలోని లిబియా రాయబార కార్యాలయాలను మూసివేయాలని నెదర్లాండ్స్ ప్రతిపాదించింది.

లిబియా దౌత్యవాదులు కదలికలపై నియమాలు విధించాయి. అమెరికా తమపై దాడి చేస్తే యూరోపులో అమెరికా స్థావరాలను నాశనం చేస్తామని లిబియా హెచ్చరించటం అర్థరహితమని యూరోపుదేశాల్లోని దేశాంగ మంత్రుల అత్యవసర సమావేశం విరసించింది.

అయితే మధ్యధరాప్రాంతాన్ని "శాంతి కాసారం"గా రూపొందించాలని శ్రీగడాఫీ సోమవారంనాడు అన్నాడు. అమెరికా దాడికిముందు ట్రిపోలీ ఉద్రిక్తతలో వున్నా ప్రశాంతంగానే కనిపించింది. కాని విదేశీయులుమాత్రం దేశాన్ని వదలివెళుతున్నట్లు విదేశీ రాయబార కార్యాలయాలు తెలిపాయి.

స్పీక్స్ ప్రకటన

అమెరికన్లపై లిబియా జరిపిన దౌర్జన్యకు ప్రతీకారంగా లిబియాపై దాడులు జరిపామని అమెరికా అధ్యక్షుని ప్రతినిధి శ్రీ లారీ స్పీక్స్ ప్రకటించాడు. లిబియాలోని తీవ్రవాద స్థావరాలపై తమ వైమానిక దళంవాడి చేసిందని ఆయన తెలిపాడు. పశ్చిమ బెర్లిన్ ప్రేలుడులకు లిబియా బాధ్యత వహించాలని ఆయన అన్నాడు, ఆ సందర్భంలో లిబియా రాయబార కార్యాలయ సిబ్బందిని సాక్ష్యాలున్నాయని ఆయన తెలిపాడు.

తీవ్రవాద కేంద్రాలపై, సైనిక స్థావరాలపై దాడి పూర్తిచేసి తమ విమానాలు తిరిగి వస్తున్నాయని శ్రీ స్పీక్స్ అన్నారు. లిబియా అమెరికాపై జరుపదలచిన దాడులకు సంబంధించిన సాక్ష్యం తమవద్దవుందనికూడా ఆయన ప్రకటించాడు, తమ దాడులలో పౌరనష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు శ్రీ స్పీక్స్ తెలిపాడు.

అమెరికా చర్యవలన తీవ్రవాదానికి తెరపడుతుందా అనే విషయంపై అనుమానాలు తలెత్తుతున్నాయి. అమెరికా విదేశీ సంబంధాల సంఘానికి చెందిన శ్రీ పాల్‌కిస్‌బర్గ్ యీ చర్యవలన అమెరికన్లపై తీవ్రవాదచర్యలు మరింత పెరుగవచ్చునని అన్నాడు.

అమెరికా దేశీయాంగమంత్రి శ్రీ జార్జ్ షుల్జ్ విలేకరులతో మాట్లాడుతూ "ఈదాడి లిబియాతో సమస్యలు తేల్చుకోవటానికి కాదు తీవ్రవాదానికి వ్యతిరేకంగా మాత్రమే"నని అన్నాడు. భవిష్యత్తు కార్యక్రమాన్ని వివరిస్తూ ఆయన పరిస్థితికి అనుగుణంగా వ్యవహరిస్తామని అన్నాడు. ప్రత్యేక పరిస్థితులలో అమెరికా సైనికచర్య జరుపుతుందని స్పష్టం చేశాడు.

వాషింగ్టన్‌లోని రష్యా అధికారిని దేశీయాంగశాఖ కార్యాలయానికి పిలిపించి యీ సైనికచర్యను గూర్చి తెలిపాయని శ్రీ షుల్జ్ వెల్లడించాడు. అమెరికా దాడి లిబియా తీవ్రవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్నదేకాని ఏ విధంగాను రష్యా వ్యతిరేక చర్యకాదని ఆయనకు చెప్పామని శ్రీ షుల్జ్ తెలిపాడు.

ప్రపంచ వ్యాప్తంగా వున్న అమెరికా రాయబార కార్యాలయాలు, సైనిక స్థావరాలను అప్రమత్తం చేశాడు.

ఇదిలావుండగా సిరియా, అరబ్‌లీగ్‌లోని 21 సభ్యదేశాలు లిబియాకు తమ మద్దతును ప్రకటించాయి. ఈ రెండు దేశాలమధ్య సరిహద్దు వివాదానికు అరబ్ దౌత్యవేత్తలు కృషి చేయాలని పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రి శ్రీ డీట్రిచ్ జెన్‌స్చెర్ విజ్ఞప్తి చేశాడు.

లిబియా దౌత్యవేత్తల రాకపోకలపై యూరోపుదేశాలు ఆంక్షలు విధించాయి, ఆయుధ విక్రయంపై కూడా నిషేధం విధించాడు. లిబియన్ల వీసా విధానం క్లిష్టతరం చేశాడు. యూరోపు దేశాలలోని లిబియా రాయబార కార్యాలయాలను మూసివేయాలని నెదర్లాండ్స్ ప్రతిపాదించింది.

లిబియా దౌత్యవాదులు కదలికలపై నియమాలు విధించాయి. అమెరికా తమపై దాడి చేస్తే యూరోపులో అమెరికా స్థావరాలను నాశనం చేస్తామని లిబియా హెచ్చరించటం అర్థరహితమని యూరోపుదేశాల్లోని దేశాంగ మంత్రుల అత్యవసర సమావేశం విరసించింది.

అయితే మధ్యధరాప్రాంతాన్ని "శాంతి కాసారం"గా రూపొందించాలని శ్రీగడాఫీ సోమవారంనాడు అన్నాడు. అమెరికా దాడికిముందు ట్రిపోలీ ఉద్రిక్తతలో వున్నా ప్రశాంతంగానే కనిపించింది. కాని విదేశీయులుమాత్రం దేశాన్ని వదలివెళుతున్నట్లు విదేశీ రాయబార కార్యాలయాలు తెలిపాయి.

స్పీక్స్ ప్రకటన

అమెరికన్లపై లిబియా జరిపిన దౌర్జన్యకు ప్రతీకారంగా లిబియాపై దాడులు జరిపామని అమెరికా అధ్యక్షుని ప్రతినిధి శ్రీ లారీ స్పీక్స్ ప్రకటించాడు. లిబియాలోని తీవ్రవాద స్థావరాలపై తమ వైమానిక దళంవాడి చేసిందని ఆయన తెలిపాడు. పశ్చిమ బెర్లిన్ ప్రేలుడులకు లిబియా బాధ్యత వహించాలని ఆయన అన్నాడు, ఆ సందర్భంలో లిబియా రాయబార కార్యాలయ సిబ్బందిని సాక్ష్యాలున్నాయని ఆయన తెలిపాడు.

తీవ్రవాద కేంద్రాలపై, సైనిక స్థావరాలపై దాడి పూర్తిచేసి తమ విమానాలు తిరిగి వస్తున్నాయని శ్రీ స్పీక్స్ అన్నారు. లిబియా అమెరికాపై జరుపదలచిన దాడులకు సంబంధించిన సాక్ష్యం తమవద్దవుందనికూడా ఆయన ప్రకటించాడు, తమ దాడులలో పౌరనష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు శ్రీ స్పీక్స్ తెలిపాడు.

అమెరికా చర్యవలన తీవ్రవాదానికి తెరపడుతుందా అనే విషయంపై అనుమానాలు తలెత్తుతున్నాయి. అమెరికా విదేశీ సంబంధాల సంఘానికి చెందిన శ్రీ పాల్‌కిస్‌బర్గ్ యీ చర్యవలన అమెరికన్లపై తీవ్రవాదచర్యలు మరింత పెరుగవచ్చునని అన్నాడు.

అమెరికా దేశీయాంగమంత్రి శ్రీ జార్జ్ షుల్జ్ విలేకరులతో మాట్లాడుతూ "ఈదాడి లిబియాతో సమస్యలు తేల్చుకోవటానికి కాదు తీవ్రవాదానికి వ్యతిరేకంగా మాత్రమే"నని అన్నాడు. భవిష్యత్తు కార్యక్రమాన్ని వివరిస్తూ ఆయన పరిస్థితికి అనుగుణంగా వ్యవహరిస్తామని అన్నాడు. ప్రత్యేక పరిస్థితులలో అమెరికా సైనికచర్య జరుపుతుందని స్పష్టం చేశాడు.

వాషింగ్టన్‌లోని రష్యా అధికారిని దేశీయాంగశాఖ కార్యాలయానికి పిలిపించి యీ సైనికచర్యను గూర్చి తెలిపాయని శ్రీ షుల్జ్ వెల్లడించాడు. అమెరికా దాడి లిబియా తీవ్రవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్నదేకాని ఏ విధంగాను రష్యా వ్యతిరేక చర్యకాదని ఆయనకు చెప్పామని శ్రీ షుల్జ్ తెలిపాడు.

ప్రపంచ వ్యాప్తంగా వున్న అమెరికా రాయబార కార్యాలయాలు, సైనిక స్థావరాలను అప్రమత్తం చేశాడు.

ఇదిలావుండగా సిరియా, అరబ్‌లీగ్‌లోని 21 సభ్యదేశాలు లిబియాకు తమ మద్దతును ప్రకటించాయి. ఈ రెండు దేశాలమధ్య సరిహద్దు వివాదానికు అరబ్ దౌత్యవేత్తలు కృషి చేయాలని పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రి శ్రీ డీట్రిచ్ జెన్‌స్చెర్ విజ్ఞప్తి చేశాడు.

లిబియా దౌత్యవేత్తల రాకపోకలపై యూరోపుదేశాలు ఆంక్షలు విధించాయి, ఆయుధ విక్రయంపై కూడా నిషేధం విధించాడు. లిబియన్ల వీసా విధానం క్లిష్టతరం చేశాడు. యూరోపు దేశాలలోని లిబియా రాయబార కార్యాలయాలను మూసివేయాలని నెదర్లాండ్స్ ప్రతిపాదించింది.

లిబియా దౌత్యవాదులు కదలికలపై నియమాలు విధించాయి. అమెరికా తమపై దాడి చేస్తే యూరోపులో అమెరికా స్థావరాలను నాశనం చేస్తామని లిబియా హెచ్చరించటం అర్థరహితమని యూరోపుదేశాల్లోని దేశాంగ మంత్రుల అత్యవసర సమావేశం విరసించింది.

అయితే మధ్యధరాప్రాంతాన్ని "శాంతి కాసారం"గా రూపొందించాలని శ్రీగడాఫీ సోమవారంనాడు అన్నాడు. అమెరికా దాడికిముందు ట్రిపోలీ ఉద్రిక్తతలో వున్నా ప్రశాంతంగానే కనిపించింది. కాని విదేశీయులుమాత్రం దేశాన్ని వదలివెళుతున్నట్లు విదేశీ రాయబార కార్యాలయాలు తెలిపాయి.

చైనా ఖండన

లిబియాపై అమెరికా దాడులను చైనా ఖండించింది. అయితే తాము పెంపుడు వ్యతిరేకిస్తున్నట్టు బీజింగ్‌లో చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన చేసింది.

పాకిస్తాన్ కూడా

లిబియాపై అమెరికా జరిపిన దాడిని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ యాకూబ్ ఖాన్ ఖండించాడు. ఈ దాడి సమితి ప్రణాళికను ఉల్లంఘిస్తున్నదని ఆయన అన్నాడు.

రేపు జరిగే విఖండ దేశాల మంత్రుల స్థాయి సమావేశానికి హాజరయ్యే నిమిత్తం ఢిల్లీకి బయల్దేరి వెళ్ళబోయే ముందు ఆయన విమానాశ్రయంలో మాట్లాడుతూ సమావేశంలో అమెరికా దాడి గురించి చర్చించనున్నట్లు చెప్పాడు.

బ్రిటన్ మద్దతు

అమెరికా దాడులను తాను మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నట్టు బ్రిటన్ తెల్పింది. పెంపుడు దాడుల వెనుక లిబియా నాయకుడు గడ్డాఫీ హస్తం ఉన్నట్టు తిరుగులేని సాక్ష్యం ఉన్నట్టు బ్రిటన్ పేర్కొన్నది.

బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ హావె లండన్ రేడియోలో మాట్లాడుతూ బ్రిటన్‌లోని అమెరికన్ ఎఫ్-111 ఫైటర్ బాంబర్లలో 18 ఈ దాడులలో పాల్గొనడానికి ప్రధాని శ్రీ మార్గరెట్ థాచర్ అంగీకరించినట్టు ధృవపరిచాడు. ఆత్మరక్షణార్థం ఈ దాడులు జరపవలసివచ్చిందని ఆయన అన్నాడు.

ఇరవై విమానాలు కూల్చివేత?

లిబియాపై దాడి చేసిన అమెరికా విమానాల్లో కనీసం ఇరవై విమానాలనుకూల్చివేసినట్టు రేడియో ట్రిపోలీ ప్రకటించింది. బ్రిటన్‌లోవున్న "ఎఫ్ బి-111" తరహా బాంబర్లు, అమెరికా అరబ నౌకాదళానికి చెందిన నౌకలనుంచి "ఎఫ్-14" తరహా విమానాలు దాడుల్లో పాల్గొన్నట్లు లిబియా వైమానిక దళ వార్తలు తెలిపాయి.

కూలిపోయిన అమెరికా విమానాలను ఇంకా లెక్కిస్తూనే వున్నారని ట్రిపోలి రేడియో పేర్కొంది.

ఒక్క విమానం జాడ తెలియలేదని మాత్రమే అమెరికా చెప్తున్నది.

ప్రెంచి కార్యాలయం దాడులకు గురి

లండన్, ఏప్రిల్ 15:

అమెరికా విమానదాడుల అనంతరం ట్రిపోలీలోని సెంట్రల్ ఆస్పత్రికి మృతులు, క్షతగాత్రులు 100 మంది దాకా తరలించబడినట్లు ట్రిపోలీ నుండి బి.బి.సి. తెలియజేసింది.

సెంట్రల్ ఆస్పత్రికి తరలించబడిన బాధితుల్లో 60 మొదలుకొని 100దాకా ఉన్నట్లు, మరో రెండు ఆస్పత్రులకు మరికొంత మంది తరలించబడినట్లు సెంట్రల్ ఆస్పత్రిలోని ఒక సీనియర్ డాక్టర్ మాటలను ఉదహరిస్తూ బి.బి.సి. కరస్పాండెంటు తెల్పాడు.

తాను వీధులలో అనేక శవాలను చూశానని, సెంట్రల్ ట్రిపోలీలో ఒకటిన్నదాగా దెబ్బతిన్నదని అమె తెల్పాడు. ఫ్రెంచి రాయబార కార్యాలయం దాడులకు గురైందని, దాని సమీపంలోని డిపార్టుమెంట్ స్టోర్లు పూర్తిగా ధ్వంసమై పోయిందని, గాయపడినవారిలో విదేశీయులు ఉన్నారని అమె తెలియజేశారు.

విదేశీయులు మృతి

ట్యూనిస్, ఏప్రిల్ 15

లిబియాపై అమెరికా దాడి పలితంగా అనేక జపాన్ కొద్దీ పౌరులు, ముఖ్యంగా విదేశీయులు మరణించినట్లు రేడియో ట్రిపోలీ ప్రకటించింది.

జనావాస ప్రాంతాలపై జరిగిన దాడికి గురైన వారు మరణించారా, లేక గాయపడ్డారా. అనే విషయాన్ని రేడియో స్పష్టీకరించలేదు. కాని ఆ ప్రాంతాలలోని వారు మరణించి వుంటారనే ఆ ప్రకటన భావమని పరిశీలకులు అంటున్నారు.

విఖండ దేశాల ఖండన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

బారత్‌తోసహా అన్ని అలీన ఉద్యమ సభ్యదేశాలు లిబియాపై అమెరికా విమాన దాడులను ఖండించాయి.

లిబియా రాజధాని ట్రిపోలీలో వి

విద్యార్థులను కాపాడిన ప్రిన్సిపాల్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 15

"కూటి కోసం కోటి విద్యలు" అన్నదెవరో వెనుకటికి. ఆ కోటి విద్యల్లో వాకటయిన "మోసం"తో

జి. ఇ. ప్రసాద్‌కుమార్

10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసి, డబ్బు తీసికొని పారిపోయిన ఒక ప్రిన్సిపాల్ ఉదంతం వెలుగులోకి వచ్చింది. ఆ ప్రిన్సిపాల్ బందారాన్ని మోసపోయిన విద్యార్థులే బయటపెట్టారు.

ఎర్రగడ్డలో వుంటున్న ఆ పాఠశాల పేరు "సాహిత్య వాణి". బాబ్‌కోపాల్ అనే వ్యక్తి ఆ పాఠశాలకు ప్రిన్సిపాల్‌గా వ్యవహరిస్తున్నాడు. "ఎల్. కె.జి. నుంచి 10వ తరగతి వరకు సుమారు 15 మంది టీచర్లే పాఠాలు చెబుతుంటారు. పాపం వారికి జీతాలు సరిగా ఇవ్వక పలాయించేవాడు మా ప్రిన్సిపాల్. ఇప్పుడు వారినే కాదు మా ప్యూపిల్స్ నంతా నాశనం చేసినా

కె. శుభరాణి

10వ తరగతి విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసి, డబ్బు తీసికొని పారిపోయిన ఒక ప్రిన్సిపాల్ ఉదంతం వెలుగులోకి వచ్చింది. ఆ ప్రిన్సిపాల్ బందారాన్ని మోసపోయిన విద్యార్థులే బయటపెట్టారు.

ఎర్రగడ్డలో వుంటున్న ఆ పాఠశాల పేరు "సాహిత్య వాణి". బాబ్‌కోపాల్ అనే వ్యక్తి ఆ పాఠశాలకు ప్రిన్సిపాల్‌గా వ్యవహరిస్తున్నాడు. "ఎల్. కె.జి. నుంచి 10వ తరగతి వరకు సుమారు 15 మంది టీచర్లే పాఠాలు చెబుతుంటారు. పాపం వారికి జీతాలు సరిగా ఇవ్వక పలాయించేవాడు మా ప్రిన్సిపాల్. ఇప్పుడు వారినే కాదు మా ప్యూపిల్స్ నంతా నాశనం చేసినా



ఇ. రాజేశ్వరి

విద్యార్థులు పేర్కొన్నారు.

16 నుంచే పరీక్షలు కనుక ఇవాళ ఎలాగైనా హాల్ టికెట్లు తీసికోవాలనే ఉద్దేశంలో తామంతా వెళితే ప్రిన్సిపాల్ తమ డబ్బు తీసికొని పారిపోయాడని, ప్రిన్సిపాల్ భార్యను తామంతా నిలదీస్తే ఎక్కడ వెళ్ళాడో తెలియదని చెప్పిందని వారు పేర్కొన్నారు.

దాంతో తామంతా పాఠశాలలోకి బలవంతంగా ప్రవేశించి సోదా జరిపితే తాము పోలోలంటించి ఇచ్చిన అప్లికేషన్ ఫారములు, 7వ తరగతి సర్టిఫికెట్లు యదాతథంగా హైళ్ళలో దొరికాయని వారు తెలిపారు. తమ అప్లికేషన్ ఫారాలను, ఎస్.ఎస్.సి. బోర్డులో ఇవ్వకుండా, ఇచ్చినట్లు ప్రిన్సిపాల్ నాటకం ఆడి మోసం చేశాడని ఆరవిపై చర్య తీసికోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

ఈ ప్రిన్సిపాల్ గత ఏడాది కూడ



జి. పి. రాజు

10వ తరగతి పరీక్షకు కూర్చున్న 9 మంది విద్యార్థుల ఫీజు ఎత్తుకపోయాడనీ చివరకు అనేక విమర్శలకు గురయి వారిని సప్లిమెంటరీ పరీక్షలకు కూర్చోబెట్టాడని ఒకవిద్యార్థి తండ్రి డా॥ జి. ఎం. ఇమ్మానుయేల్ ఆరోపించాడు.

విద్యార్థుల భవిష్యత్తును మోసంతో నాశనం చేసిన ప్రిన్సిపాల్‌ను వెంటనే పట్టుకొని తగినంగా శిక్షించాలని కాంగ్రెసు శాసనసభ్యుడు శ్రీ పి. జనార్దన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండు చేశాడు. శ్రీ రెడ్డి చేసిన విన్యాసాలపై పనస్‌నగర్ పౌరులు ఆ ప్రిన్సిపాల్‌పై తీవ్రంగా గాలిస్తున్నారు.



కె. విజయ

బారత్ దిగ్భ్రాంతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:

లిబియాపై అమెరికా దాడి పట్ల భారత్ దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేసింది.

లిబియాతీరంలో అమెరికా షష్టమ నౌకాదళ సంచారం గూర్చి భారత్ విచారాన్ని వెలిబుచ్చిన మరునాడే యీ దాడి జరిగింది. ప్రధాని శ్రీ రాజీవ్ యీ నూతన పరిణామాలను గూర్చి సీనియర్ అధికారులతో అత్యవసర చర్చలు జరుపుతున్నాడు.

ఎం. పి. ల ఆగ్రహం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

లిబియాపై అమెరికా వైమానిక దాడులను లోక్‌సభలో సభ్యులు తీవ్ర ఆగ్రి

(6వ పేజీ చూడుడు)



శోభరాజ్ తప్పించుకు పారిపోయిన వార్తవున్న పేపరు చదువుతావా? దానితోపాటు అతను దొరికినట్టు వార్తవున్న పేపరుకూడా తెస్తాను, కూర్చుని చదువుకో!

ట్రాక్టర్-బస్సుఢీ: 8మందిమృతి

హైదరాబాదు, ఏప్రిల్ 15

కరీంనగర్‌కు 35 కి.మీ. దూరంలో గల సత్తుపల్లి వద్ద తీర్థ యాత్రికులతో వస్తున్న ఒక ట్రాక్టరు ఒక రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్సును ఢీ కొనటంతో సంభవించిన ప్రమాదంలో 8 మంది మరణించగా మరో 35 మంది గాయపడ్డారు.

మరణించిన వారు క్షతగాత్రులూ అందరూ ట్రక్కులో ప్రయాణంచేస్తున్నవారే. 7 గురు ప్రయాణీకులు ప్రమాద స్థలంలో అక్కడికక్కడ మరణించగా మరో వ్యక్తి హాస్పిటలులో చేర్చబడిన తర్వాత ప్రాణాలు విడిచాడు. గాయపడి చికిత్స పొందుతున్నవారు ప్రమాదస్థితిని చూడవలసిందని న్యాయశాఖ మంత్రి శ్రీ రాజేశంగౌడ్‌ను, రాష్ట్ర రోడ్డు సంస్థ చైర్మన్ శ్రీ ఆరేటి కోటేశ్వరరావు కోరారు. సాధ్యమైనంత సహాయం అందచేయవలసిందని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.

ఈ ప్రమాదవార్త తమను తీవ్రకలవిపేసిందని దేవాదాయ, గృహనిర్మాణ శాఖల మంత్రి శ్రీ యర్రబోరు రావు ఒక సందేశ సందేశంలో అన్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియచేస్తూ, బాధితులకు జిల్లా అధికారులు సాధ్యమైనంత సహాయాన్ని అందచేయగలరని అన్నారు.

ట్రాక్టర్‌లోని వారంతా గన్నవరం నాస్తవ్యులు. కొండకట్లు గ్రామంలోని ఒక దేవాలయంలో పూజలు చేయించి గన్నవరానికి తిరిగివస్తుండగా మెట్‌పల్లి నుంచి హైదరాబాద్ వస్తున్న ఆర్.టి.సి. బస్సు వారిట్రాక్టరు ఢీ కొనడంతో ఈ ప్రమాదం సంభవించింది.

ప్రమాదం పట్ల విభ్రాంతి, విచారం ప్రకటిస్తూ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు ప్రమాద స్థలానికి వెళ్ళి చేస్తూ, క్షతగాత్రులకు సత్వర సహాయం అందేట్లు చూడవలసిందని న్యాయశాఖ మంత్రి

తీవ్రవాద స్థావరాలపై దాడి చేసాం: రీగన్

వాషింగన్, ఏప్రిల్ 15:

లిబియాలోని "తీవ్రవాదస్థావరాల" పై తాము దాడి చేశామని అమెరికా అధ్యక్షుడు శ్రీ రీగన్ సమర్థించుకున్నాడు. అంతేకాక అవసరమైతే తిరిగి దాడిచేస్తామని కూడా ఆయన కర్నల్ గడాఫీని హెచ్చరించాడు.

శత్రువ్యక్తంగా టెలివిజన్ ప్రేక్షకులను ఉద్దేశించి ప్రసంగిస్తూ అమెరికన్లు తరచుగానే పనిచేస్తామని శ్రీ రీగన్ పునరుద్ఘాటించాడు. లిబియా ప్రజలలో తమ శత్రుత్వం లేదని ఆయన అన్నాడని ఆయన తెలిపాడు.

ఇదిలా వుండగా ట్రిపోలీలోని ఫ్రెంచి రాయబార కార్యాలయం యీ దాడిలో దెబ్బతిన్నదని పారిస్‌లోని ఫ్రెంచి విదేశాంగ మంత్రిత్వశాఖ పేర్కొన్నది. అయితే ఆటువంటిది జరగటం 'అసంభవమ'ని అమెరికా రక్షణమంత్రి శ్రీ వీన్ బెర్గర్ ఖండించాడు. అమెరికా బాంబర్లను తమ గగనతలంలోకి ఫ్రాన్స్ అనుమతించలేదని, అందువల్ల500 కి.మీ. చుట్టు తిరిగి లిబియాపై దాడి చేశామని ఆయన తెలిపాడు.

స్వతంత్ర దేశంపై దురాక్రమణే: రష్యా

మాస్కో, ఏప్రిల్ 15:

లిబియాపై అమెరికా విమానాల దాడులను "టాస్" వార్తా సంస్థ ఖండించింది. ఇది ఒక సార్వభౌమత్వ దేశంపై దాహాటమయిన దురాక్రమణగా వర్ణించింది. దాడులకు ముందుగా "ప్రావ్‌దా" వ్యాఖ్యలలో అమెరికా చర్యలను లిబియా తీరంలో కవ్వింపుచర్యకు దిగడంఅనియా.

అమెరికా అధ్యక్షుని అమెరికా లో తోడ్పడే చేసుకు వేదికగా అవసరంగా వుందని తరిత్ర రక్తపాతాన్ని త్రిప్పడమే అమెరికా అధ్యక్షుని తెలిపింది.

సోవియట్ ప్రధాన ఉపవిదేశాంగ మంత్రి ఈ దాడులకు ముందుగా జరిపిన ఒక గోష్ఠిలో అమెరికా ప్రభుత్వంలో తమ నిర్మాణత్వం సంప్రతిస్తూ వచ్చిందని లిబియాపై దురాక్రమణ నిరోధమే రష్యా ఆశయమని చెప్పాడు.

లిబియాలో సోవియట్ సైనిక సలహాదారుల భద్రతవల్ల రష్యా ఆందోళన చెందుతోందనివాడు అక్కడ కేవలం సాంకేతిక అవసరాలకే వున్నారని సోవియట్ సమ్మేళనచేసిన సైనిక సామాగ్రివాడకంలో లిబియన్లకు సహాయపడుతున్నారని, వారికి శిక్షణ ఇస్తున్నారని శ్రీ వొర్జి కోర్నెంకో వివరించాడు.

మూడు అమెరికా విమానాలను లిబియా కూల్చివేసిందని చాలామంది పౌరులు మరణించారని గడాఫీ కుటుంబ సభ్యులు కూడా గాయపడ్డారని లిబియన్ రేడియో చేసిన వర్ణనలాన్ని 'టాస్' ఉదహరించింది. అమెరికా బాంబుదాడుల పరిణామాలు గురించి ఇప్పుడే మాట్లాడడం భావ్యం కాదని తెలిపింది. అయితే వియత్నాం, నికరాగ్వా, గ్రెనడాలపై అమెరికా చర్యలతో పోల్చింది.

శత్రుపక్షంలో చేరిన జనతా

(ఆంధ్రపత్రిక ప్రతినిధ

EDUCATIONAL

కరస్పాండెన్స్‌ద్వారా డాక్టర్ కండి. వివిధ రకముల మెడికల్ కోర్సులు. ఆర్.ఎం.పి/ఫార్మాసిస్ట్. వివరములకు Principal, C.L.E.H. Medical College, Old Jakkanpur, Patna - 800001.(Bihar)

బాలల మాస పత్రిక
"బాలరంజని"
తప్పక చదవండి

తపాలా సివిల్ డివిజన్, హైదరాబాద్
టెండరు ప్రకటన

ఈ క్రింది పనికిగాను పిడబ్ల్యుడి, నిపిడబ్ల్యుడి, రైల్వేలు మరియు ఎంఇఎస్‌కు చెందిన అర్హతగల కాంట్రాక్టర్ల నుండి సీలువేసిన అయిటం రేటు టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, పోస్టల్ సివిల్ డివిజన్ హైదరాబాద్-500027 వారికి కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	వివరణ	అంచనా విలువ రూ.	దరావత్తు సొమ్ము రూ.	షెడ్యూల్ ఖరీదు.
1.	విజయనగరం వద్ద పోస్టల్ సిబ్బంది క్వార్టర్లు నిర్మించుట. పవర్ హౌస్ వెలువరి సర్వీసులకు స్థలమును చదునుచేయుట.	41,382	1035	31-20

టెండరు షెడ్యూల్స్ తేది 21-4-86 మ. 3 గం॥ వరకు అన్నివారోజులలోను ఖరీదుచేయబడును. టెండరు తేది 23-4-86 మరియు టెండర్లు అదే రోజు మ 3.30 గం॥ తెరువబడును. టెండరు షెడ్యూల్స్‌కు దరఖాస్తు చేయు కాంట్రాక్టర్లు ఖరీదారోమన్నట్లు నిదర్శనం మరియు ఇటీవలి ఆదాయం పన్ను పర్టిఫికేటు తనిఖీ నిమిత్తం దాఖలు పర్చవలెను.

దక్షిణ మధ్య రైల్వే
ప్రకటన

1) దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్‌నకు చెందిన హైదరాబాద్ (ఎం జి) డివిజన్‌లోని ఇం కమ్ పేట జంక్షన్ మరియు బోధన్ సెక్షన్ మీద ఆలీ సాగర్ మరియు షాకర్‌నగర్ స్టేషన్ మధ్య గల యెదపల్లి స్టేషన్‌ను కాంట్రాక్టుపద్ధతిలో నిర్వహించుటకు హాల్ట్ స్టేషన్‌గా మార్చుటకు నిర్ణయించబడినది.

2) అందుచేత బిడ్డింగ్ హాల్ట్ వద్ద టిక్కెట్లు అమ్ము కాంట్రాక్టుదారుగా పని చేయుటకు తగిన వ్యక్తులనుండి ముఖ్యంగా రిటైరయిన స్టేషన్ మాస్టర్, బుకింగ్ క్లర్కులు, రిటైరయిన పిబిసి పోస్టుమాస్టర్, రిటైరయిన టీచర్ల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

3) కాంట్రాక్టుదారు సొమ్ము చెల్లించి మామూలుగా ముద్రించబడిన కార్డ్ టిక్కెట్లను కొనగలుగుచేసి, రైల్వే వారిచే నిర్ణయించిన రేట్ల ప్రకారం టిక్కెట్లను అమ్మవలెను. టిక్కెట్లను షాకర్‌నగర్ వద్ద నిల్వ వుంచబడును. అమ్మకాలమీద నెలకు 15% వరకు కనిష్టంగా రూ. 100 కు లోబడి గరిష్టంగా రూ. 900/- వరకు కమీషన్ అనుమతించబడును. టిక్కెట్లు కొనుగోలుచేయు సమయంలోనే కమీషన్ నష్టపాటు చేయబడును. కాంట్రాక్టరు రూ. 150/-లను సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించవలెను. మరియు రైల్వేలో ఒక ఒప్పందమును తుదర్పు చేయవలెను. మరియు రైల్వేలో ఒక ఒప్పందమును తుదర్పు చేయవలెను. మరియు రైల్వే నిబంధనలలో పూర్తి వివరాలు అనగా వేడు, విడుదలా, విద్యార్హత, వృత్తిపరిజ్ఞానం, ఆర్థిక స్థోమత వగైరాలను తెలియజేసిన కమర్షియల్ సూపరింటెండెంట్, దక్షిణ మధ్య రైల్వే, (ఎం జి) డివిజన్, సికింద్రాబాద్ - 500025 వారి చిరునామాకు దరఖాస్తులు అందుకొను ఆఖరు తేది: 30-4-86 నాడు లేదా కంటే వారు పనివలెను.

డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్,
హైదరాబాద్ (ఎంజి) డివిజన్/ఎస్ సి రైల్వే,
సికింద్రాబాద్.

/86-87

దక్షిణ మధ్య రైల్వే
టెండరు నోటీసు

ఈ క్రింద పనికి సంబంధించి విడివిడిగా సీలువేసిన టెండర్లు తేది 30-4-86 నాడు మ. 3 గం॥ వరకు ఈ క్రింది సంతకందారుడివిచే కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని వివరణ	సుమారు విలువ	డిపాజిట్ చేయవల్సిన దరావత్తు సొమ్ము
1)	కి. మీ. 174/9-10 వద్ద పనస్‌నగర్ వద్దనున్న లెవెల్ క్రాసింగ్ నం. 27/T 'A" తరగతి లెవెల్ క్రాసింగ్‌కు బదులు రోడ్ ఓవర్ బ్రిడ్జి ఏర్పరుచు సందర్భంలో రోడ్‌నకు తాత్కాలికంగా మళ్లించుట.	రూ. 3.5 లక్షలు	రూ. 8,800

గమనిక: టెండరుదార్లు తమ టెండర్లతోపాటు వీరు ఇటువంటి పనులలో అనుభవమునకు సంబంధించిన వివరాలు. సాల్వెన్సీ వగైరాలు తప్పక పంపవలెను. లేని పక్షంలో టెండరు అసంపూర్తియైనవిగా భావించి తిరస్కరించబడును. టెండర్లు తెరిచిన తర్వాత ఈ వివరాల కొరకు టెండరుదార్లతో సంప్రదింపులు జరుపబడవు.

టెండర్లు ఊ క్రింద తెలిపిన విధంగా సొమ్మును చెల్లించి యీ క్రింద సంతకందారుని కార్యాలయం నుండి పొందిన నిర్ణీత పారములందే టెండర్లు వుండవలెను.

(i) స్వయంగా సెట్టు ఒకటికి రూ. 31,85(30.00+1.85 ఎ.పి.జి.ఎస్.టి.) చెల్లించి 29-4-86 సా. 5 గం. వరకు పొందవచ్చును.

(ii) సెట్టు ఒకటికి రూ. 41.85పై. (రు 40+రు. 1.85 ఎ.పి.జి. ఎస్.టి లను చెల్లించి 22-4-86 నాటి వరకు పోస్టు ద్వారా పొందవచ్చును.

ఈ సొమ్మును చీఫ్ క్యాషియర్ (పే), ఎస్. సి. రైల్వే, వారికి గాని లేదా డివిజనల్ క్యాషియర్(పే) ఎస్.సి.రైల్వే, విజయవాడ/సికింద్రాబాద్/గుంతకల్ మరియు హుబ్లి వారికి లేదా దక్షిణ మధ్య రైల్వేపైగల ఏదైనా స్టేషన్ మాస్టరునకుగాని చెల్లించవలెను. సగము రసీదును టెండరు పాముల డారీ చేయవలసిందిగా కోరు అర్థరాత్రతో పాటు యీ కార్యాలయమునకు పంపవలెను. ఈ కార్యాలయంలో పరాసరి చెల్లింపు అంగీకరించబడదు. ఈ సొమ్ము తిరిగి యివ్వబడదు. టెండర్లు 30-4-1986 నాడు మ. 3.30 గం.కు ఈ క్రింది సంతకందారుని కార్యాలయంలో తెరువబడును.

డివిజనల్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్)II
ఎస్. సి. రైల్వే.

PUB 18/86-87

ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజి వేసవి శెలవులు

హైదరాబాదు, ఏప్రిల్ 15: దోమలగూడాలోని ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజి జూన్ మొదటి వేదివరకు వేసవి శెలవులకు మూసివుంటుంది. ఆ మర్నాడు నుంచి కాలేజి తెరుస్తారు.

ఎస్.ఎస్.సి హాల్‌టికెట్లు

ఈ నెలలో జరుగబోయే ఎస్.ఎస్.సి పరీక్షలకు ప్రయివేట్ అభ్యర్థుల హాల్ టికెట్లు జారీవారి కేంద్రాలకు పంపడం జరిగింది. ఆ కేంద్రాలకు వెళ్ళి వారు హాల్ టికెట్లు పొందవచ్చు.

పిర్‌లెస్ జాతీయానికి గవర్నర్‌కు మెమొరాండం

హైదరాబాదు, ఏప్రిల్ 15 4 లక్షల పిల్లవర్కుడు. 4వేల ఆపీసు ఉద్యోగుల భవిష్యత్తుకోసం పిర్‌లెస్ కంపెనీని జాతీయం చేయాలని కేంద్రానికి చెప్పవలసినదిగా, అఖిలభారత పిర్‌లెస్ పిల్డు వర్కర్ల సంఘం, హైదరాబాద్ ప్రాంచి కమిటీ, రాష్ట్రగవర్నర్ శ్రీమతి కుముద్ బెన్ జోషికి మెమొరాండం సమర్పించారు.

గ్రామీణాభివృద్ధికి సంగమేశ్వర బాంకు కృషి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 15 బలహీన చిన్న రైతులకుదుణసౌకర్యం కల్పిస్తూ, అభివృద్ధి పథంలో వారిని నడిపించడానికి ముందంజ వేస్తూ తమ బాంకు నాలుగేళ్ళ పూర్తి చేసుకుందని సంగమేశ్వర గ్రామీణ బాంకు చైర్మన్ శ్రీ జి.యం. సత్యనారాయణ అన్నారు. జిల్లాలో60శాఖలతోకలా అభివృద్ధిధోరణం తమబ్యాంకు నిరంతరకృషి చేస్తోందని ఈఏడు మరో 17శాఖలు ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నాయని ఆయన తెలిపారు. మహబూబ్‌నగర్‌జిల్లాలో వివిధ ప్రభుత్వ పథకాలకు తమ బాంకు ప్రోత్సాహం యిస్తోందని గత సంవత్సరం తమ బాంకు ఉత్తమలక్ష్యాలు సాధించినందుకు కలెక్టర్‌చే అవార్డు అందుకొందని శ్రీ సత్యనారాయణ తెలిపారు.

పాఠశాలలో దొంగతనం

సిద్దిపేట, ఏప్రిల్ 15: చిన్న కోడూరు మండలంలోని ఇబ్రహీంపట్నం ప్రాథమికోన్నత పాఠశాలలో గుర్తు తెలియని దొంగలు ప్రవేశించి గోడగడియారం, రేడియో, 6, 7 తరగతుల పాఠ్యపుస్తకాలు, యితర వస్తువులు దొంగిలించారని సిద్దిపేట పోలీస్ అధికారి శ్రీ జనమేజయ తెలిపారు. (కం)

జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక హోదా రద్దుకు డిమాండు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించడానికి అవకాశమిచ్చే రాజ్యాంగంలోని 370వ అధికరణను రద్దుచేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా ప్రచారం ప్రారంభించే విషయాన్ని మే 9న ఇక్కడ భారతీయ జనతాపార్టీ నిర్వహించే ప్లీనరీ సమావేశం పరిశీలిస్తుంది. బిజెపి అధ్యక్షుడుగా పదవీ బాధ్యతలు చేపట్టనున్న శ్రీ ఎల్.కె.అద్వానీ పిటిఐకిచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయం తెలిపారు.

తీవ్రవాది అరెస్టు

అగర్తలా, ఏప్రిల్ 15 అమర్‌పూర్ సబ్ డివిజనులో తీవ్రవాది అయిల్‌కరన్ జమాతియాను పోలీసులు అరెస్టు చేశారు. పెద్దఎత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. వివిధ ప్రాంతాలలో మరో నలుగురు తీవ్రవాదులను అరెస్టుచేసి మూడు నాటుతుపాకులను స్వాధీనం చేసుకున్నారు.

క్రిష్ణబరీలో నిన్న పరిహద్దు రోడ్డువెంట పనిచేస్తున్న ఇద్దరు కార్మికులను హతమార్చడంతో తీవ్రవాదులు గాలింపు చర్యలను చేపట్టం చేశారు.

హైదరాబాదు ఏప్రిల్ 15 యింతవరకుఇంజీర్‌బాగ్, న్యూఎం.ఎల్.ఎ. క్వార్టర్లు వద్ద ఉన్న రంగారెడ్డి జిల్లా కోపరేటివ్ ఆడిట్ ఆఫీసునుహిమాయత్‌నగర్‌లోని యింటి నెం. 3-6-147/6 మొదటి అంతస్తునకు మార్చారు. ఈ బిల్డింగు పద్మావతి పార్కిక్లినిక్‌సమీపంలో, లిడ్ రాడ్‌బిల్డింగు వద్ద ఉన్నది.

బందురులో మల్లిఖార్జున మృతికి కారకులెవరు?

బందరు, ఏప్రిల్ 14: ఎవరిమీద నయినా పోలీసుపు ఏర్పాదు వస్తే, అవతల వ్యక్తిని రప్పించివిచారించటం, బకవేళ అవ్యక్తి అగిపుంచే లేదా గాయాలతో వున్నప్పుడు మెమో ప్రాసి ప్రభుత్వ వైద్యాధికారి వద్దకు పంపటం, పోలీసులు చేస్తున్న పని, చేయాల్సిన విధి. అయితే యిక్కడి ఇనుగుదుర పోలీసు స్టేషన్‌లో యిందుకు విరుద్ధంగా జరగటం, స్టేషనుకు రప్పించబడి స్టేషనులో వుంచి వదిలివేయబడ్డ వ్యక్తి ఉదయానికి ఆసుపత్రిలో చనిపోవటంతో పట్టణమంతటా సంచలనం పుట్టించింది.

రాజంపేటకు చెందిన పోసిన మల్లిఖార్జునరావు (35)అనే ఒక అపీమేషీ మీద నాందారమ్మ అనే వృద్ధురాలు తనని కొట్టాడని ఫిర్యాదు ఇవ్వటంతో మల్లికార్జునరావును స్టేషనుకు తీసురావటం జరిగిందని, 11 సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఈ వ్యక్తి స్టేషనుకు రప్పించబడినట్లు, సుమారు 7 లేదా 7-30 సాయంత్రం తిరిగి పంపివేసినట్లు. ఆ వ్యక్తిని ఆసుపత్రికి పంపేందుకు అతను తాగిన మైకంలో విరాకరించడంతో వదిలివేసినట్లు" పోలీస్ ఎస్సైక్టడు శ్రీ కె. కొండలరావు అంటున్నారు.

తాగిన వ్యక్తి, పైగా గాయాలున్న వ్యక్తిని బలవంతంగా ఆసుపత్రికి చేర్చాల్సిన బాధ్యత పోలీసు మీద వుంది కదా? అసలావ్యక్తినిపాసాయంత్రం 6గంటలకు రప్పించి తెల్లవారజామున వదిలినట్లు పోలీసులుకూడా అతనిని హింసించినట్లు పరిస్థితి నమిస్తున్నదంటన నిమ్మళపం ప్రాగింది. అతని భార్య తో అతనిని పంపారని, మల్లిఖార్జునరావు పరిస్థితి ఆందోళనగా వుండటంతో భార్య అతనిని ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చగా అక్కడ అతను కోర్టిసేవటికి మరణించాడన్న వాదం పరి కాదంటున్నారు సర్కిల్ ఇన్‌స్పెక్టర్.

"11 సాయంత్రం తాగిన మైకంలో నాంచారమ్మ అనే వృద్ధురాలిపై మల్లికార్జునరావు దాడి చేసుకోవటంతో ఆమె మనుమలు దాసరి కుటుంబరావు, దాసరి నాగేశ్వరరావు, మరో వ్యక్తి పత్తిరాము క్రిష్ణలు పంపుల చెదువు సమీపంలో మల్లికార్జునరావును కొట్టారని మల్లికార్జునరావు అమ్మహత్యా ప్రయత్నం చేసాడని. పోలీసులు మల్లికాదునరావును స్టేషనుకు రప్పించినప్పుడు చెప్పకోదగ్గ గాయాలు లేవని తాగివున్నాడని, అర్థగంటలోపే తిరిగి పంపివేయటం జరిగిందని పోలీసు వారి కథనంగా తెలుస్తున్నది. మరుసటి ఉదయం మల్లి భార్య మల్లి భర్తను ఉదయం 8-10 గం॥ చేర్చగా వైద్యులు పరీక్షించి ఆసుపత్రిలో చేర్చుకున్నారని, 8-45 ని॥ కు చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. యితనిని కొట్టిన దాసరి కటుంబరావు, దాసరి నాగేశ్వరరావు, పత్తిరామకృష్ణలపై కేసు (హత్య) నమోదు చేసామని పోలీసు యినస్పెక్టరు కథనం విన్పించాడు.

"అసలు మల్లిఖార్జునరావును కొట్టి ఆ కొట్టినవారే లిపైపై ఏర్పాదు చేయటంతో లిని పోలీసులు స్టేషనుకు రప్పించికొటారని అనిధరంగా రాత్రింబవళ్ళు హింసించాదనని, తెల్లవాడుజామున చనిపోతే, భార్య ఆసుపత్రికి చేర్చిందనిగా స్థానికుల్లో పుకారువుట్టింది.

కొంతకాలం క్రింద జవ్వాది నారాయణమ్మ ఇత్తడిపళ్ళెం యిచ్చిందని, ఈ తగాదాకు మూలం ఆ ఇత్తడి పళ్ళెమని పోలీసువాదన. (వి)



గుత్తిలో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల భవనాన్ని లఘు పరిశ్రమల మంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి ప్రారంభిస్తున్న దృశ్యం. చిత్రంలో వున్నవారు జి. ప. ఛైర్మన్ శ్రీ డి. రెడ్డప్పరెడ్డి, పం. రా. ఇ. ఇ. శ్రీ సి. హెచ్. శ్రీరామమూర్తి, ఎం. ఎల్. ఎ. శ్రీ ఎస్. గాదెలింగప్ప.

తాడిపత్రి మునిసిపాలిటీకి మిగులు బడ్జెట్

తాడిపత్రి, ఏప్రిల్ 15: తాడిపత్రి మున్సిపల్ కౌన్సిల్ ప్రమేయం 1985-86 సంవత్సరానికి సవరించిన బడ్జెట్‌ను, 86-87కు అంచనా బడ్జెట్‌ను ఆమోదించింది. 1986-87 అంచనా బడ్జెటులో రు. 8,55,507 మిగులు నిల్వచూపించారు. 85-86 సవరించబడిన అంచనా బడ్జెటులో ప్రారంభ నిల్వరు. 15,05,737 కాగా, డిపాజిట్లు అడ్వాన్సులు కలిపి రు. 82,69,700గా అంచనా వేశారు. ఆయావద్దుల కింద వ్యయం రు. 86,21,980 పోగా, మిగులు నిల్వ రు. 11,53,457 గా అంచనా వేశారు.

86-87కు ప్రారంభ నిల్వ రు. 11,53,457తో బాటు రావలసిన ఆదాయం రు. 1,08,67,000 కాగా వివిధ అభివృద్ధి కార్యక్రమాల క్రింద రు. 1,11,64,950 ఖర్చు చేయాల్సి ఉంది. సాధారణ వద్దుల నిర్వహణకు రు. 4,55,000 కమ్యూనికేషన్స్ (ఇంజనీరింగ్) కు రు. 1,76,100 సెకండరీ విద్య, రీడింగ్ రూములకు రు. 13,25,550 ప్రజారోగ్యమునకు రు. 14,07,600 లు ఖర్చు చేస్తారు. రెమ్యూనరేటివ్ ఎంటర్‌ప్రైజెస్‌కు రు. 2,78,200లు లైటింగ్‌కు రు. 1,55,500 ప్రాథమిక విద్యకు రు. 15,63100లు. నీటివరపరా రై 9నేజ వద్దులకు రు. 6,84,100, టాప్ ప్లానింగ్ వద్దులకు రు. 64,300లు, క్యాపిటల్ వద్దు క్రింద జనరల్ అకౌంట్, లైటింగ్, ప్రాథమిక విద్య, డిపాజిట్లు అడ్వాన్సుల వద్దు క్రింద రు. 50,55,000లు ఖర్చు చేయవలసివుందని కమిషనరు శ్రీ జె. రంగయ్య తెలిపారు.

మిస్టరీ మహిళ

గ్రీస్ రాజధాని ఏథెన్స్ నుండి తెయిరో వెళుతున్న టి.డబ్ల్యు.ఎ.విమానంలో బాంబు ప్రేలి 4గురు మరణించారు. ఆ విమానం మొదట తెరెయో నుండి ఎథెన్స్ వచ్చినప్పుడు అందులో నుండి మే ఎలియాన్ మాన్‌సూర్ అనే మహిళ ప్రయాణం చేసి ఏథెన్స్‌లో దిగిపోయి బీరట్‌కు వెళ్లిపోయింది. బీరట్‌లోఆమెను ప్రశ్నించగా ఆమె లెబనాన్ దేశీయురాలని చెప్పింది అయితే మహిళ గెరిల్లా అని పోలీసులు అనుమానపడ్డారు. విమానంలో బాంబుపెట్టిన మహిళ ఈమె అయివుంటుందని పోలీసులు అంటున్నారు.

సంస్కృతాంధ్ర దశగుణిత అష్టావధానం

అనంతపురం, ఏప్రిల్ 15 స్థానిక శ్రీ సాయిబాబా జాతీయ కళాశాల ప్రాంగణంలో 20వ తేదీన సంస్కృతాంధ్ర దశగుణిత అష్టావధానం జరుగుతుంది. అనంతపురం జిల్లాకడపకొండు గ్రామంలో జన్మించిన శ్రీ మాడుగుల నాగఫణిశర్మ అవధానం చేస్తారు. ఈయన ప్రస్తుతం కడప శ్రీ రామకృష్ణ జూనియర్ కాలేజీలో సంస్కృత అధ్యాపకుడుగా పని చేస్తున్నారు. ఆదార్య దివాకర్ల వెంకటావధాని ఈ సందర్భంగా ఏర్పాటయ్యే సభను ప్రారంభిస్తారు. (వి)

అంతరిక్ష మానవ యాత్ర రజతోత్సవం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: విశ్వసౌభ్రాతృత్వానికి అంతరిక్ష పరిశోధనకు నాందిగా గగన వలంలోకి ఎగసిన మొట్టమొదటి మానవుడుయూరీ గెగారిన్. అదిదారిశాస్త్రక సంఘటన. ఇప్పటికి 25సంవత్సరాలు గడచింది. రజతోత్సవం జరుగుతున్నసందర్భంగా భారత తొలిప్రయోగమాత్రి స్కాస్మోస్ లీడర్‌రాకేశశర్మతల్లి గెగారిన్ శ్రీమతి వెలంటినా ద్యాకు సందేశం పంపాడు అందులో రష్యాభారత వ్యోమగాములు కలిసి చేసే అంతరిక్ష ప్రయోగాల కోసం అపెదురు చూస్తున్నట్లు, ఇందు వల్ల సాంకేతిక అభివృద్ధి, విశ్వమానవశ్రేయస్సు సమకూరాలని ఆశిస్తున్నట్లు తెలిపాడు.

196 లో యూరీగెగారిన్ భారత దేశం వచ్చినప్పుడు భారత్ - రష్యా వ్యోమగాములతలిసిఅంతరిక్షంలోకి వెళ్ళే రోజులు త్వరలోనే వస్తాయని చెప్పిన మాట 1984లో వాస్తవమయిందని అపెఅన్నాడు.

'పవిత్ర సంస్థలను పరిహసిస్తున్నారు'

బండీపూర్, ఏప్రిల్ 15 ఏకీకృత సిద్ధాంతాలపై ప్రాథమిక పరిజ్ఞానంలేని వేళ్ళమీదలెక్కపెట్టదగినంత మంది వ్యక్తులు వర్సల్ భాల్సా పవిత్ర సంస్థలను అపహాస్యం చేస్తున్నారని సీనియర్ అకాలీదళ్ (ఎల్) నాయకులు. మేదావులు సేవాకార్ ప్రకటనలో అభిప్రాయపడ్డారు. ఈ పెదరోజి ఇలాగే కొనసాగితే ఏకీకృత ప్రజలకు వర్సల్ భాల్సాలపై విశ్వాసం సడలిపోతుందని వారు పేర్కొన్నారు.

పూర్ణిమా విద్యానికేతన్ వార్షికోత్సవం

హైదరాబాదు, ఏప్రిల్ 15: షాపూర్ నగర్‌లోని పూర్ణిమ విద్యా నికేతన్ నాల్గవ వార్షికోత్సవం జరిగింది. మాజీ కాసన సభ్యురాలు శ్రీమతి కాటగడ్డ పద్మనూన అధ్యక్షత వహించారు. సముఖ విమోహన్యనటులు "సుత్తివేలు" ముఖ్య విచ్చేశారు. శ్రీయుతులు కె. రామారావు రచయిత శ్రీ దేవరాజు విద్యార్థుల నుద్దేశించి ఉపన్యసించారు.

దూరదర్శన్ కళాకారులు-శ్రీ విఠల్ పౌరధ్యంలో జి. ఎస్. లక్ష్మణ్ దర్శకత్వంలో మోహినిభస్మాసుర నృత్య గేయ రూపకం ప్రదర్శించారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీ డి. జానకి రాముడు వందన సమర్పణ చేశారు.

సంఘాలు-ఎన్నికలు

కడపజిల్లా మున్సిపల్ సంక్షేమసంఘం నూతన కార్యవర్గం. న్యాయసలహాదారు: బి. రహమతుల్లా అధ్యక్షుడు: యస్. నన్నాపుల్లా ఉపాధ్యక్షులు.పి.యస్ సత్తర్‌ఖాన్, బి. ఇబ్రహీం భాషా ప్రధాన కార్యదర్శి. షేక్‌హుస్సేన్ సెక్రటరీలు. యస్. గౌస్‌పీర్, యస్.యం.డి.యూనస్ కోశాధికారి. యస్. అహమ్మద్ భాషా.

* * *

జనగామ బ్రాహ్మణ సమాజం కార్యవర్గం: అధ్యక్షుడు-శ్రీహరి అనంత పద్మనాభశాస్త్రి ఉపాధ్యక్షులు-రామగిరినాగయ్య, రంగరాజు సుదర్శనరావు, ప్రధాన కార్యదర్శి- ఉత్తలూరు లక్ష్మణాచార్యులు. సహాయ కార్యదర్శులు-జి.వి.ఆర్.శర్మ గంగరాజు వేణు మనోహర్‌రావు. ఏ. సావిత్రీదేవి, కోశాధికారి-పులిపాక వెంకటరత్నం.

జనగామదార్ అసోసియేషన్: అధ్యక్షుడు-ఎం. శ్రీహరి, కార్యదర్శి-ప్రసాదరావు, కోశాధికారి- వై. వాసుదేవరావు.

బోధన్ పట్టణ శ్రీ మార్కండేయ పద్మశాలి సంఘం: అధ్యక్షుడు లక్కాగోపీకిషన్, ఉపాధ్యక్షుడు. సందాల పాయిరాం. కార్యదర్శి-మునిని నారాయణ. సహాయ కార్యదర్శి- గడ్డంలింగం, కోశాధికారి-లోకంటూమయ్య.

అభివృద్ధిపనులకు కేటాయింపులు

కార్యాలయ భవనాలకు రు.లక్ష, వర్క్షాపర్‌కు రు.10వేలు, గ్రావెల్‌రోడ్లకు రు13 వేలు, సిమెంట్ రోడ్లకురు2లక్ష89వేలు కాలు రోడ్లకురు2లక్ష 42 వేలు, మెటల్ రోడ్లకు లక్ష 90వేలు, స్లాబ్‌స్టోరింగ్‌కు రు2లక్షల 22వేలు, ఉన్నత విద్య, పాఠశాల భవనాలకు లక్ష, వైట్‌సాయిల్ డ్రమ్ములకు రు10 వేలు, మడుగుదొడ్ల నిర్మాణానికిరు10వేలు, ప్రజారోగ్యశాఖకు ట్రాక్టరు, ట్రయిలర్ల కొనుగోలుకు లక్ష రు.0 వేలు కేటాయించారు.

చెత్తతుండీలకు రు10వేలు, వరిసరాల అభివృద్ధికిరు8 లక్షలు, పిల్లల పార్కులో ఆటపరికరాలకురు40వేలు. పోలీసుస్టేషను రూములకు లక్ష రు10వేలు, షాపింగ్ కాంప్లెక్స్‌కురు2లక్షలు, మాతా శిశుసంరక్షణశాలకు రు5వేలు. వీధిదీపాలకురు65 వేలు, ప్రాథమిక పాఠశాల భవనాలకు రు2 లక్షలు. పబ్లిక్ కొళాయిల నిర్మాణానికి రు25వేలు. నీటి వరపరాలేని ప్రాంతాలలో పైపులైన్లు వేయడానికి రు59వేలు. డ్రెయినుల నిర్మాణానికి రు2 లక్షల 89 వేలు, మూసేకరణకురు70 వేలు,తక్కిన వివిధ అభివృద్ధి పనులకుగాను రు 2లక్షల 59వేలు కేటాయించినట్లు తాడిపత్రి మునిసిపల్ కమిషనర్ శ్రీ జె. రంగయ్య చెప్పారు. (కం)

పత్రికలకు రాష్ట్రపతి హితవు

(ఆంధ్ర పత్రిక విలేకరి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 దేశ ప్రయోజనాలకు భంగకరమైన సమాచారాన్ని పత్రికలు ప్రచురించరాదని రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ కోరారు.

యునైటెడ్ న్యూస్ ఆఫ్ ఇండియా (యు.యన్.ఐ) వార్తా సంస్థ రజతోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్రపతి, దేశంలో పత్రికలు నిర్వహిస్తున్న పాత్రను ప్రశంసించారు.

కేంద్ర సమాచారమంత్రి శ్రీ వి.ఎన్. గాడ్గిల్, పరిశ్రమల మంత్రి శ్రీ యస్.డి. తివారి కూడా ఈ ఉత్సవాలకు హాజరైనారు.

మరోటాంకరు అవస్యకత

ఆలేరు, ఏప్రిల్ 15 స్థానికంగా నీటి ఎద్దడిపున్న ప్రాంతాలలో మునిసిపాలిటీ వారు బోరింగులు వేయించి పైపులైన్లు వేశారు మునిసిపల్ టాంకరు ద్వారా ఉదయం నాలుగు గంటల నుంచి రాత్రి తొమ్మిది వరకు నీరు సరఫరా చేస్తున్నారు. కనుక టాంకరు మంజూరు చేయాలని కమిషనర్ (శ్రీ ఎస్) యాదగిరి నల్లగొండ జిల్లా కలెక్టరును కోరారు.

మహ్మదీమాపహియాతండాలో వైదికంగా వివాహం చేశారు.

రాయచోటి ఆస్పత్రిలో పోస్టుమార్టమ్ గది

రాయచోటి, ఏప్రిల్ 15 వల్లణ ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టమ్ గదిలేక, శవపరీక్షలు ఆరుబయట చేస్తున్నారు. బ్రిటిష్ హయాంలో నిర్మించిన పోస్టుమార్టమ్ గదికి, పైకప్పులులు లేనందున, చుట్టుపక్కల ప్రజలకు యిబ్బందిగా ఉండటంతో, మూడేళ్ళక్రితం ప్రజలు అభ్యంతరం తెలిపి గదిని పగులకొట్టారు. అప్పటి నుంచి ఆస్పత్రిలో శవపరీక్షగదిని నిర్మించలేదు.

శవపరీక్ష చేయాలంటే డాక్టర్ తీవ్ర యిబ్బందులకు గురవుతున్నారు. పైగా పరికరాలు కూడా లేవు. శవపరీక్ష గదిని నిర్మించాలని స్థానిక వైద్యాధికారి శ్రీశివశంకరరెడ్డి వైద్యశాఖాధికారులకు, రోడ్లు భవనాలశాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

బావులలో బోర్లు

ఆలేరు, ఏప్రిల్ 15: ఆలేరు సమితి 15 గ్రామాలలోని 22 నీరాపు బావులలో బోరింగులు వేసి చేలకు నీరు సరఫరా చేస్తున్నారు. దాని ఒక్కంటికి రూ. 12 వేలు బర్చయ్యాయని సమితి అధ్యక్షుడు శ్రీ బి. విరనింహారెడ్డి చెప్పారు.

అతిపురాతన గ్రంథాలయం

బాగ్దాద్, ఏప్రిల్ 15: వ్రసంబంధ అతి పురాతన గ్రంథాలయం బాగ్దాద్‌కు 40 కి.మీ దూరంలోని ఇరాక్ పట్టణం ఇస్పాల్‌లో బయటపడింది.

ఈ గ్రంథాలయాన్ని బాగ్దాద్ విశ్వవిద్యాలయం పురావస్తు పరిశోధనావిభాగం వారు కనుగొన్నారు. ఇందులో అనేక రాతిమట్టి పలకలపై లిఖించిన వివిధ శాస్త్ర సమాచారం, భాష, మత విషయాలు పొందుపరచబడివున్నాయి. వివిధ పరిమాణాలలో దాదాపు వెయ్యి పలకలులభ్యమయ్యాయి.

రేపటి ప్రత్యేకత

6.30 రైతులపై డాక్యుమెంటరీ చిత్రం 6.45 వీణావాద్యం 6.55 వ్యవసాయదాదుల కార్యక్రమం 7.06 శ్రీశక్తి 7.30 వార్తలు 8.05 చిత్రహార్

జాతీయ కార్యక్రమాలు

8.40 సమాచార్ 9.00 చోటిబడే 9.30 ఆంగ్లంలో వార్తలు 9.50 అరిచేదాల సమావేశం విశేషాలు.

10.20 ఆజ్ కి 10.45 తోర్‌పూర్ లోని అనావృష్టి దూముల కేంద్రి పరిశోధన పంట్ల విశేషాలు 11.15 పార్లమెంటు వార్తలు 11.35 ముఖాముఖి

ఏప్రిల్ 12 న హైదరాబాదులో గవర్నరు శ్రీమతి కుముద్‌బెన్ జోషి అఖిలభారత హోమియోపతి శాస్త్రీయ సదస్సుకు జ్యోతి వెలిగించి ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యం.

గుత్తి సమితి బనేపల్లి తాండాలో పిల్లలకు, గర్భవతులకు పోషకాహార పంపిణీ పథకం క్రింద కోడిగుడ్లను పంపిణీ చేసిన దృశ్యం. జిల్లా మొత్తంమీద 1.352 లక్షల మందికి 27.04 లక్షల కోడిగుడ్లు పంచారు.

వివాహాలు

షాద్‌నగర్, ఏప్రిల్ 15: షాద్‌నగర్ అంధ్రపత్రిక ఏజెంటు శ్రీ ఎమ్. ఏ. హమీద్ కుమారుడు చి॥ ఖలీల్‌కు లక్ష్మీపూర్ మాజీ పట్వారీ శ్రీ అబ్దుల్లా వరీద్ కుమార్తె చి॥ హసీనా బేగంకు యీనెల 10న హైదరాబాద్‌లో వివాహం జరిగింది. పలువురు బంధుమిత్రులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

* * *

అనంతపురం, ఏప్రిల్ 15: అనంతపురం ఎంప్లాయిస్ డిపార్ట్‌మెంటు డిప్యూటీ చీఫ్ అకౌంటెంటు శ్రీ ఎ.వి. నరసింహులు కుమారుడు చి॥ నగేష్‌కు, త

తుంగభద్ర జలాశయం ఖాళీ

బళ్ళారి, ఏప్రిల్ 15

తుంగభద్రా జలాశయం చరిత్రలోనే అతి తక్కువ కొనసియైన సంవత్సరమని, గత మూడేళ్లుగా జలాశయం బాగానే నిండిందని, తుంగభద్రా మండలి కార్యదర్శి శ్రీ శ్రీనివాసన్ నిన్నటి రోజు వ్యక్తం చేశారు.

జలాశయంలో 3 టి.ఎం.సి. నీరు మాత్రం వుండగా, అందులో 2 టి.ఎం.సి. నీరు అయిదు దినాలు ఉపయోగించుకోనవచ్చును. రాయచూర్ ఎడమ కాలువ పైపు రైతులకు నీటి తొందర తీవ్రంగా వుంది. మార్చి 10 వ తేదీలోగా నీరు ఇండు చేయవలసి వుందని, వరసంత కుండింబరాదని రైతులకు కరపత్రముల ద్వారా తెలియచేసినా, వారు నిర్లక్ష్యం చేశారు. అందుకే కాలువకు 600 క్యూసెక్కుల నీటిని మాత్రం వదలి, 400 క్యూసెక్కుల నీటిని నిలువ చేయడం జరిగింది.

తుంగభద్రా మండలి మునిరాబాద్ నీటి ఇంజనీరుతో తర్చించి 2500 క్యూసెక్కుల నీరును ఎడమ కాలువకు వదలడం జరిగింది. బళ్ళారి, రాయచూర్ జిల్లాలకు త్రాగునీటి ఎద్దడి తీవ్రంగా వుంది. తుంగభద్రా జలాశయంలో నీరు పూర్తి కావస్తోంది. జనులకు త్రాగు నీటికి ఏం చేయాలో తెలియడం లేదు. వర్షాలు వచ్చేవరకు జలాశయంలో నీరు వుండదు.

తుంగభద్రా మండలి ఆంధ్ర, కర్నాటక పక్షాలకు వహించక కృష్ణాట్రిబ్యునల్ నిర్ణయం ప్రకారం మసలుకొంటోంది. తుంగభద్ర మండలి రద్దును మాచించే అన్ని పత్రికా ప్రకటనలు న్యూఢిల్లీకి పంపించడం జరిగిందని శ్రీ శ్రీనివాసన్ తెలిపారు.

బస్సు దోపిడీ యత్నం

హనన్ నుండి మంత్రాలయం వెళ్లే బస్సును మార్గ మధ్యలో నిలిపి దోపిడీకి ప్రయత్నించినట్లు తెలియవచ్చింది.

15 మంది దోపిడీదారులు మారణాయుధాలను పట్టుకొని, దారికి అడ్డంగా నిలిచి బస్సును నిలిపి దోపిడీ చేయడానికి వాకిలి తెరవమని వత్తిడి చేశారని, అయితే బస్సులోని 35 మంది ప్రయాణీకులు ధైర్యంతో వాకిలి తెరవకుండా గొడవ చేస్తుండగానే డ్రైవరు వర్మనాల చెట్టి చాకచక్యంగా బస్సును వేగంగా నడుపుకొని, బళ్ళారి చేరి పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేశారు.

గుడిసెలు దగ్ధం

హోస్పేట్-హంపి దారిలో వ్యక్తానం ప్రక్కన వంటనించిన అగ్నిప్రమాదంలో రెండు గుడిసెలు దగ్ధమయ్యాయి.

చామరస హంపయ్యగుహ

బెంగుళూరు మహాకవి చామరస హంపయ్య, హంపీలో కలుకొండ మీది గుహలో నివసించినట్లు పరిశోధకులు డా. ఎం. చిదానంద మూర్తి కనుగొన్నారు. "ప్రభులింగ లీలలు" కర్త శ్రీ చామరస తమ కావ్యంలో పలుమార్లు "శ్రీ గురు లింగేశ్వర" యని అల్లమ ప్రభువును సంబోధించడం జరిగిందని, వీరభద్ర స్వామి దేవాలయ సమీపంలో వంపాదేవి దొడ్డివాకిలి దగ్గర కోటచెరువులో వున్న యీ కొండ పైభాగం గుహలో ధ్యానమగ్నులై గడిపేవారని ఆయన తెలిపారు.

గుహ చుట్టుప్రక్కల జరిపిన పరిశోధనల వల్ల, యిది పురాతన శైవ మఠమని తేలిందని, చామరస గుహ మఠమని యిక్కడ నామకరణం 50 వేలుంటాయి పురాతత్వశాఖకు ఆయన విజ్ఞప్తి చేశారు.

పోలీసు ధ్వజదినం

బళ్ళారి పోలీసు పెరేడ్ గ్రౌండులో పోలీసు ధ్వజదినం, కల్యాణదినోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా బళ్ళారి వృత్త అధీక్షక అధికారులు శ్రీ ఆర్. పి. కొత్తారి విచ్చేశారు. పోలీసు దళ్లకు పతకాలు ప్రదానం చేశారు. పోలీసు అధికారుల క్రీడా, మనోరంజన కార్యక్రమాలు జరిగాయి. పోలీసు ఉన్నతాధికారి శ్రీ సుధాన్ తరణి వివేదిత వదువుగా, శ్రీమతి మోనాతరణి జనోమతి కథరణం గావించారు.

కొత్త అధికారి

బళ్ళారి జిల్లా హిందూళిత వర్గం, అల్పసంఖ్యాకుల అధికారిగా శ్రీ కె. ఎ. ఎస్. తిప్పేస్వామి నియమింపబడ్డారు. (కం)

రజినీష్ ట్రస్టు నాల్గు కోట్ల మేరకు పన్ను బకాయిలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 :

రజనీష్ ఫౌండేషన్ ట్రస్టు మూడు కోట్ల 56 వేల రూపాయల మేరకు ఆదాయం పన్ను, రు. 33 లక్షల 60 వేల సంపద పన్ను బకాయి పడిందని ఆర్థిక శాఖ సహాయమంత్రి శ్రీ జనార్దన్ పూజారీ లోక్ సభకు తెలిపారు. ఈ బకాయిలను రాబట్టుటకు రు. 35 లక్షల 66 వేలు విలువచేసే ఫౌండేషను ఆస్తులను జప్తు చేశామని ఆయన చెప్పారు.

కారు బాంబుప్రేలి గాంగులీడర్ మృతి

న్యూయార్క్, ఏప్రిల్ 15

బ్రూక్లిన్‌లోని ఆఫీసు ఒక కారు బాంబు ప్రేలుడు సంభవించగా న్యూయార్క్‌లోని గాంగులో నేరస్తుడు మృతి చెందిన ప్రాంక్ తిసికో మరణించాడు. సంఘటనలో మరో నేరస్తుడు ఫ్రాంక్ వెల్లిసో తీవ్రంగా గాయపడ్డాడు.

ఈ నెల 11 న రాజభవన్‌లో ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు, రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి కలుసుకున్నప్పటి చిత్రం.

ముస్లిం మహిళల బిల్లుకు కేంద్ర మంత్రి అన్సారీ మద్దతు

హైదరాబాద్, ఏప్రిల్ 15

పార్లమెంటులో ప్రవేశపెట్టిన ముస్లిం మహిళల బిల్లు, విడాకులు పొందిన ముస్లిం స్త్రీలకు సరియైన రక్షణ కల్పించడానికేనని కేంద్ర అటవీశాఖ సహాయ మంత్రి శ్రీ జి.ఆర్. అన్సారీ అన్నారు.

హైదరాబాద్ ముస్లిం యువత ఏర్పాటు చేసిన రాష్ట్ర ముస్లిం సదస్సులో మాట్లాడుతూ సి.ఆర్.పి.సి. లోని 125వ రెండవ సెక్షను మెదగువరకు దానికే యీ బిల్లు ఉద్దేశించబడిందని, ముస్లిం మత గ్రంథాలను యీ బిల్లు మన్నించి పరిశీలించిన తర్వాతనే ఆమోదించిన విధంగా తయారు చేశారని అన్నారు.

ముస్లిం సర్వనల్ లా లో కోర్టు జోక్యం చేసుకునే ఉద్దేశ్యం కేంద్రానికి లేదని ఆయన స్పష్టం చేశారు.

ఈ బిల్లును కామన్ సెంటర్ కమిటీకి పంపరాదని రాష్ట్ర విధాన మండలి సదస్సు ఒక తీర్మానాన్ని ఆమోదించింది. బిల్లును ప్రవేశపెట్టినందుకు ప్రధాని రాజీవ్‌గాంధీని అభినందిస్తూ మరో తీర్మానాన్ని ఆమోదించారు.

భారత్-బంగ్లా సరిహద్దు దళాల మధ్య కాల్పులు

అగర్తలా, ఏప్రిల్ 15

భారత్ సరిహద్దు దళాలు, బంగ్లాదేశ్ రైఫిల్ దళాలు దక్షిణ త్రిపురలోని బివాకాన్పుర ప్రాంతం మహారాదాల్‌పద్ద నిన్న మధ్యాహ్నం 45 నిమిషాలపాటు పరస్పరం కాలుగుపేల రౌండ్లకు పైగా కాల్పులు జరుపుకున్నాయి. నిర్మాణాల పనిలో నిమగ్నులైన భారత కార్మికుల మీదికి మొదట బంగ్లా దళాలు కాల్పులు జరిపాయి.

నిన్నరోజు సాయంత్రం భారత్ సరిహద్దు భద్రతాదళాలు, బంగ్లా రైఫిల్ దళాల మధ్య జరగాల్సిన సమావేశం కాల్పులవల్ల సాధ్యపడలేదు. మహారి నది పొడవునా కట్టవేసే నిర్మాణం పని ఆగిపోయింది. బంగ్లాదళాలు ఎడతెగకుండా కాల్పులు జరపడంతో భారత దళాలకు ఎదురు కాల్పులు జరపక తప్పలేదు.

ఐ. డి. ఉద్యోగులను తిరిగి తీసుకోవాలి

అదోని, ఏప్రిల్ 15 :

కేంద్రప్రభుత్వం తొలగించిన ఐ. డి. ఉద్యోగులను పనిలోనికి తీసుకోవాలని అదోని ఏ 3, ఏ 4 తపాలా సిబ్బంది వార్షిక సమావేశంలో డిమాండ్ చేశారు.

పట్టణంలోని పబ్ ఆఫీసులను ఎత్తివేయటం, హెడ్ పోస్టు ఆఫీసుల స్థాయిని తగ్గించటం వంటి కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని వారు డిమాండ్ చేశారు. ప్రాంతకోడ్ పోస్టు మాస్టర్‌ను సస్పెండ్ చేయటం ఆక్రమమని, ఆయనను వెంటనే తిరిగి తీసుకోవాలని వారు కోరారు.

ఎ.ఐ.డి.ఇ.యు. క్లాస్ 3 అధ్యక్షుడుగా శ్రీ రోశయ్య, కార్యదర్శిగా శ్రీ వెంకటరాముడు, కోశాధికారిగా శ్రీ బాషా, క్లాస్ 4 ఐ.డి. అధ్యక్షుడుగా శ్రీ నాగేంద్రయ్య, కార్యదర్శిగా శ్రీ ఎ. హనుమంతు, కోశాధికారిగా శ్రీ పోమయ్య ఎన్నికయ్యారు. (కం)

ఈ నెల 28 న అనంతపురం బంద్

అనంతపురం, ఏప్రిల్ 14

నిరంతరం కరువు పీడిత ప్రాంతమైన అనంతపురం జిల్లాలో శాశ్వత, తాత్కాలిక కరువు సహాయక చర్యలు అమలు పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూపుతున్న నిర్లక్ష్య ధోరణికి నిరసనగా యీనెల 28వ తేదీన అనంతపురం బంద్ నిర్వహించాలని జిల్లా కమ్యూనిస్టు పార్టీ నిర్ణయించింది.

అంతేకాక యీ నెల 25, 26, 27 తేదీలలో మండల కార్యాలయాల ఎదుట నిరాహార దీక్షలు కూడా నిర్వహించాలని నిశ్చయించింది. ఈ కార్యక్రమాలలో ప్రజలు విరివిగా పాల్గొనాలని పార్టీ విజ్ఞప్తి చేసింది. (వి)

రాయలసీమ ఒప్పందం ఉల్లంఘన

రాయచోటి, ఏప్రిల్ 15

రాయలసీమలోని నాలుగో జోనులో రాయలసీమేతర ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఇంకా కొనసాగుతున్నందుకు ఈ ప్రాంతం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల సంఘం నిరసన వ్యక్తం చేసింది. ఈ జోనులో మళ్లీ కొందరు తెలంగాణా ఆసిస్టెంటు ఇంజనీర్లను నియమించినట్లు తెలిసిందని ఇది రాయలసీమ వప్పందానికి విరుద్ధమని వారు తెలిపారు. ప్రభుత్వం ఈ అవకతవకలకు సవరించి రాయలసీమ నష్టాన్ని తమ తప్పుకుండా అమలు జరపాలని కోరారు. (కం)

తపాలాశాఖ నిర్లక్ష్యం

జనగామ, ఏప్రిల్ 15.

హైదరాబాదులోని పబ్లిక్ పర్వీసు కార్యాలయానికి పరీక్షకోసం శ్రీ ఎం. తుప్పలరెడ్డి యిక్కడి నుంచి పంపిన దరఖాస్తు వరంగల్ జిల్లా కలెక్టరు కార్యాలయానికి చేరుకుంది. ఇందువల్ల తాను పరీక్షకు హాజరు కాలేకపోయానని ఆతడు ఆందోళన వ్యక్తం చేశాడు.

జనగామ నుంచి అన్ని దరఖాస్తులను మొదట కాజీపేటకు పంపుతారు. అక్కడి నుంచి వివిధ ప్రాంతాలకు వాటిని పంపుతారు. హైదరాబాదుకు వెళ్లాల్సిన దరఖాస్తు వరంగల్ కలెక్టరు కార్యాలయానికి చేరుకోవడానికి కాజీపేట సార్టింగ్ సిబ్బంది బాధ్యులని స్థానిక తపాలా అధికారులు చేతులు దులుపుకున్నారు. (కం)

రాజీవ్ దంపతులచే రాజ్ భవనంలో వనమహోత్సవం

హైదరాబాద్, ఏప్రిల్ 15:

ప్రధాని రాజీవ్‌గాంధీ శ్రీమతి సోనియా ఇక్కడ రాజభవన్‌లో పరతరహిత జాతి వృక్షాల మొలకలను నాటారు. కార్మాగారాలు ప్రభుత్వ కార్యాలయాలు విశ్వవిద్యాలయాల్లో చెట్లునాటే కార్యక్రమాన్ని గవర్నర్ శ్రీమతి కుముద్ బెన్ జోషి ప్రారంభించారు. సాంఘిక అటవీకరణ కార్యక్రమం 85 డిసెంబరులో రాష్ట్రపతి రాజభవన్ వచ్చినప్పుడు రాజభవన్‌లో ప్రారంభోత్సవం చేశారు.

త్రిపుర తుపానులో 50 మందికి గాయాలు

అగర్తలా, ఏప్రిల్ 15 :

త్రిపుర ఉత్తర జిల్లాలోని కమలపూర్‌లో సంభవించిన తుపానువల్ల 50 మంది గాయపడ్డారు. వారిలో కొందరు తీవ్రంగా గాయపడ్డారని తెలిసింది.

ఆస్తినష్టం తీవ్రంగావుందని అధికారక వివేదికలు తెలిపాయి. గంగానగర్, నాగాం, కాలిబరిపారా, బలిగాం, తుప్పాపూర్ ప్రాంతాలు బాగా దెబ్బతిన్నాయి.

కడప శ్రీ గురు రాఘవేంద్ర విద్యాలయ పాఠశాల ప్రథమ వార్షికోత్సవంలో శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులను కరస్పాండెంటు శ్రీ రామచంద్రారెడ్డి కాశ్మీరు శాలువతో సన్మానిస్తున్న దృశ్యం.

నగర కాంగ్రెస్ (ఐ) కార్యక్రమాల ఫోటో ఆల్బమ్ విడుదల

హైదరాబాద్, ఏప్రిల్ 15 :

తాను అధ్యక్షుడిగా పదవి స్వీకరించి నప్పటి నుంచి నగర కాంగ్రెస్ (ఐ) కమిటీ చేపట్టిన వివిధ కార్యక్రమాలను వివరించే ఒక ఫోటో ఆల్బమ్‌ను శ్రీ పి. జనార్దనరెడ్డి ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీకి సమర్పించారు.

నగర కాంగ్రెస్ కమిటీ చేపట్టిన వివిధ కార్యక్రమాలను తెలిపే ఒక మెమొరాండంను కూడా ఆయన ప్రధానికి అందజేశారు.

బేగంపేట విమానాశ్రయంలో ప్రధానికి స్వాగతం చెప్పడానికి పెద్దసంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలకు, విద్యార్థులకు ఇందుకనగరాల పౌరులకు శ్రీ జనార్దనరెడ్డి ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. నగర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ రవీందర్ ముదిరాజ్ ప్రధానికి మరొక మెమొరాండం అందిస్తూ నగర కార్పొరేషన్ ఎన్నికల్లో శ్రీ టి. అంజయ్య పాతినిత్యం వహిస్తున్న ఏకిందరాబాద్ పార్లమెంటు నియోజక వర్గంలో పార్టి 22 సీట్లను గెలుచుకుందని వివరించారు.

నగరకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జనార్దన రెడ్డి తెలంగాణేతరుల్ని ఎదుర్కొనేందుకు పార్టీని తీవ్రమైన రీతిలో సమాయత్తం చేశారని తెలిపారు.

యూరి గెగరిన్‌కు రాఖేష్ శర్మ ప్రశంస

మాస్కో, ఏప్రిల్ 16

యూరిగెగరిన్ రష్యా దేశస్థుడయినా మూగోళానికి అంతటికి చెందినవాడని భారత వ్యోమగామి స్క్వాడ్రన్ లీడర్ రాకేష్‌శర్మ ప్రథమ వ్యోమగామి యూరి గెగరిన్‌ని ప్రశంసించాడు.

గెగరిన్ 1961 ఏప్రిల్ 12న మొదటి సారిగా అంతరిక్షంలోకి ప్రయాణం చేసిన మానవుడు. అందుకు గుర్తుగా ఇప్పుడు రష్యాలో రజతోత్సవం జరుగుతోంది. రాకేష్‌శర్మ గత నెల రష్యాకు వెళ్లివచ్చాడు. శ్రీ శర్మ సంతోషం కార్యదర్శిగా రష్యా పత్రిక జ్వవస్థియా ప్రముఖంగా కోశాధికారిగా శ్రీ పోమయ్య ఎన్నికయ్యారు. (కం)

ముఖ్యమంత్రి కొత్త కారు.

రాజ్యసభ సభ్యులు డా. విజయమోహన్‌రెడ్డికి మెమొంటో అందజేస్తున్న రాష్ట్ర ఆరోగ్య విద్యా ఆఫీసర్ల అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎం. ఎల్లయ్య.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల (ఆర్ & బి) శాఖ

సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం,
కమాండ్ ఏరియా డెవెలెప్‌మెంట్ సర్కిల్,
కోర్టు కాంపౌండ్, సికిందరాబాద్-3.

చిట్ టెండరు నోటీసు No. 1/CAD/86-87 తేది: 4-4-86

ఈ క్రింది పనులు చేయుటకై అర్హులైన కాంట్రాక్టర్ల నుండి మరియు పేటెంటు కలిగిన సంస్థల నుండి సీలువేసిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆర్ & బి), సి. ఏ. డి. సర్కిల్, కోర్టు కాంపౌండ్, సికిందరాబాద్-500003 వారికి తేది: 16-5-86 నాడు మ. 3 గం. వరకు అందుకొనబడును. వదచిన టెండర్లు అదే రోజు 3.30 గంటలకు తెరువబడును. ఆ సమయంలో టెండరుదారులు లేదా వారి అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతింపబడుదురు.

క్రమ సంఖ్య	డివిజన్ పేరు మరియు పని పేరు	సుమారు అంచనా కాంట్రాక్టు విలువ లక్షల రూ. లో	టెండరు పెట్టుటకు అర్హతగల రిజిస్టర్డ్ కాంట్రాక్టరుతరగతి కొత్త నిబంధనలు	టెండరు పెట్టుటకు ఎర్నెస్ట్ డిపాజిట్ 1½%	టెండరుతోపాటు చెల్లించవలసిన ధరావత్తు	పని పూర్తికి గడువు
1	2	3	4	5	6	
	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ [ఆర్ & బి], సి. ఏ. డి. డివిజన్, కరీంనగర్.					
1)	కొత్తపల్లినుండి రాజీపూర్ వరకు కి.మీ. 0/0 నుండి 1/8 వరకు రోడ్డును క్రొత్తగా నిర్మించుట మరియు బి. టి. వర్షేసింగ్.	5.40	III	8/00	12 నెలలు	
2)	కెడ్డపల్లి నుండి కల్వ శ్రీరామపూర్ వరకు కి. మీ. 0/0 నుండి 3/242 వరకు రోడ్డును క్రొత్తగా నిర్మించుట మరియు బి. టి. వర్షేసింగ్ (ADE472)	9.50	-డిట్టో-	14200	-డిట్టో-	

గమనిక :

1) టెండరు షెడ్యూళ్ళ ఖరీదు అన్ని అయితరులకు సెట్టు 1 కి రూ. 350/-. పదిరు షెడ్యూళ్లు ఖరీదును ఏ ప్రభుత్వ ట్రెజరీ నందైనా చలానా రూపంలోగాని లేక ఏ షెడ్యూల్డు బ్యాంకులో డి. డి. రూపంలోనైనా అయినా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ అండ్ బి), సి. ఏ. డి. డివిజన్‌ల పేర్న కాలం నెం. 2 లో చూపినట్లు ఈ దిగువ తెలిపిన హెడ్ ఆఫ్ అకౌంటు క్రింద జమ కట్టవలెను.

Heads of Accounts ,'882 each remittantes and adjustments beteen Officers rendering amount the same Accountant Generat, P W D Remittances - III Other Remittance (b) Item adjustable by P W D to wards cost of tender schedules."

2) టెండరు షెడ్యూళ్ళ సరఫరాకోసం పంపు దరఖాస్తులతోపాటు పైన తెల్పిన విధంగా టెండరు షెడ్యూళ్ళ ఖరీదును రిజిస్ట్రేషన్ వివరాలను జతపర్చి సూపరింటెండింగు ఇంజనీరు (ఆర్ అండ్ బి), సి. ఏ. డి. సర్కిల్, కోర్టు కాంపౌండ్, సికిందరాబాదు-500 003 వారి కార్యాలయమునకు తేది: 2-5-1986 నాడు లేదా అంతకుముందుగా చేరునట్లు పంప కోరడమైనది. సమోదైనట్లు రుజువు దాఖలుపర్చనిదే షెడ్యూళ్ల జారీ చేయబడవు.

3) ఫానులు & స్పెసిఫికేషన్‌లతో గల టెండరు షెడ్యూళ్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆర్ & బి), సి. ఏ. డి. సర్కిల్, కోర్టు కాంపౌండ్, సికిందరాబాదు-500 003 వారి కార్యాలయము నుండి తేది: 12-5-86 మరియు 13-5-86 వారు ఆఫీసు పనివేళలలో సా. 5 గంటల వరకు పొందవచ్చును.

4) దరావత్తు సొమ్మును ఈ క్రింద తెలిపిన హెడ్ ఆఫ్ అకౌంటునకు జతపరుపబడినందింది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్ అండ్ బి) సి. ఏ. డి. డివిజన్ పేరిట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి నందుగాని లేదా ఏదేని షెడ్యూల్డు బ్యాంక్‌లో డి. డి. రూపంలోగాని లేదా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు అధికార పరిధిలోవున్న ట్రజరీ / సబ్ ట్రెజరీనందుగాని జమకట్టిన చలానను టెండరులో జతపరచి పంపాలి. చెక్కులు స్వీకరించబడవు. నిర్ణీత దరావత్తు సొమ్ము లేకుండా అందుకోబడిన టెండరు వెంటనే తిరస్కరించబడును.

K. Deposits and advance (b) Deposits not bearing interest 84 --Civil Deposit security deposits - Amaunt towards E. M. D.

5) టెండరు షెడ్యూళ్ళు పోస్టు ద్వారా పంపబడవు. టెండరు షెడ్యూళ్ళ ఖరీదు సొమ్ము ఎట్టి పరిస్థితుల్లోను తిరిగి రావు. యివ్వబడదు. లేదా తదుపరి పిలుపులకు గాని లేదా ఏ ఇతర అకౌంట్లకుగాని సర్దుబాటు చేయబడదు.

6) ఏ కారణములు తెలుపకయే ఏవైనా లేదా అన్ని టెండర్లను తిరస్కరించడానికి సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆర్ అండ్ బి), సి. ఏ. డి. సర్కిల్, సికిందరాబాద్ వారికి హక్కు కలదు.

7) టెండరుతోపాటు సరియైన ఇన్‌కంటాక్స్ అధికారులనుండి పొందిన ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేటు జతపర్చి పంపాలి.

8) షరతులు గల టెండర్లు పరిశీలించకయే వెంటనే తిరస్కరించబడును.

9) అగ్రిమెంటు సమయంలో మిగిలిన దరావత్తు సొమ్ము క్రింద ప్రతి పనియొక్క కాంట్రాక్టు అంచనా విలువలో 1% వంతున డి. డి. ద్వారా గాని లేదా చలాను ద్వారా గాని చెల్లించవలెను.

(సం) టి. రాజారావు,
సూపరింటెండింగు ఇంజనీరు (ఆర్ అండ్ బి),
సి. ఏ. డి. సర్కిల్, సికిందరాబాదు.

PR No.1293/Advt.I/C2/86

4వ శ్రేణి సిబ్బంది సంఘం హెచ్చరిక

హైదరాబాదు, ఏప్రిల్ 15

చిట్టడవుల గోరుడు ఉద్యోగులపట్ల ప్రభుత్వం వివక్షతతో వ్యవహరిస్తోందని తెలంగాణా నాలుగవ శ్రేణి సిబ్బంది కేంద్ర సంఘం అధ్యక్షుడు శ్రీ హీరాలాల్ విమర్శించారు. వెనుకటి వేతన సంఘాలు యూనియన్ సమర్పించిన వేతనాల స్కేళ్ళ విషయమై శ్రద్ధవహించలేదని అందువలన 1958 నుంచి ఈ స్కేళ్ళ కొన్ని లోపాలు కనుపించాయని, వాటిని నేటివరకు సరిదిద్దలేదని పేర్కొన్నారు.

ప్రస్తుత వేతన సంఘమయినా ఈ లోపాన్ని సరిచేయాలని కోరారు. అవసరాన్ని గుర్తించి కనీస వేతనం రు. 850 గా నిర్ణయించాలని, మూడేండ్ల సర్వీసుకు ఒక వెయిటేజ్ చేర్చాలని సూచించారు. నాలుగవ శ్రేణి సిబ్బంది అందరికీ వాషింగ్ అలౌన్సుగా రు. 30 చొప్పున ఇవ్వాలని, పార్టుటైం సిబ్బందికి రు. 450 నిర్ణయించాలని తెలిపారు.

తమ న్యాయమయిన కోర్కెలు ఆమోదింపని పక్షంలో సిబ్బంది ఆందోళన సాగింపజేయగలరని హెచ్చరించారు. ఇటీవలి ఆడ్‌హాక్ చెల్లింపు రెండు వాయిదాలు గాక ఒకేసారి ఇవ్వాలని కోరారు.

హైదరాబాద్ బజార్

ప్రతి బుధవారం మరియు శనివారం వెలువడే "హైదరాబాద్ బజారు"లో మీ ప్రకటనలు ఇవ్వండి. రేటు తక్కువ - పఠితం ఎక్కువ.

new kind of flooring tiles

మోర్బి MORBI
టైల్స్ కంపెని. TILES COMPANY
R.P. ROAD, (NEAR BIBLE HOUSE) SEC'BAD-3 PHONE: 75487

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు: 1938–1972.

ఒడలెయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మహాభారతము]

గంటల పంచాంగం

శ్రీ క్షయ నామ సం. చైత్రమాస శు. సప్తమి: బుధవారం

1986 వ సం. ఏప్రిల్ 16: బుధవారం. శు. సప్తమి: రా. 3-19. అశ్వి: వ. 1-35. వర్జ్యం: రా. 2-43 మొదలు 4.28 వరకు.

1986వ సం. ఏప్రిల్ 17: గురువారం. శు. అష్టమి: రా. 4-41. భరణి: వ. 3-50. వర్జ్యం: రా. 12-23 మొదలు 2.05 వరకు.

శ్రీ క్షయనామ సం. చైత్రమాస శు సప్తమి 16-4-1986 బుధవారం

అవినీతి ఆరోపణలు

—*—

కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డె తమ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా ఇవ్వాలని శ్రీ రాజీవ్ గాంధీ అన్నారని వార్తలు తెలిపాయి. సారాయి కేసు మీద సుప్రీమ్ కోర్టు ఇచ్చిన తీర్పు తరువాత ఆయన రాజీనామా తప్పదని ప్రధాన మంత్రి భావిస్తున్నట్లు తోస్తుంది. కర్ణాటకలో అనావృష్టి వలన ఏర్పడిన నీటి ఎద్దడి సందర్భంగా శ్రీ రాజీవ్ గాంధీ ఆ రాష్ట్రానికి వచ్చారు. తమ వ్యాఖ్యని అక్కడ చేశారు. ప్రధాన మంత్రిగా వచ్చి, పార్టీ నాయకుడుగా ఇటు వంటి మాటలు అనటం ఉచితంగా లేదని కర్ణాటక న్యాయశాఖ మంత్రి శ్రీ లక్ష్మీసాగర్ అన్నారు. అంతేకాకుండా, న్యాయస్థానం ముఖ్యమంత్రిని వ్యక్తిగతంగా తప్పుపట్టలేదని ఆయన వాదిస్తున్నారు. ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా దాఖా వేసిన వారు ముందు ఆరోపించి ఆ తరువాత తమ ఆరోపణని ఉపసంహరించుకున్న వరగతిని శ్రీ లక్ష్మీసాగర్ తమ ప్రకటనలో నొక్కి చెప్పారు.

ఒకరి తప్పుని వేలెత్తిచూపితే ఇంకొకరి తప్పు మాట ఏమిటని ఎదురు ప్రశ్న వెయ్యటం రాజకీయవాదులకి కొత్త ఏమీకాదు. లక్ష్మీసాగర్ తమ ప్రకటనలో మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ అర్జున్‌సింగ్ (ప్రస్తుతం కాంగ్రెసు-ఐ ఉపాధ్యక్షులు), జమ్మూ, కాశ్మీరు గవర్నరు శ్రీ జగ్‌మోహన్‌ల సంగతి ఎత్తారు. శ్రీ అర్జున్‌సింగ్ మీద కూడా సారాయి కేసు కాలూకు ఆరోపణలు-హైకోర్టు విమర్శలు లేకపోలేదని శ్రీ లక్ష్మీసాగర్ అన్నారు. శ్రీ రాజీవ్ గాంధీ తమ ప్రకటనలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పాటిల్-నీలంగేకర్ రాజీనామాను గురించి చెప్పారు. శ్రీ పాటిల్-నీలంగేకర్ రాజీనామా చెయ్యటంలో గొప్ప ఏమిటని శ్రీ లక్ష్మీసాగర్ అడుగుతున్నారు. ఆయన కుమార్తెకి మార్కులు వేయించిన కేసులో మహారాష్ట్ర ముఖ్యమంత్రి వేరంచేసినవారుగా గుర్తించబడ్డారు కదా, అని ఆయన అంటున్నారు.

కర్ణాటక మంత్రి వాదాన్ని సమర్థించటం కష్టమయితే ప్రధాన మంత్రి ధోరణిని సమర్థించటమూ కష్టమే అని అంగీకరించాలి. భారతదేశంలో అవినీతిగా వర్ణించబడేది ఈ నాటిది కాదు గాంధీగారి ప్రభావం వలన కాంగ్రెసు రాజకీయవాదులు అవినీతికి అతీతంగా ఉండాలన్న భావానికి ఎక్కువ ప్రాధాన్యం లభించి ఉండవచ్చు. మంత్రుల మీద అవినీతి ఆరోపణలు రావటం ఆంధ్ర ప్రాంతంలోనే మొదలు అని చెప్పబడుతూ ఉంటుంది. కీ. శే. ప్రకాశం పంతులు, కొండా వెంకటప్పయ్య పంతులుగార్ల కాలంలో చాలా చిన్న మొత్తాల విషయంలోనే ఆరోపణలు వెలువడ్డాయి. అప్పటి ఆరోపణలు ఈ కాలంలో ఎందరికో నవ్వు పుట్టించినా ఆశ్చర్యంలేదు. కీ. శే రవిశంకర్ శుక్లా, కృష్ణమీనన్, ప్రతాప్‌సింగ్ కైరాన్, లలిత్ నారాయణ్ మిశ్రాల పేరులు ఈ సందర్భంలో జ్ఞాపకం వస్తూ ఉంటాయి. అవినీతి ఆరోపణల ఫలితంగా ఈ దేశంలో రాజకీయ వాదులు జనసామాన్యంలో తమ పలుకుబడిని పోగొట్టుకున్నారని ఎవరూ అనలేరు. దుండగులవలె ప్రవర్తించినవారు ఎన్నికలలో ఘనంగా గెలిచి, జాతీయ నాయకులతో సమానంగా గౌరవించబడుతున్నారు. వోటరులకే లేని బాధ రాజకీయవాదులకి ఎందుకని ఎవరయినా అడిగినా అడగవచ్చు.

అయితే అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు ఒకరిమీద ఒకరు బురద చల్లుకొనే అవకాశం రాజకీయవాదులకి కలుగుతుంది. సహజంగా వారు ఇటువంటి అవకాశాన్ని అంత తేలికగా వదులుకోరు. ప్రభుత్వమే అన్ని రకాల బాధ్యతలనీ స్వీకరించినప్పుడు లంచగొండితనం పెరగగలదనీ హెచ్చరించిన ప్రముఖులలో చక్రవర్తి రాజగోపాలాచారి ఒకరు. ఆయన, కామరాజనాడార్లు, పండిత జవహర్‌లాల్ నెహ్రూ వంటి కళంకంలేని చరిత్రలుకల రాజకీయ నాయకులు కూడా భారత దేశంలో ఉన్నారని ఈ తరుణంలో గుర్తుచేసుకోవచ్చు.

రాష్ట్రాలు-భాషాప్రణాళికలు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుగారు రాబోయే విద్యాసంవత్సరం నుండి పాఠశాలల్లో హిందీ ఆరవతరగతి నుండి కాక ఎనిమిదవ తరగతి నుండి మాత్రమే బోధించబడుతుందని శేషశెల్లం చేశారు.

ఓ రెండువారాల క్రితం కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ హెగ్డె పదవీ స్వీకరణ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆంగ్లంలో తమప్రసంగం ప్రారంభించబడగానే కన్నడ, కన్నడగా అని పట్టుబట్టి గోలచేశారు. అది అలా వుంచి మహారాష్ట్ర ప్రభుత్వం, మహారాష్ట్ర పరిహద్దులోనున్న కన్నడప్రాంతంలో పేర్లమీద మరాఠీలో కూడా వ్రాయించమని ఆదేశం పంపారు.

ఇక తమిళనాడు గురించి వేరే చెప్పనక్కర్లేదు. వీళ్ళందరికన్న ముందుగానే రాష్ట్రంలో తమిళానికి బోలెడంత ప్రచారం చెయ్యడం ప్రారంభించారు. అక్కడ మనం ఎవరినైనా ఆంగ్లంలో ఏదైనా ప్రశ్నిస్తే తమిళంలో జవాబు వస్తుంది. ఇక ఏ బస్సు ఎక్కడినుండి ఎక్కడికెళుతుందో ఆ రాష్ట్రానికి చెందనివాడు కనుక్కోవాలంటే తమిళం తప్పక గరిగిన వారిపైనో, మనపాట్లు చూసి జడుపులపై వారిపైనో ఆధారపడాల్సిందే.

అయితే దీనికంతటికీ మూలకారణం కేంద్రంలో ప్రధానమంత్రి వుండాలంటే "జాతీయ భాష కావటానికి హిందీ ఒక్కటే అర్హము" అని ఓ పథకంలోనో, పార్లమెంటులోనో అని తీర్మానించడం ఆయన ఆ మక్కువ అనగానే హిందీయేతర రాష్ట్రాలన్నిటిలో గాడవ మొదలు.

నానాటికి అటు కేంద్రము, ఇటు ఆ రాష్ట్రాలు మరింత విగుసుకుపోయి ఏవేవో భాషా ప్రణాళికలు ప్రవేశ పెట్టస్తున్నారేగాని, వాటి పరిణామాలు గురించి ఆలోచించడంలేదు. ఈ భాషాసమస్యను శేల్చడమూలేదు. త్రిభాషా సూత్రం అంటూ దక్షిణాది రాష్ట్రాలన్నిటిలో "హిందీ" పాఠశాలల్లో బోధించేస్తున్నారు కానిహిందీ రాష్ట్రాలలో మాత్రం మరో భాష బోధించడం ఇప్పటివరకు జరగలేదు. జరుగుతుందన్న ఆశలేదు.

అయితే మనం అందరం ఆలోచించవలసిన విషయం ఒకటుంది. మన అవసరాన్నిబట్టి మనం ఏదైనా ఒక భాష (మాతృభాష కాకుండా) నేర్చుకోవాలా, లేక ఒక ప్రభుత్వం కూలించిన మూలంగా ఆ భాషను నేర్చుకోవాలా అన్నది.

గ్రీకులు, రోమనులు అవిరంగాలలో విజ్ఞానం సంపాదించడానికి ఏ భాషలో వున్నతకాలు చదివాల్సి వస్తుందో ఆ భాషలు నేర్చుకున్నారు. మనం కేవలం ఒక భాష నేర్చుకోవాలి అన్న కానవసరంగా ఆ భాష నేర్చుకుంటున్నాము.

అలాంటి కనీసం నేర్చుకుంటున్న ఆ భాషలో ప్రావీణ్యత సంపాదిస్తున్నామా అంటే అదీలేదు. ఆంధ్రలో ఎప్పటినుండో హిందీ చెబుతూనే వున్నారు అరవతరగతినుండి. కాని ఎస్. ఎస్. ఎల్. సి. వున్న రోజుల్లో హిందీలో నూటికి ఏడుమార్కులొస్తే పాసవుతున్నట్లే. ఇచ్చిన ప్రశ్నపత్రం చూసి అదే కాపీచేసిపాస్ అయ్యేవాడు. అప్పటి హైస్కూల్ సెకండరీలో హిందీకి పాస్‌మార్కు 15 చేశారు. దీనివల్ల ఎవరు ఎంపాదిస్తున్నారో తెలీదు.

ప్రభుత్వవర్గాలు ఒక భాషను బహుళప్రచారంకి ఇంత తీవ్రంగా కృషిచేస్తున్నారు కాని భాషా విధానంపై ప్రజలేమనుకుంటున్నారో వీరు ఆలోచించడంలేదు. ఒక రాష్ట్రంలో ఉద్యోగంలో వున్నవారికి అదీవీరు ఆ రాష్ట్రం పరిధుల్లోనే వుంటాయి కాబట్టి మాతృభాష తప్ప మరొకటి అంతగా అవసరం వుండకపోవచ్చు. కాని కేంద్రప్రభుత్వంలో ఉద్యోగాలలో వున్నవారు అయితే అఖిలభారత అస్థానంలో వుంటే, రేపు కాశ్మీర్‌లో, ఎల్లుండి కొచ్చిన్‌లో ఆ తర్వాత గోవాలో ఇలా ఎదిరీ అవుతుంటాడు మరి అలాటివాడు నేను పలానాచోటనే మాట్లాడుతాను అని పిచ్చిగుంతకుకూర్చుంటే జడుగుతుందా? కనీసం దుట్టూవున్న నలుగురిలో కలిసేటట్టుగా వుండడానికైనా, వాడు ఆ ప్రాంతం లోని భాషనేర్చుకోవలసిందే.

మనకందరికి మరో అపోహకూడా వుంది ఉత్తరభారతదేశమంతా హిందీ మాట్లాడుతారని, అది పొరపాటు. ఇదికేవలం నాలుగైదు రాష్ట్రాలకేపరిమితం ఒకసారి ఓ హిందీ ప్రాంత వ్యక్తి రాజస్థాన్‌లో ఓ గ్రామానికి వెళ్ళి పాలుకావాలని అడిగాడట. చివరకు ఆవుమూపుపింది పాలు పితకడం చూపిస్తేగప్పవాళ్ళకు అతనికి, కావలసిందేదో అర్థంకాలేదుట.

అంతెందుకు కేంద్రం యిచ్చిన కొత్త మెరిట్ పర్టిఫికేట్లు హిందీలో వుంటే, ముఖ్యఅధికారి వంతకం మాత్రం ఆంగ్లంలోవుంది. ఒక సారి రాజస్థాన్ హైకోర్టువారు జడ్జిమెంట్ వాళ్ళభాషలోనే వ్యక్తంచేస్తూ దేవనాగరి లిపిలో వంపించారుట హిందీ ప్రాంతాలకుచెందిన కేంద్రఉద్యోగులు కూడా హిందీ పరీక్షలకుకడుతుంటారు ఆపరీక్షల్లో హిందీ వాడుటకు పూర్తి స్వేచ్ఛవుంది అనిబోర్డుపెట్టి నూటికి కొంతశాతం హిందీ ఉత్తరాలు ఆంగ్లంలోకి తర్జుమా చేయించుకుంటుంటారు!

దాదాపు పలభయ్యేళ్ళు కావస్తోంది స్వాతంత్ర్యంవచ్చి, రాజ్యాంగం చెబుతోంది మనకు ఎన్నోహక్కులున్నాయని. ఎన్నిటికో స్వాతంత్ర్యంవుందని కాని యీరోజు ప్రపాసాంధ్రుడు తెలుగుదేశంవస్తే తన పిల్లల్ని తాను కోరుకున్న స్కూల్లో చెయ్యలేడు. కారణం తెలుగుబిర్యం రం కాబట్టి మువ్వుకోరుకున్నస్కూల్లో నువ్వు చదవలేవు. భాష రాదుకాబట్టి నువ్వుకోరుకున్నచోట నువ్వు ఉద్యోగానికి దరఖాస్తు పెట్టలేవు. నువ్వు ఆ ప్రాంతీయుడివి కావుకాబట్టి కాని నువ్వు స్వతంత్ర భారతపౌరుడివి. నానాటికి వేళ్ళుపాతుకుపోతున్న యీ భాషావాదం ఒకభారతీయుడ్ని మరొక భారతీయుడి నుండి వేరుచేస్తోందో కలుపుతోందో అర్థం కావడంలేదు.

పాతకాలంలో పిల్లల్ని ఆ సూత్రం యీ సూత్రం అని మూడేసి భాషలే నేర్చుకోవాలా లేక రేపు తనకు ఉపాధికల్పించే వృత్తికి సంబంధించిన సాంకేతిక విజ్ఞానం పనికొస్తుందో కోవాలా! ఇన్ని భాషలు నేర్చుకోవడంలో వెచ్చించే కాలం సాంకేతిక విజ్ఞానార్జనలో గడిపితే మరింత నైపుణ్యం సంపాదించగలరేమోనన్న విషయం కూడా మన విద్యా ప్రణాళిక కర్తలు ఆలోచించాల్సిన విషయం.

నా ఉద్దేశ్యం ఏభాషను వమర్శించడమూ కాదు. ఏ భాషలను కించపరచడము అంత కంటే కాదు. కేవలం త్రిభాషా సూత్రం ధరిస్తున్న మన భాషావాదం తెచ్చిపెట్టే పరిణామాలను గురించి హెచ్చరించడం మాత్రమే. భాష మనప్రగతి రోహదం కావాలే కాని, విరోధం కాకూడదు!

— లక్ష్మీకమలాకర్

జూనియర్ అసిస్టెంట్ జూనియర్ అకౌంటెంట్

అయ్యా! చెన్నారెడ్డిగారి హయాంలో 1978 నుండి అమలులోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల రిక్రూట్ మెంట్ బోర్డులో ఎన్నిక అవకతవకలు అవకాశతలు ఉన్నాయంటే, ఆ అవకాశతలను పరిశీలించటానికి రామారావుగారు నియమించిన కమీషన్‌ను చూసి కొంచెమన్న సిగ్గుపడాలి ఉంది. 1978కి ముందు జూనియర్ అసిస్టెంట్లు ఉండేవారు. 1978 నుండి జూనియర్ అకౌంటెంట్ అనే పేరు కల్పించి కొద్దిగా అదనపు పేస్కేలు ఇచ్చారు.

ఈ విధంగా పిల్చిద్దరిని విడగొట్టడం వలన ఒక దుర్మార్గమైన అన్యాయం కొత్తగా పుట్టుకొచ్చింది. అదేమిటంటే మన సర్వీస్ కమీషన్ నిర్వహించే గ్రూప్. 2 పరీక్షకు ఎంతోమంది జూనియర్ అసిస్టెంట్లు కూడా హాజరవుతుంటారు. అయితే సర్వీస్ కమీషన్ వీళ్ళకు జూనియర్ అకౌంటెంట్ పోస్టులు కేటాయిస్తుంది. ఇక్కడే అసూయకలైన జూనియర్ అసిస్టెంట్లు మోసపోతున్నారు. జూనియర్ అసిస్టెంట్ నుండి జూనియర్ అకౌంటెంట్‌గా మారేవాళ్ళు అన్ని విధాలుగా నష్టపోతారు.

1. వారి లీవ్‌కాతాకు పోతుంది. మళ్ళీ పోలీస్ ఎంక్వయిరీ, ప్రొబేషన్ ఉంటాయి.

2. జూనియర్ అసిస్టెంట్‌గా అప్రూవ్‌డ్ ప్రొబేషనర్ అయినా జూనియర్ అకౌంటెంట్లలో దివరిరాంతు తినికోవాలి.

3. జూనియర్ అసిస్టెంట్ పేస్కేలుకు, జూనియర్ అకౌంటెంట్ పేస్కేలుకు సారూప్యత లేదు. అందువలన జూనియర్ అకౌంటెంట్‌గా మారిన జూనియర్ అసిస్టెంట్ రు. 5 మూల వేతనాన్ని నష్టపోతాడు.

అందువలన పేస్కేళ్ళలో రాష్ట్ర ప్రభుత్వం, పోస్టుల కేటాయింపులో సర్వీసు కమీషన్ చేసిన అన్యాయాన్ని గమనించి, జరుగబోయే నష్టాలను దృష్టిలో ఉంచుకొని, జూనియర్ అసిస్టెంటులెవరూ జూనియర్ అకౌంటెంట్లుగారావద్దని మనవి చేస్తున్నాను. జూనియర్ అకౌంటెంట్ అనేది పేరులో గాంభీర్యమే గాని జూనియర్ అసిస్టెంట్ కంటే ఏ మాత్రం మెట్టగైనది కాదని, పైగా నష్టదాయకమైనదని తెలియజేస్తున్నాను.

ఎస్. రహంతుల్లా, ఇంటినంబర్ 5-64, జవాహర్‌నగర్ పిరుకుతో నగర్ పోస్ట్, హైదరాబాద్.

అసౌకర్యం

అయ్యా! 1-4-1986 నుండి అమల్లోకి వచ్చిన నెం 37 దక్షిణమధ్య రైల్వే పైంటేబిల్‌లో 1) రిజర్వేషన్ రూములగురించిన సమగ్రసమాచారము 2) ఏ ఏ రైల్వేస్టేషన్‌లలో ఏ రైలుకు ఎన్నిబర్తులు రిజర్వేషన్ కోటాకేటాయించినదితెలిపే పూర్తి సమాచారమునుతెలిపే వివరములను తొలగించివారు, పై రెండు ముఖ్యమైన సమాచారములు యీ కొత్త పైంటేబిల్‌లో లేకపోవటం వలన లక్షలాది ప్రయాణికులకు చాలా అసౌకర్యంగా ఉంటున్నది

మద్దాల రాజారావునాయుడు, మాజీ సభ్యులు, దక్షిణమధ్యరైల్వే మండల వినియోగదారుల సంప్రదింపులసంఘం, వీరవాసరం (ప గో)

కొండపల్లిలో

అయ్యా, కొండపల్లి హైవేపర్ టి.వి. కేంద్రం ప్రారంభం కోసం ఎదురుచూచే ప్రజలకు నిరుత్సాహం కల్గిస్తున్నారు కేంద్రప్రభుత్వమువారు.విజయవాడటి.వి స్టేషన్ నిర్మాణమువలని చురుకుగా జరిపి ప్రారంభించాలి. టి. వి. కేంద్రంపట్ల కేంద్రప్రభుత్వంవారు నిర్లక్ష్యం ఆంధ్ర ప్రజల దురదృష్టం. కేంద్రప్రభుత్వము వారు హైవేపర్ విజయవాడ టి. వి. స్టేషన్ వెంటనే ప్రారంభించి ఆంధ్ర ప్రజల చిరకాలపు కోర్కెనుతీర్చగలరని ఆశిస్తున్నాను.

పదిరిశెట్టి చిదంబరావు. 3-216 తిలక్‌రోడ్డు, గుడివాడ - 521301

లేఖలు

ప్రాంతీయ వార్తలు

అయ్యా, ఇటీవల గుంటూరు బార్ అసోషియేషన్ వజ్రోత్సవాలను ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి గౌరవనీయులు శ్రీ కె. బాస్కరన్‌గారు ప్రారంభించారు. ఆ ఉత్సవాల పందర్భంగా యేర్పాటు చేసిన సభలో ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో పాటు కేంద్ర వాణిజ్యశాఖ మాత్యులు శ్రీ శివశంకర్, గుంటూరు పార్లమెంటు సభ్యులు ఆచార్య యన్. జి. రంగాగార్లు పాల్గొని ఉపన్యసించారు. వారు గుంటూరులో హైకోర్టు బెంచిని ఏర్పాటు చేయడం సమంజసం అని అభిప్రాయపడినారు. ఈ పై విషయాలను మాత్రం 11-4-86న శేదీన విజయవాడ కేంద్రం మధ్యాహ్నం ప్రాంతీయ వార్తలలో ప్రస్తావించారు.

అయితే అదే సభలో ప్రసంగించిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు గౌరవనీయులు శ్రీ పి. ఎ. చౌదరి, శ్రీ అంబటి లక్ష్మణరావు, న్యాయమూర్తి అమరేశ్వరిగార్లు ఆ సభలో పాల్గొని ప్రసంగించినట్లు, కించిత్తు ప్రస్తావించక పోవటం మిక్కిలి విచిత్రంగా వుంది. ఒక ప్రాంతంలో జరిగిన ముఖ్య సంఘటనలకు, మహోన్నతమైన స్థానములో వున్నవారికి అయినా ప్రాంతీయవార్తలలో ప్రాముఖ్యత కలిగించగలరని ఆశిస్తాను.

వెలివల సాంబశివరావు. ఎ. టి. అగ్రహారం, గుంటూరు-522004.

సీటి తీరువా హెచ్చింపు

అయ్యా, శ్రీ ప్రభుత్వంవారు పూర్వం భూములకు సీటి తీరువా, జీరాయితీలుగా విధించి యున్నారు. అందు ఈ నామములకు పన్నులు తక్కువగాను, జీరాయితీలకు పన్నులు హెచ్చుగాను దీమాండు చేసియున్నారు.

దర్శిలాను మొత్తం భూములన్నియు జీరాయితీలుగా మార్చినారు. ఈ మార్పు ఉద్దేశ్యం ఏమిటో తెలియుట లేదు. ప్రభుత్వంవారు కాలువల ద్వారా అన్ని భూములకు సీటి పనామముగానే పన్నులు చేయుట జరుగుతున్నవి.

పూర్వం ఈనాములుగా ఉండే భూములకు సీటి తీరువా ఎకరం 1కి రు. 34 లు చొ॥నయున్నూ, జీరాయితీ భూములకు ఎకరం 1కి రు. 80లు చొ॥నియున్నూ వసూలు చేయుచున్నారు. ఈ వ్యత్యాసము ఎందులకోసరితనో తెలియుట లేదు. శ్రీ ప్రభుత్వంవారు ఇప్పుడు హెచ్చించిన రేట్లు ప్రకారం ఈనాములకు ఎకరం 1కి రు. 68 జీరాయితీలకు ఎకరం 1కి రు. 180 లు చొ॥న చెల్లించ వలసి యుంటుంది.

ఈనాం భూములు సీటిని ఎక్కువగాను, జీరాయితీ భూములు హెచ్చుగాను ఉపయోగించుకొనుచూ, ఎడువులరేట్లు, కూలీరేట్లు, ట్రాక్టర్లఅద్దెరేట్లు విపరీతంగా పెడుగుట వల్లను, ధాన్యం దరలు తక్కువగా ఉండుట చేతను వ్యవసాయ రైతులు ఆర్థిక యిబ్బందులు తట్టుకోలేక చాల అవస్థపడుచున్నారు.

యినాములు, జీరాయితీలు అనేభేదము లేకుండా సీటి తీరువా ఈనాం భూములకు కూడా నిర్ణయించవలసినదిగాను, ఇటీవల పెంచవలిచేసిన సీటి తీరువా తగ్గించ గలందులకున్నూ రైతులు కోరుచున్నారు.

యర్రాప్రగడ గోపాల కృష్ణమూర్తి రైతు సంఘం, పోలవరం (తూ. గో)

ఉత్తరకాండ

—యమిశేల పద్మజాభరామ్

13వ సర్గ

—: దౌత్యం :—

పరగత్వా నగరీం లంకాం అసకాద విభీషణం
మానితస్తేన ధర్మేణ పృష్టశ్చాగమనం ప్రతి 13

ఆ దూత లంకకు వెళ్లారు. ముందు విభీషణుణ్ణి చూశారు. అతడు దూతను మన్నించి యథాధర్మంగా కుశలప్రశ్న చేసి ఏమిటి రాక? అని అడిగాడు.

పృష్ట్వాచ కుశలం రాజ్ఞః జ్ఞాతీనాంచ విభీషణః
సభాయాం దర్శయామాస ఆసీనం దశాననమ్ 14

అలాగే దనపతి యోగక్షేమాలూ జ్ఞాతుల సమాచారం విభీషణుడు అడిగి తెలుసుకుని ఆ దూతను కొలువుకి తీసుకువెళ్లి ఆసీనుడై ఉన్న అన్న దర్శనం చేయించాడు.

సదృష్ట్వా తత్రరాజానం దీప్యమానం వ్యతేజసా
జయేతి వాచా సంపూజ్య తూష్ణీం సమభవత్తత 15

ఆ దూత అసాధారణమైన తేజస్సుతో వెలుగుతూన్న రాక్షసరాజును చూసి జయః జయః అని సంభావనగా పలికాడు.

తం తత్రోత్తమ సర్వాంశే వరాస్తరణ శోభితే
ఉపవిష్టం దశగ్రీవం దూతోవాక్య మథాబ్రవీత్ 16

ఆ దశలో దశవదనుడు అమూల్యమైన అస్తరణముతో శోభిస్తూన్న సింహాసనమ్మై కూర్చున్నాడు. ఒకింత సేపయాక దూత అన్నాడు.

(సశేషం)

దినఫలం

16 4 1986 బుధవారం శకః సం॥ 1908 చైత్రం 26

మేషం — దూరప్రాంతాలనుండి అనుకూల వార్తలు వినగలరు. ఉద్యోగరంగములందు ముఖ్యమైన విషయాలు గ్రహింపగలరు. స్థితిమంతులు పెంపుగలదు.

వృషభం — మీ ఆశయసిద్ధికి అనువైన దినం. ముఖ్య అందు సమాగమం. వ్యవహారం ఏదయినా అపరిష్కృతంగా ఉంటే సానుకూలపడుతుంది. క్రమిస్తే విద్యావిషయంగా బాగా పెంపు చేకూడగలదు.

మిథునం — ప్రతిభ రాణింపునకు చాలా దినం. పదవీధార్యులకు అనుకూలం. కొందరికు పత్రికా గౌరవమున్నవారి విద్యావిషయంగా పెంపు. గ్రహింపగలరు "కృషితోనాస్తిదుర్భిక్షమ్"అని గ్రహింపగలరు.

కర్కాటకం — ఓర్పుతో సంచరించాలి. లేకపోతే గొడవలకు తావిచ్చుకోరాదు. అలాంటి పరిస్థితులుండవచ్చు. ఎత్తికా ప్రకటన దాడులకు, రచయితలకు అనుకూలం

సింహం — స్థితిగతులయందు పెంపు కనబడిస్తుంది. ఎవో వస్తువులు అమ్మవలసిన అగత్యం ఏర్పడుతుంది. రాజకీయంగా కొందరకు మేలు జరుగుట గమనింపగలరు.

కన్య — కానివ్వగమున్నది. వారిని ఒకతంట కలిపెట్టటం ఎంతైనా సమంజసం. కొందరు దూరప్రాంతాలకు పోగల అవకాశమున్నది.

తుల — దుష్టసహవాసం త్యజించటం న్యాయం. అన్ని పెంచుకొనే యత్నాలందు విమర్శలు కావటం ముఖ్యమే. ముందువెనకలు గమనించి గ్రహించి మెలగాలి.

వృశ్చికం — ఏవనినైనా కుశరంగానెరవేర్చే బాధతత్యంగలవాడుగదా! కొంత జాగరూకతతో మెలగటం. పలుగురిలో మంచివారివిపించుకోటం న్యాయమేగా! అనవసర వ్యవహారాలలో జోక్యం చేసికోకండి.

ధనుస్సు — మేలుకోరినవారు, మీకు ధనసహాయం చేయదలంచు గలంటారు. సర్వవిధాలా మీకు తోడ్పడగలవాడు కలడు.

మకరం — గ్రామసగాని, సంఘమందుగాని, కుటుంబమందుగా మీకు గౌరవ ప్రతిపత్తులు అభివృద్ధినందగలవు. ఉత్తమాలు సంతోషం లభ్యంకాగల దినమని గ్రహించాలి.

కుంభం — వ్యవహారరీత్యా అనుకూలం. పోగొట్టుకొనిన వస్తువులు అతి ప్రయాసతో చేకరించుకో గలుగుతాడు. కొందరకు రాజకీయంగా మేలే.

మీనం — మీనమిత్రులు చేరువకాగలరు. మీ యభివృద్ధికి పోటీగలవారు చేరువకాగలరు. వృత్తియందు పెంపు చేకూడగలదు. గ్రహించి మెలగండి.

— విద్వాన్ కోటనత్ రంగయ్యశాస్త్రి

స్నేహం

వెన్నెలకన్నా చల్లనిది
పరిమళంలో సుధాసనలు
వెదజల్లేది
ఈర్ష్యా అసూయలకు

తావులేనిది
సూర్యచంద్రుల్లా కలకాలం
నిలిచేది
సృష్టిలో తీయనైనది
స్నేహం

—ఎం.వి.జి. శంకరాచారి



ఇదినారీదృక్పథం

ఏడి స్త్రీల సదాచారం ?

శ్రీరతకాలాగా ఈ సమాజంలో స్త్రీల వల్ల కొన్ని అభిప్రాయాలు పాతుకు పోయి వున్నాయి. మహిళోద్యమం కాలాని వ్యక్తుల అభిప్రాయాలమీద కొత్త ముద్రవేయడం ప్రారంభించింది. దీనికి ఉద్యమం కూడా వ్యక్తుల ఎదుగుదలలోలా ఎదురయ్యే అనేకమైన ఒడిదుడుకులను ఎదుర్కొని నిలబడింది అనడం సత్యదూరంకాదు. స్త్రీ పురుష భేదం లేకుండా ఈ ఉద్యమం బాలా మందిని ఉత్తేజితులను చేసింది. ఈ ఉత్తేజం సమాజానికి ప్రయోజనకారిగానే పరిణమించిందికూడా.

గతశతాబ్దంలోకి ఒక్కసారి మనం వింహావలోకనం చేస్తే ప్రముఖంగా కనుకు మూడు మార్పులు కన్పిస్తాయి. స్త్రీలవల్ల, స్త్రీలనుండి మనం ఏమిటి ఎదురు చూస్తున్నాం అన్న విషయంలో స్త్రీ విద్య కాలానదానికి ప్రారంభించి నప్పటినుండి స్త్రీ విద్య అలవాటుగా ప్రజలిన ఈ రోజులదాకా, "స్త్రీలు ఎలా వుండాలి, వారెలావుండకూడదు" అన్న విషయాలపై మనం కాస్త జాగ్రత్తగా పరిశీలన జరిపితే కాలిక్రమం చదువు వారంభించిన వారి ప్రవర్తనలో మనం ఆశించినదేమిటి ? ఈ ఇరవయ్యో శతాబ్దపు ముద్రలోనున్న స్త్రీలవల్ల మన ఆశయాలు ఎలాంటివి ? ఈ శతాబ్దపు చివరి దశాబ్దంలో మనం ఎదురు చూస్తున్న దేమిటి ? ... అన్నవి పరిశీలించడానికిఅవకాశం కల్గుతుంది.

మహిళల వల్ల మన అభిప్రాయాలు ముఖ్యంగా మధ్య తరగతి వారివల్ల - వారేమిటి చేయాలి? ఏమిటి చెయ్యకూడదు? వారి ఏ లక్షణాలు ప్రదర్శన యోగ్యం? ఏవి కనుమరుగూ వుండాలి? అన్నవి చాలా చూడబడుతున్న విషయాలు.

కొత్తగా చదువారంభించిన మన మహిళల ముందు - కొత్త దారద్రతలు విలువలు - తమ తమ అభిప్రాయప్రకటనకి అవకాశాలతో పాటే - వీటికి పూర్తి దాదృత పరిచయవలసిన తెగువ కూడా ప్రదర్శించవలసిన అవసరం ఏర్పడింది. అంటే వారెన్నుకొన్న ప్రవర్తనకి వారే బాధ్యులయ్యారు. ఇలా కట్టడి స్వేచ్ఛల మధ్య ఒక దాన్ని ఎన్నుకోవలసిన అవసరం వచ్చినప్పుడు కొత్తగా చదువు ప్రారంభించిన స్త్రీలు నిస్సందేహంగా స్వేచ్ఛకు కోరుకోవడం అన్నది సహజమైన విషయం. కాని ఈ ఎన్నుకోవడంలో వున్న స్వేచ్ఛవల్ల ఆనాటి స్త్రీలు ఎన్నో బాధ్యతలను ఎదుర్కొన్నారు, ఇప్పుడు - కట్టడిలోవున్న నిరాశ నిస్పృహల తంటా - ఈ స్వేచ్ఛలో ఎదుర్కోవలసిన బాధ్యతలు - అంతగా బాధపెట్టు లేదా నాటి ఆదునికమహిళని. తమ అమ్మమ్మలు, అమ్మలు ఎదుర్కొన్న కట్టడిలోని నిరాశ కంటే ఈ బాధ్యతలు అంత ఎక్కువ కావు.

దేశంలో ఉన్నత విద్యావకాశాలు విస్తరించడమే కాదు. స్త్రీల తండులో స్థానం కల్పించి, ఆమె అవగాహనకు కొత్త ఎల్లలు ఏర్పరచాయి. ఇది తమవల్ల తమకున్న సమ్మకాలను, తమనుండి సంఘం ఎదురు చూస్తున్న విలువలను అందనా వేసుకుంటుకు అవకాశాలు కల్పించాయి. ఈ దృష్ట్యా కాలేజీలు స్త్రీల దృక్పథం, స్త్రీలవల్ల దృక్పథం మార్పు దిశలో ఏమాత్రం పాలు పంచుకున్నాయి- అన్నది పరిశీలించడానికి కుతూహలంగా వుండే విషయం.

ఈ కాలేజీ చదువుల వల్ల- స్త్రీలవల్ల సంఘం ఎదురు చూస్తున్న విషయాలలో ఏదైనా మార్పు కల్పించాయా! అన్నది ప్రశ్న. స్త్రీలు ప్రదర్శించ వలసిన "తగుగుణాల" విషయంలో మార్పులు చేర్పులు ఏమైనా ఏర్పడ్డాయా? అన్నది ప్రశ్న.

ఈనాడు కాలేజీలు, హైస్కూళ్ళు యాజకవిద్యాసంస్థలు స్త్రీలసంఖ్య అధికం అయిన మాట నిజమే. దీనివల్ల స్త్రీల ప్రతిపత్తిలో ఏమైనా మార్పు వచ్చిందా అని. కాలేజీ విద్య మన స్త్రీలలో ఏదైనా మార్పు తీసుకు వచ్చిందా? సంఘం వారి నుండి ఎటువంటి "ప్రవర్తనా మార్పు" వేనా శించేస్థితికి ఎదిగిందా? అన్నది ప్రశ్న. ఈనాటికాలేజీ చదువులు మహిళలపై ఏమైనా ప్రభావం చూపుతూంటా? అన్నది ప్రశ్న. అసలీచదువులు వారి జీవితాలకి ఏ మాత్రమైనా ప్రయోజనాన్ని కల్గిస్తున్నవా అన్నది ప్రశ్న. ఈ చదువులు డిగ్రీల పరుపార్జనకేనప్ప బ్రతకబ్రతకడానికి జీవితాలని అర్థవంతం చేస్తున్నాయా అన్నది అనుమానించదగ్గ విషయమే.

ఇటువంటి "స్త్రీల ప్రవర్తనా సేమిటి" అన్న ప్రశ్నలకి జవాబు దొరకాలంటే మనముందుగా సంఘంలో మధ్యతరగతి మహిళల నుండి ఎదురుచూస్తున్నది ఏమిటి? అన్నదాన్ని గురించి ఆలోచించాలి, ఈ స్త్రీలు ఎలా వుండాలి? ఏం చేయాలి అని ఎదురుచూస్తున్నదీ సమాజం? అన్న ప్రశ్న వేసుకుంటే ఈ శతాబ్దపు తొలిరోజులలో నేడాడు గత శతాబ్దపు ఆఖరుమంటి నిజమైన స్త్రీత్వపు ప్రవర్తన సేమిటి? అన్నది తూలంకనంగావరిశీలించాలి. అప్పుడే మధ్యతరగతి మహిళ ప్రజల అనే మధ్య వ్యత్యాసాలలోవుండిపూర్వ జాతికి జాతిపన పరకంలో జీవిస్తోంది అని తేలుతుంది.

కె. రామలక్ష్మి

శిథిలాలయంగా మారిన విద్యాలయం

పై చిత్రంలో కనిపించే శిథిలాలయం ఎక్కడిదా! అని ఆలోచిస్తున్నారా! విస్సన్నపేటకు 4 కి.మీ దూరంలోనున్న కొండ పర్వ గ్రామంలో 350 మంది బాలి భారత పౌరులను తీర్చిదిద్దే ప్రాథమికోన్నత విద్యాలయమది. రాత్రిపేళ 40 మంది బాలబాలికలకు విజ్ఞానవికాస కేంద్ర మది. సుమారు 30 మంది అధ్యయన విద్యా కేంద్ర వయోజన సమావేశాలకు సభావేదిక అది. "మా ఐది వాలం చూస్తేనే మా పాఠశాల విద్యార్థుల స్థాయి తెలుసుకోగలగుతారు" అన్నాడు ఆగ్రామపెద్దలలో ఒకరైన శ్రీ గ్రంథాల చిన అప్పారావు.

కొండపర్వ గ్రామ తెలుగుదేశంపార్టీ శాఖాధ్యక్షులు శ్రీ వేమూల మల్లయ్య స్వామి మాటలను బట్టి యీ పాఠశాల ప్రధానభవనం 1956 సంలో మట్టి ఆడుబుతో కట్టినట్లు తెలుస్తోంది. భవనం వెనుకనున్న మామిడిచెట్టు బడిగోడకు అనుకునే ఉంటుంది. మామిడికాయల రుచిమరిగిన విద్యార్థులు, కాపు కట్టిన నాటి నుండి వినరేళ్ళు దెబ్బలు తిని, తిని భవనానికి ఎరుకు పెట్టిందా చెట్టు. పరిణామంగా పైకప్పు పెంకులు తునాతునకలైనాయి. దీనికితోడు ప్రత్యక్షపైపరీక్షాలు కొడుకావడంతో ప్రధాన భవనపు ముందు వసారా 1985 ఆగస్టు 9న కుప్పకూలిపోయింది. మిగిలిన భవనంకూడ శిథిలావస్థకు చేరుకుంది. కలువులు, కిటికీలు జీర్ణమై రికార్డుల భద్రతకుకూడా ముప్పు కలిగేలా ఉంది.

కొద్దికాలంక్రితం పాఠశాల పునర్నిర్మాణానికి రూ. 50,000/- మంజూరుచేయబడ్డాయట. కాని, యీనాటి వరకు నిర్మాణ కార్యక్రమం ప్రారంభించలేదని తమ విచారాన్ని ప్రకటించాడు శ్రీ గ్రంథాల చిన అప్పారావు.

ఇతర వసతుల విషయాన్ని పరిశీలిస్తే అవీ, అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఈ పాఠశాలకు అనెందటగాని, స్వీకరణ గాని లేకపోవడం ఒక పెద్ద కొరత. వలిచంగా పైకప్పు పెంకులు తునాతునకలైనాయి. దీనికితోడు ప్రత్యక్షపైపరీక్షాలు కొడుకావడంతో ప్రధాన భవనపు ముందు వసారా 1985 ఆగస్టు 9న కుప్పకూలిపోయింది. మిగిలిన భవనంకూడ శిథిలావస్థకు చేరుకుంది. కలువులు, కిటికీలు జీర్ణమై రికార్డుల భద్రతకుకూడా ముప్పు కలిగేలా ఉంది.

కొద్దికాలంక్రితం పాఠశాల పునర్నిర్మాణానికి రూ. 50,000/- మంజూరుచేయబడ్డాయట. కాని, యీనాటి వరకు నిర్మాణ కార్యక్రమం ప్రారంభించలేదని తమ విచారాన్ని ప్రకటించాడు శ్రీ గ్రంథాల చిన అప్పారావు.

ఇతర వసతుల విషయాన్ని పరిశీలిస్తే అవీ, అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఈ పాఠశాలకు అనెందటగాని, స్వీకరణ గాని లేకపోవడం ఒక పెద్ద కొరత. వేలబల్లలు, బెంచీలు కుర్చీలు యే ఒక్క తరగతివిద్యార్థుల అవసరాలకు సరిపోవు, ఉపాధ్యాయులకు, బాలికలకు మరుగు దొడ్లు లేకపోవడం పెద్ద కొరత.

వర్షంవస్తే తరగతులు నిర్వహించే అవకాశమే లేదు. ప్రధాన భవనానికి ఉత్తర దక్షిణ దిశల్లో ఉన్న రేకులపెట్లు సూర్యకాంతులకు నిలయాలు.

ఒక్క పాఠశాలే కాదు, గ్రామంలో సరి కొరతలున్నాయంటాడు గ్రామ ఉపసర్పంచ్ శ్రీ పామర్తి వెంకయ్య.

- పి.వి. రామమోహనరావు

ఆంధ్రపత్రిక పాఠకులకి చక్కటి అవకాశం!
కథానవేదన
ఉచిత సదాచారం

29 సంలు వయసు. "5-8" ఎత్తు గలిగి, ప్రవేశిలుగా డిగ్రీచదువుతూ, రాష్ట్రప్రభుత్వంలో వర్గనెంటు ఉద్యోగము చేయుచూ నెలకు రూ. 1000/-పైగా సంపాదించుచున్న ఆంధ్ర బ్రాహ్మణ నెలవాడు, వైదిక. శ్రీవత్స గోత్రమునకుచెంది, ఎర్రనిరాయగల వదునకుఅదే కాలకుచెంది, ఎర్రనిరాయగలిగి, ఏదైనా వర్గనెంటు ఉద్యోగము చేయుచున్న వధువు కావలెను. వధువు పూర్తివివరములు, ఫోటో దాక్షు నెం. 2847, ఆంధ్రపత్రిక, విజయవాడ-3కు వ్రాయండి.

* * *

ఇంటవగరాలలో ఆర్టిసీలోమెకానిక్‌గా పనిచేస్తూ 1350 రూపాయి నెలవరి జీతంగల 27 సం॥ల ఆ. 10 అం. ఎత్తు, మంచిదేహసౌష్టవంకలవైదికి నెలనాటిశ్రీ వత్సవ గోత్రీకుడు. ఏదారదనందిలేని వరకట్నమును ధిక్కరించలేకున్నాడు. ఈ వరకట్నము నుంచి స్త్రీ విముక్తి కల్గగలంటే యువకులు సహకరించి వరకట్నం దురాచారమును రూపుమాపాలి.

డి.వి. సత్యనారాయణ
లంకలకోడేరు.

వరకట్న దురాచారము

వరకట్న దురాచారమువలన స్త్రీలకు తీరని అన్యాయము జరుగుచున్నది. కోడలు కట్నము తేలేదని పరాయి ఆడబిడ్డను హింసించుచున్నారు.

యువకులు వరకట్న బాధపడలేక ఆత్మహత్యలకు పాలు పడుచున్నారు కొందరు తల్లితండ్రులు తమ కుమారులను వంతలో వేంపాట పేరాశికి విలువిట్టివల్లు పేరమ తాడుచే ఆడపిల్లలు తల్లితండ్రులు తమపిల్లలకు పెండ్లిండ్లు చేయలేక క్రుంగిపోతున్నారు. చదువుకొని వ్యక్తిత్వము గడించినను యువకులు ఈ వరకట్నమును ధిక్కరించలేకున్నారు.

ఈ వరకట్నము నుంచి స్త్రీ విముక్తి కల్గగలంటే యువకులు సహకరించి వరకట్న దురాచారమును రూపుమాపాలి.

డి.వి. సత్యనారాయణ
లంకలకోడేరు.

లోఓల్టేజి సమస్య

రాజంపేటలోని ఎగువగర్డ ఏరియాలో ఆల్టేజీ వల్ల ఇండ్లలోని విద్యుద్దీపాలు సరిగ్గా వెలగని కారణంగా ఇటు చదువుకొను విద్యార్థులకు, ఇండ్లలో కనీసం భోజనం చేయడానికి సహకరించలేకుండా పరిణమించడంలేదు. ప్రజలు అనేక సార్యాయాలు ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసికువెళ్ళినా ఫలితం శూన్యం.

వెంటనే అదనపు ట్రాన్స్‌ఫార్మర్ అమర్చి ప్రజలను లోఓల్టేజి సమస్య నుండి విముక్తి ప్రసాదించాలి.

లాల్ మహమ్మద్ నాసర్
రాజంపేట (కడపజిల్లా)

నాసమస్య...



జ్యోతిష్య శాస్త్రవేత్త సలహా సమాధానాలకు ప్రశ్న పంపువారు జతపరచవలసిన కూపన్

కత్తిరించవలెను

"పగసాధిస్తా" ప్రారంభంరోజున నరేష్‌మీద క్లాప్‌కొడుతున్న కృష్ణ, విజయనిర్మల, నరేష్‌రెడ్డి

"పగ సాధిస్తా" ప్రారంభం!

శ్రీమతి విజయనిర్మల దర్శకత్వంలో యస్. పి. కంబైన్స్ సంస్థ రూపొందిస్తున్న "పగసాధిస్తా" ఏప్రిల్ 10న ఉదయం 10-30 నిలకు బాహినీ 9వ ఫ్లోర్‌లో అత్యంత భారీగా షూటింగ్‌తో చిత్రం ప్రారంభమైంది.

"జాలీడే" అంటూ సాగిన పాటలోని ఓ చరణాన్ని నరేష్‌మీద ముహూర్తపు దృశ్యంగా శ్రీమతి విజయనిర్మల చిత్రీకరించారు. హీరో కృష్ణ తొలిక్లాప్‌యివ్వగా శ్రీమతి విజయనిర్మల దర్శకత్వంలో యస్. పి. కంబైన్స్ సంస్థ రూపొందిస్తున్న "పగసాధిస్తా" ఏప్రిల్ 10న ఉదయం 10-30 నిలకు బాహినీ 9వ ఫ్లోర్‌లో అత్యంత భారీగా షూటింగ్‌తో చిత్రం ప్రారంభమైంది.

"జాలీడే" అంటూ సాగిన పాటలోని ఓ చరణాన్ని నరేష్‌మీద ముహూర్తపు దృశ్యంగా శ్రీమతి విజయనిర్మల చిత్రీకరించారు. హీరో కృష్ణ తొలిక్లాప్‌యివ్వగా విజయా మురేష్‌రెడ్డి కెమెరా స్విచాన్ చేసారు. ఏప్రిల్ 10 నుంచి మేరవరకూ జరిగే షూటింగ్‌తో యీ చిత్రం పూర్తి అవుతుంది. పాటలను మే నెలలో ఊటీలో చిత్రీకరించనున్నారు.

నవయువ కథానాయకుడు నరేష్ సరసన మిస్ ఆంధ్ర కీర్తిసింగ్ నాయికగా నటిస్తున్న యీచిత్రంలో సత్యానంద్ సంభాషణలు సమకూర్చుతున్న యీ చిత్రానికి నీలకంఠశాస్త్రి గీతరచయితగా రాణ్...కోటి, పుష్పాల గోపికృష్ణ, జి. చంద్రశేఖరరెడ్డి, కోట యాదు, భాషా, శేషు, టి. మాధవరెడ్డి సాంకేతికవర్గం. సహ నిర్మాత- ఆర్. వర్మనారం; నిర్మాత- యస్. కుమార్, దర్శకత్వం-విజయనిర్మల.

మరై, గిరిబాబు, వేణు, వీరభద్రరావు, భీమరాజు, పి. ఆర్. వరలక్ష్మి ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. జయమధ ఓ ప్రత్యేక పాత్రధారిణి.

అడవిరాజా పాటల రికార్డింగ్

ప్రముఖ నటుడు కైకాల సత్యనారాయణ సమర్పిస్తున్న రమా ఫిలింస్‌వారి "అడవిరాజా" ఉగాది పండుగరోజున ఉదయం 8 గంటలకు విజయా గార్డెన్స్ డీలక్స్ థియేటర్‌లో పాటల రికార్డింగ్ కార్యక్రమాన్ని జరుపుకుంది.

"నాటు మనిషిని బాబయా
రేటు తక్కువ కాదయా"

వేటూరి వ్రాసిన పైగీతాన్ని చక్రవర్తి సంగీత దర్శకత్వంలో పి. సుశీల పాడగా రికార్డ్ చేసారు.

అడవిరాజాగా అందాలనటుడు శోభన్ బాబు నటిస్తున్న యీ చిత్రంలో రాజ నాయికగా సత్యనారాయణ, ప్రభాకర రెడ్డి, గొల్లపూడి, గిరిబాబు, సూరజ్ ప్రసాద్, వీరభద్రరావు, రాళ్ళపల్లి, దలపతిరావు, శ్రీలక్ష్మి, కాకినాడ శ్యామల, మాస్టర్ అర్జున్ ముఖ్య పాత్రధారులు.

ఏప్రిల్ ఒంచి జూలై వరకూ మొత్తం 4 షెడ్యూల్స్‌గా చిత్రనిర్మాణం జరుపుకోబోతున్న యీ భారీ వర్ణచిత్రానికి సత్యానంద్. వేటూరి, చక్రవర్తి. కె. యస్. హరి, భాస్కరరాజు, నాగేశ్వరరావ్... సత్యం, పరీం, సాహుల్, శ్రీనివాసరావు, జ్యోతేంద్ర, కోటేశ్వరరావు... పట్టాభి సాంకేతిక నిపుణులు. నిర్మాత-కె. నాగేశ్వరరావు. స్క్రీన్‌ప్లే... దర్శకత్వం-కె. మురళీమోహనరావు.

- జగన్

సినిమా వార్తలు

విజయా మురేష్‌రెడ్డి కెమెరా స్విచాన్ చేసారు. ఏప్రిల్ 10 నుంచి మేరవరకూ జరిగే షూటింగ్‌తో యీ చిత్రం పూర్తి అవుతుంది. పాటలను మే నెలలో ఊటీలో చిత్రీకరించనున్నారు.

నవయువ కథానాయకుడు నరేష్ సరసన మిస్ ఆంధ్ర కీర్తిసింగ్ నాయికగా నటిస్తున్న యీచిత్రంలో సెంగా

విశాఖ 'రుణమేళా'పై విభిన్నస్వరాలు

విశాఖపట్నం, ఏప్రిల్ 15: విశాఖజిల్లా "ఋణమేళా"లో పాల్గొనడానికి కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి శ్రీ జనార్దన పూజారి విశాఖరాకని పురస్కరించుకుని బ్యాంకు అధికార్ల మధ్య, రాజకీయనాయకుల మధ్య, జనసామాన్యంలోనూ గత వారం రోజులుగా తీవ్ర తర్జన భర్జనలు జరిగాయి. అటు బ్యాంకు అధికారులు కాని, ఇటు రాజకీయ వర్గాలుకాని పత్రికా విలేఖర్లతో ప్రైవేటుగా ఇష్టాగోష్టిలో వెలిబుచ్చిన భావాలకి విన్నమయిన భావాలు వేదికలపై ఉపన్యసించి నపుడు వెలిబుచ్చడం ఈ తర్జన భర్జనలలోని విచిత్ర స్వరూపం.

పాఠకులపు వడ్డీవ్యాపారుల్ని, దళారీలను రంగంనుంచి తొలగించి, దళిత వర్గాలకి పరాసరి బ్యాంకులద్వారా ఋణాలు అందచేయడమే ప్రభుత్వలక్ష్యం అంటూ వేదికలపై ఇదుగుతున్న ప్రకారం ఆ ఆచరణలో ఎక్కడాకనబడదు. ఆ పార్టీ ఈ పార్టీ కార్యకర్తలం అంటూ దళారులు కొందరు తయారయి, ఋణగ్రహీతల్ని వెంటబెట్టుకుని బ్యాంకుల వద్దకి వెళ్ళడం. వాళ్ళకి ఋణాలు ఇప్పించి, వాళ్ళ వద్ద లంచాలు స్వీకరించడం, దళారీలు లక్ష్యపెట్టని బ్యాంకు అధికారులపై రాజకీయ పార్టీల పేరుమీద వివిధ రకాల నిర్బంధాలు ప్రయత్నించడం జరుగుతోంది. మరికొన్ని సందర్భాలలో బ్యాంకు అధికారులు దళారీలతో కుమ్మక్కయి "తిలాదానం తలో పిడికెడు" అనే సిద్ధాంతం ప్రకారం, దళారీలతో పాటు తామ కూడా కొంత పాపాన్ని స్వీకరిస్తున్నారు.

అప్పులు ఎవరికి ఇచ్చినా, దాన్ని తిరిగి వసూలుచేసే బాధ్యత ఆ బ్యాంకు అధికారికి వుంటుంది, మంత్రుల ఆదేశాల ప్రకారం అందరికీ ఋణాలు వంచేస్తే తిరిగి వసూలుచేసే బాధ్యత ఎవరు వహిస్తారు? అని, చాలామంది బ్యాంకు అధికారులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వాధికారులు "సబ్సిడీ" వంచిన విధంగా బ్యాంకు ఋణాలు వంచడం సాధ్యమా? అని కూడా బ్యాంకు అధికార్లు ప్రశ్నిస్తున్నారు.

కేంద్ర మంత్రి శ్రీ జనార్దన పూజారి ఇక్కడ "ఋణమేళా" సభలో ప్రసంగిస్తూ రూ. 5 వేల వరకూ అప్పు ఈయడానికి హామీకాని, పూచీకత్తు కాని అవసరం లేదని, బ్యాంకు అధికారి ఎవరయినా హామీ అడిగితే తనకి పరాసరి ఫిర్యాదు చేయమని సలహా ఇచ్చారు. ఇటువంటి సలహాల వలన గ్రామాలలో ఎటువంటి ప్రభావం కలగనుంది. ఎన్ని అవినీతి మార్గాలకి దారితీస్తుందో మంత్రివర్యులు దారా? అని ఒకరు సలహా వ్యాఖ్యానించాడు. మంత్రి ఈ సలహా దళారీలకి బంగారు వంటగా పరిగణించడం తప్పదు. అని మరొకరు వ్యాఖ్యానించారు.

ఈ ప్రభుత్వ విధానం వలన దళిత వర్గాల ఆర్థిక పరిస్థితులు అభివృద్ధి అవుతుందో లేదో తెలియదు కాని, ఈ "ఋణమేళా"లవలనదళారీలు, బ్యాంకుల్ని మోసం చేసేవారు, బ్యాంకులలో అవినీతి పెరగడం మాత్రం ప్రజలు కళ్ళారా చూస్తున్నారు. ప్రభుత్వ విశాఖంలోని లోటుపాట్లు ఎత్తిచూపే కారణంగా దళిత వర్గాలకి వ్యతిరేకులు అనే దోరణిలో కేంద్రమంత్రి ఉపన్యసించడం బాగా మంది విరసించారు. మొత్తానికి కేంద్ర మంత్రి శ్రీ జనార్దన పూజారి ఉత్తరాంధ్ర పర్యటన అనేక తర్జన భర్జనలకి దారి తీసిందనడంలో సందేహంలేదు.

కనిగిరి ప్రాంత మండల కేంద్రాల్లో సిబ్బంది ఇబ్బందులు

కనిగిరి ఏప్రిల్ 15 : ప్రకాశంజిల్లాలోని కనిగిరి తాలూకాను, అతి మండలాలుగా విభజించారు. కనిగిరి, పెదచెర్లోపల్లి, పామూరు, చంద్రశేఖరపురం, వెలిగండ్ల, హనుమంతునిపాడు, గ్రామాలను మండలకేంద్రాలుగా రూపొందించారు.

ఈ కేంద్రాలలో కనీస సౌకర్యాలు లేవు. అందువలన మండలకేంద్రాలలో పనిచేసే సిబ్బందికి, ఇబ్బందులు వెల్లడించని లేని విధంగా తయారయ్యాయి. చంద్రశేఖరపురం, వెలిగండ్ల, చెర్లోపల్లి మండలకేంద్రాలకు వెళ్ళాలంటే పరిసర రహదారి బస్‌సౌకర్యాలులేవు. కార్యాలయాలలో ఏ విధమైన స్టేషనరీ,పర్నీచరు, టెలిఫోన్ ఇత్యాది సౌకర్యాలులేవు. ప్రజలకు కావలసినపనులు పనిచేయలేక సిబ్బంది సమస్యలు ఏదుర్కొంటున్నారు. (వి)

రైతు బైతుకాదు !

కాకినాడ, ఏప్రిల్ 15 : గ్రామాల్లో రెవిన్యూ కార్యక్రమాలు, గ్రామవికాసాలను తొలగించినతర్వాత పక్షమంగా సాగక పోవడంతో రైతులకెన్నో ఇబ్బందులు తేర్పడ్డాయి. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ప్రభుత్వం చేపట్టిన అవికూడా అంతంత మాత్రంగా రైతులకు తోడ్పడ్డాయి.

ప్రభుత్వం ఇటీవల గ్రామాధికారుల కార్యనిర్వాహక భారాలు ఇక మంచి వి.డి.ఓలకు అప్పజెప్పాలని తీసుకున్న నిర్ణయం కొంతవరకు బాగుందని శ్రీకాకుళంజిల్లా ఉద్దానం తీరప్రాంతం రైతు సంఘాధ్యక్షులు శ్రీ బి.టి.నాయుడు అభిప్రాయపడ్డారు.

ఏ ప్రభుత్వం వచ్చినా రైతుకు ఇంత వరకు పరైన పాసుబుక్ లభించలేదు లేక పోయిందనీ. రైతు అనేవ్యక్తి ఒక పల్లెటూరిబైతు అనే దురభిప్రాయంతో ప్రభుత్వాలు ఉద్యోగి దోచుకోడానికే చూస్తున్నాయనీ. ఈ విషయంలో ఇక రైతాంగం ఒక ఉద్యమంసాగింది. వరైన పాస్‌బుక్ లభించలేనేవరకు రెవిన్యూ వసూలు చెల్లింపకుండా నిరాకరణ కార్యక్రమం భవిష్యత్తులో జరపగలమని ఆయన హెచ్చరించారు. (క)

తీరప్రాంత గ్రామాలకు రోడ్‌సౌకర్యాలకై విజ్ఞప్తి

కాకినాడ, ఏప్రిల్ 15 : చెక్కలి డివిజన్‌లో తీరప్రాంత గ్రామాలకు "లింకురోడ్" సౌకర్యాలు కడువైనందున విద్యా వైద్య సౌకర్యాలు తీరప్రాంత వాసులకు అందకుండా పోతున్నాయని ప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని "లింకురోడ్" సౌకర్యాలనేవి గ్రామాలకు వెంటనే రోడ్‌సౌకర్యాలు కల్పించాలని శ్రీకాకుళంజిల్లా ఉద్దానం తీరప్రాంతం రైతుసంఘాధ్యక్షులు శ్రీ బి. టి. నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. (క)

పలకల చట్రములపై ఎక్సైజు మినహాయింపు

మార్కాపురం, ఏప్రిల్ 15 : స్థానిక పలకల పరిశ్రమదార్లు కడువున యస్. యం. ఇందేల్వాలా కేంద్ర ఆర్థిక మంత్రిని కలుసుకొని, గృహ పరిశ్రమ మైన పలకలకు వాడే చెక్క చట్రానికి ఎక్సయిజు పన్నువిధించిన అనేక యిబ్బందులుతప్పనుమయి, పరిశ్రమ మూలపడగలదని, ఈ గృహ పరిశ్రమకు ప్రోత్సాహమిచ్చుటకు ఎక్సయిజు పన్నుమినహాయించమని విజ్ఞప్తి చేసివున్నారు. ఆర్థిక మంత్రి పారిశ్రామికులతో జరిగిన చర్చలలో శ్రీ యస్. యం. ఇందేల్వాల పెట్టిన సమస్యలను పరిశీలించి పలకల చట్రానికి వాడేకర్రకు ఎక్సయిజు పన్ను నుండి మినహాయించారు. ఇందేల్వాలా క్రమకు స్థానిక పలకల పారిశ్రామికులు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. (క)

మోర్తలో ప్రాచీనవస్తువులు

రాజమండ్రి, ఏప్రిల్ 15 : తూర్పు గోదావరిజిల్లాలోని రాజుల "పట్టణానికి కుమారుడు అని కిలోమీటర్ల దూరంలో వున్న "మోర్త" గ్రామంలో 2వ శతాబ్దికి చెందిన అతి ప్రాచీనవస్తువులు లభ్యమైనట్లు పురావస్తుశాఖ క్యూరేటర్ శ్రీ ఎన్. దాశరథి తెలియజేశారు.

స్థానిక లాళ్ళగుండి కుటుంబరావు స్మారక మ్యూజియంలో ప్రదర్శనశాల జీర్ణోద్ధారణలో మాట్లాడుతూ శ్రీ దాశరథి 2వ శతాబ్దానాటి ఒక విధి బయటపడిందని, అదేవిధంగా బంగారం వంటి లోహాలను కరిగించే పాత్రఒకటి లభ్యమైందని చెప్పారు. ఈ ప్రత్యేక కాలపు మరింత విస్తృతం చేసినపక్షంలో అమూల్యమైన ఎన్నో చారిత్రక వస్తువులు బయటపడగలవని శ్రీ దాశరథి అభిప్రాయపడ్డారు.

పురావస్తుశాఖను ఒక తేజనామయమైన సంస్థగా తూర్పుదిద్దటానికి ప్రభుత్వం కృషిచేస్తోందని అందులో భాగంగానే రాష్ట్రంలోని నాలుగు మ్యూజియంలు వారోత్సవాలు నిర్వహిస్తున్నాయని అయన వివరించారు.

కాకినాడలో త్వరలో మ్యూజియంను ఏర్పాటుచేసి ప్రాచీన వస్తువులను భద్రపరచడం జరుగుతుందని ఈ సందర్భంలో శ్రీ దాశరథి తెలియజేసారు.

పురావస్తుశాఖవట్ల ఒక సంపూర్ణ అవగాహన రావటానికి ప్రదర్శనశాలలు విద్యార్థినీ విద్యార్థులు చూడవలసిన అవసరం వుందని, విజ్ఞానాభివృద్ధితో పాటు విశ్లేషణాశక్తి కూడా పెంచుకోవాలని అయన కోరారు.

ప్రాదేశిక, కాలక్రమ సిద్ధాంతాలను అర్థంచేసుకునేందుకు పురావస్తు ప్రదర్శన శాలలు ఏవిధంగా వుపయోగపడతాయో శ్రీ దాశరథి సోదాహరణగా వివరించారు.

ఆదికవి నన్నయభట్టారకుడు ఆంధ్ర మహాభారతాన్ని మూడువర్షాలు రచించాడనీ అనటానికి చారిత్రకసాక్ష్యాధారాలు లభించాయని, అంటే రెండువందల వర్షాల మాత్రమే నన్నయ అనుకడిలా జాని అనటం తప్పిక్కడుతుందని శ్రీ దాశరథి తెలియజేసారు. నన్నయ అనుకదిందిన అరణ్యపర్వశేషం శిథిలమైన కారణంగా పూర్తిగా అది లభ్యమయిన స్థితిలో ఎన్నడూ దాన్ని సంస్కరించలేదు తన్న దానిని పూర్తిగా ఎత్తివ్రాయాలి అనటానికి తగిన ఆధారాలు లేవని ఆయన వివరించారు.

చరిత్ర ప్రధానానికి గురికాకుండా ఎవరు వుండరని, కనుక చరిత్రకు అవకాశ పెంపొందించుకోవలసిన అవసరం వుందని గుర్తించాలని శ్రీ దాశరథి కోరారు.

పరకు అత్యంత వహిమా "సమారామ" సంపాదకులు శ్రీ గుండం సీతారామాంజనేయులు పురావస్తుప్రత్యేకాలపు విస్తృతం చేయాలని కోరారు.

ప్రముఖ న్యాయవాది శ్రీ చిత్రపు గుడురాజారావు చరిత్రకు అర్థంపట్టే పురావస్తు ప్రదర్శనశాలలు విద్యార్థిని విద్యార్థులు తరచుగా చూసి చారిత్రక అవగాహన పెంపొందించు కోవాలని అయన కోరారు.

కాకినాడలో త్వరలో మ్యూజియంను ఏర్పాటుచేసి ప్రాచీన వస్తువులను భద్రపరచడం జరుగుతుందని ఈ సందర్భంలో శ్రీ దాశరథి తెలియజేసారు.

పురావస్తుశాఖవట్ల ఒక సంపూర్ణ అవగాహన రావటానికి ప్రదర్శనశాలలు విద్యార్థినీ విద్యార్థులు చూడవలసిన అవసరం వుందని, విజ్ఞానాభివృద్ధితో పాటు విశ్లేషణాశక్తి కూడా పెంచుకోవాలని అయన కోరారు.

ప్రాదేశిక, కాలక్రమ సిద్ధాంతాలను అర్థంచేసుకునేందుకు పురావస్తు ప్రదర్శన శాలలు ఏవిధంగా వుపయోగపడతాయో శ్రీ దాశరథి సోదాహరణగా వివరించారు.

ఆదికవి నన్నయభట్టారకుడు ఆంధ్ర మహాభారతాన్ని మూడువర్షాలు రచించాడనీ అనటానికి చారిత్రకసాక్ష్యాధారాలు

నక్కపల్లి ఆశ్రమ పాఠశాల వార్షికోత్సవం

అమలాపురం, ఏప్రిల్ 15 : పేద విద్యార్థులకు ఉచితవిద్యా సౌకర్యం కల్గించడానికి రాష్ట్రంలో 46ఆశ్రమ పాఠశాలలు నెలకొల్పబడ్డాయని, గ్రామీణ జనులు తమపిల్లలను విద్యావంతుల్ని చేసుకోవడానికి ఆశ్రమ పాఠశాలలను వినియోగించుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖమంత్రి శ్రీ

జియా మనుగడపై అమెరికా అనుమానం

వాషింగ్టన్, ఏప్రిల్ 15

మిస్ బెనజీర్ భుట్టో పాకిస్తాన్‌కు తిరిగి రావడంతో జియా ప్రభుత్వ సుస్థిరత పట్ల అమెరికా ఆందోళన చెందుతున్నట్లు లాహోర్ నుంచి సమాచారం అందిందని వాషింగ్టన్ పోస్టు పత్రిక ప్రచురించింది.

టర్కీ, థాయ్‌లాండ్‌ల మధ్య కీలక ప్రాంతాలలో అమెరికాకు ఉన్న ఒకేఒక మిత్రదేశం పాకిస్తాన్ అని ఈ పత్రిక పేర్కొంది.

జియా దూకుడుగా వ్యవహరించే పక్షంలో బెనజీర్ జియా పట్ల ఏ విధంగా వ్యవహరించాలన్న విషయంలో జియాకు పెద్ద సమస్య వస్తుంది. రాజకీయ అందోళనను కవ్వించని పద్ధతిలో తీసికొంటే జియా అమెను అరెస్టు చేయకపోతే, దేశం నుంచి బహిష్కరించకపోతే చేయవచ్చు. ఈ తతంగంలో జియా తన ప్రధాని జూనెజోను విర్లక్ష్యం చేయవచ్చు. ఇది ప్రధానిని జియాపుంచి దూరం చేసే అవకాశం ఉంది.

అలాకాక, జియా కాస్తగా వ్యవహరించే పక్షంలో, సైన్యంలోని ఇతర అధికారులు రంగంలోకి రావచ్చునని కొందరు పరిశీలకులు భయ పడుతున్నారని యీ పత్రిక పేర్కొంది.

ప్రతిపక్ష నాయకురాలు బెనజీర్ భుట్టో తన ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తోంది. గత తొమ్మిది సంవత్సరాలు పాకిస్తాన్‌కు కన్నీళ్లు, రక్తం. అందకార శకాబ్ది అని ఆమె నిన్న జరిగిన ఒకసభలో పేర్కొన్నారు.

ఆమె సభలకు జనం విపరీతంగా వస్తున్నారు. ఆమె రాకకోసం రాత్రితెల్లవార్లూ వేచిఉండున్నారు.

పాకిస్తాన్‌ను ఆవరించిన అంధకారాన్ని తొలగించి వెలుగుతీసుకురావడం తమ లక్ష్యమని బెనజీర్ చెప్పారు.

సమగ్రతా పరిరక్షణకు ప్రభుత్వ దీక్ష

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

దేశ ఐక్యత, సమగ్రతల రక్షణకు ప్రభుత్వం గట్టి సంకల్పంతో ఉన్నదని దేశీయాంగశాఖ సహాయ మంత్రి శ్రీ జైసింగ్ బావర్ సూచించారు.

దేశీయాంగశాఖకు చెందిన బడ్జెట్ అంచనాలపై జరిగిన చర్చలో జోక్యం చేసుకుని శ్రీ మిర్ధా ఈ విషయం తెలిపారు.

మామూలు ఎన్నికలలో శాంతి భద్రతలను పక్కనపెట్టి దౌర్జన్య రాష్ట్ర ప్రభుత్వాలదే అయినప్పటికీ అక్కడక్కడ కొన్ని ప్రమాదకరమైన దోరణులు సంఘటనలు జరిగి దేశ సమగ్రతకు ఒక దేదిరింపుగా తయారయ్యాయని ఆయన చెప్పారు. ఇటువంటి ప్రమాదాలవల్ల దేశీయాంగశాఖ ఎప్పుడూ అప్రమత్తంగానే వుంటుందని ఆయన తెలిపారు.

జాతీయ ఐక్యత-సమగ్రతల రక్షణకు ఎటువంటి అవాంతరాలు కలుగకుండా చూడటానికి దానికి ఒక ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని ఉత్తర ప్రదేశ్‌కు చెందిన అధికారపక్ష సభ్యుడు శ్రీ జైసింగ్ బావర్ సూచించారు.

ఒక్క మత కల్లోలాలు సమయంలో మాత్రమే జాతీయ సమగ్రతా మండలి చురుగ్గా పనిచేయడం విచారకరమని ఆయన అంటూ, మత సామరస్యానికి అది నిరంతరం కృషి జేయాల్సిన అవసరముందని శ్రీ బావర్ వివరించారు.

జాతీయ సమగ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్న వాదనతో మంత్రి పూర్తిగా ఏకీభవిస్తూ పునర్వ్యవస్థీకరించబడిన జాతీయ సమగ్రతా మండలి ఇటీవల ప్రధాని అధ్యక్షతన సమావేశమై పంజాబ్ పరిస్థితి సవివరంగా చర్చించిన విషయాన్ని ఆయన సభకు గుర్తుచేశారు.

శ్రీ జగ్జీవన్‌రామ్ అధ్యక్షతన ఏర్పడిన ఈ శాశ్వత కమిటీకి రాజకీయ పార్టీలన్నీ సహకరించాలని శ్రీ మిర్ధా కోరారు.

ఏ భాషనూ బలవంతంగా రుద్దేది లేదు

భాషా సమస్యను ప్రస్తావించి ఏకీకృత భాషను ప్రజలమీద బలవంతంగా రుద్దే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు.

అమెరికా చర్యపై భారత ఎం.పి.ల ఆగ్రహం

(1వ పేజీ తరువాయి)

హాంతో ఖండించారు.

సభ్యుల విచారంలో పాలుపంచుకుంటూ స్పీకర్ శ్రీ బలరాం జాక్కర్ పార్లమెంటు నేడు మహావిపత్తు అంచున వున్నదని వ్యాఖ్యానించారు.

సభ సమావేశం కాగానే సి.పి.ఐ. సభ్యుడు శ్రీ ఇంద్రజిత్‌గుప్తా యీదాడిని గూర్చి ప్రస్తావించి ప్రకటనకాలికి అందిన పూర్తి వివరాలను సభకు తెలపాలని కోరారు రిట్లీలో ఆకస్మికదాడి సదర్భు జరిగినన్న సమయంలో ఏమంటంటే కవ్వింపులు లేకుండానే అమెరికా లిబియాపై దాడిచేసిందని శ్రీ గుప్తా అన్నారు.

ప్రొఫెసర్ మధుదండావతే మాట్లాడుతూ ఆమెరికా ఆక్రమణ చర్యకు ఆమోదముంటం తగదని దీనిలో కూడుకుపోయే అల్లుంది అని అన్నారు. స్పీకర్ దీనిపై వ్యాఖ్యానించాలని, యిప్పుడే ఒక గంట సమావేశమయిన వెంటనే స్పీకర్ సభను శాంతిని చేకూర్చగలరని శ్రీ దండావతే అన్నారు.

రీగన్‌కు వివిధ రాజకీయ పార్టీ ఎం.పి.ల డిమాండ్

లిబియాపై అమెరికా యుద్ధ విమానాల దాడికి నిరసన తెలియచేస్తూ వివిధ రాజకీయ పార్టీలకు చెందిన దాదాపు 30మంది పార్లమెంటు సభ్యులు నేడు భారత్‌లోని అమెరికా రాయబారికి ఒక మహజరును సమర్పించారు.

ఈ మహజరుపై కాంగ్రెసు(ఐ)తరుపు కమ్యూనిస్టుపార్టీలు బి.జె.పి. అకాలీదళ్ అస్సాం గణపరిషత్ సిక్కిం సంగ్రామ పరిషత్‌లకు చెందిన సభ్యులు సంతకాలు చేశారు.

సిద్రా కుంధిలోని లిబియా జలసరిహద్దులను అమెరికా విమానాలు ఉల్లంఘించాయని వీరు పేర్కొంటూ గత కొన్ని వారాలుగా పర్యవసన్నదళములు ఇప్పుడు చేసిన ఈ దురాక్రమణను తాము ఖండిస్తున్నామని వీరు ఆ మహజరులో పేర్కొన్నారు.

ఈ మహజరులోని అంశాలను అమెరికా అధ్యక్షుడు శ్రీ రీగన్‌కు తెలియచేయవలసిందిగా వీరంతా కోరుతూ, అమెరికా దురాక్రమణను వెంటనే ఆపివేసి లిబియా సార్వభౌమత్వాన్ని, హక్కులను గౌరవించాల్సిందిగా వీరు డిమాండ్ చేశారు.

భద్రతా మండలికి అలీన దేశాల వినతి

లిబియాపై అమెరికా బాంబులతో దాడి చేయడాన్ని వెంటనే ఖండించాలి. ఈ ఉత్తర ఆఫ్రికా దేశానికి సర్వ విధాలా సహాయం ఇస్తుండాలని అలీన దేశాల మంత్రులు బహుళరాజ్యసమితికి చెందిన భద్రతా మండలికి విజ్ఞప్తి చేశారు.

అలీన దేశాల మంత్రులు, ప్రశాస ప్రతినిధుల సమన్వయ బృందం నేడిక్కడ సమావేశమై రూపొందించిన ప్రకటనలో ఈ విజ్ఞప్తి చేయడం జరిగింది.

అమెరికా తన సైనిక కార్యకలాపాలను ఆపివేయాలని, కూడా ఈ సమావేశం డిమాండ్ చేసింది. అమెరికా చర్య లిబియా సార్వభౌమత్వాన్ని, సుస్థిరతా ప్రాంతంలో శాంతి, భద్రతలను ఉల్లంఘించడమేకాక అంతర్జాతీయ శాంతికి ముప్పు తెచ్చిపెట్టిందని ఈ సమావేశం విమర్శించింది.

అమెరికా దౌత్య కార్యాలయాలకు రక్షణ

బొంబాయి, ఏప్రిల్ 15

బొంబాయిలోని అమెరికా కాన్సులేట్ కార్యాలయానికి, అదేరాష్ట్రానికి చెందిన ఇతర కార్యాలయాలకు కల్పించే భద్రత తమ మరింత కట్టుదిట్టం చేశారు. లిబియాపై అమెరికాదాడి జరిపిన దృష్ట్యా అమెరికా చర్యను నిరసించేవారు ఆగ్రహావేశాలతో వీటిపై విరుచుకుపడవచ్చుననే అనుమానంతోనే ముంబయి భద్రతా సిబ్బంది వైస్‌ఛైర్మన్ శ్రీ ఎస్.కె.జైన్ తెలిపారు.

భారత పైమానిక దళం, నౌకాదళం, తీరభద్రతాదళం ఉమ్మడిగా ఈ గాలింపు కార్యక్రమాలు చేపట్టాయి. నౌకలు, పడవలు, హెలికాప్టర్లు, విమానాలను రంగంలోకి దింపినా ప్రయోజనం కనిపించలేదు.

■ తప్పిపోయిన ఆ విమానంలోని 8మంది అధికారులు సురక్షితంగా ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు.

ఆప్కో సిబ్బంది హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 15:

వేతనాలు సవరించాలన్న తమ కోర్కెలు తీరేవరకు నిరవధిక సమ్మెను కొనసాగిస్తామని ఆప్కో ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ ఎన్. యాదయ్య స్పష్టంచేశారు.

ఆప్కోలో పనిచేస్తున్న తొమ్మిది వర్గాల ఉద్యోగులకు వేతనాలు సవరించాలని కోరగా, ప్రభుత్వం నియమించిన వేతన నిర్ణాయక సంఘం ఉద్యోగులను విభజించిపాలించాలనేకుట్రతో 17వర్గాలను సృష్టించిందని, ఈసంఘం ఇచ్చిన నివేదికను ఆప్కోలోని 2100 ఉద్యోగులు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారని ఆయన చెప్పారు.

వేతన నిర్ణాయక సంఘం తన పరిధిని దాటి సిఫార్సులు చేసిందనీ, ఇది ఉద్యోగుల సర్వీసు నిబంధనలలో జోక్యం చేసుకోవడం తప్ప మరొకటికాదని శ్రీ యాదయ్య మంగళవారం పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆరోపించారు.

ఈ సంఘ నివేదికను ఉద్యోగులంతా పూర్తిగా తిరస్కరిస్తుంటే ఆప్కో యాజమాన్యం ఈ నివేదికను ఎకపక్షంగా ఆమోదించి ప్రభుత్వానికి సంపడం కొనసియమన్నారు.

వేతనాలు సవరించాలన్న డిమాండ్‌పై దేశ వ్యాప్తంగా ఈ నెల 4వ తేదీనుండి ఉద్యోగులు చేస్తున్న సమ్మెవల్ల ఆప్కో సంస్థకు రు. 3 కోట్లు అమ్ముకాలుపోయాయని ఆయన చెప్పారు.

కార్మికశాఖ డిప్యూటీ కమీషనర్ సమక్షంలో ఈ రోజు చర్చలు జరిగాయనీ, తిరిగి 17వ తేదీన సమావేశం ఏర్పాటైందని ఆయన చెప్పారు.

పత్రికా ప్రతినిధుల సమావేశానికి ఆప్కో ఉద్యోగుల సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ కె. మధుసూదన్, సంయుక్త కార్యాచరణ మండలి సభ్యుడు శ్రీ పి.ఎస్.పి. ఆదాయ్యలు కూడా హాజరయ్యారు.

విష్ణుపురిలో దోపిడీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 15

మల్కాజ్‌గిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని విష్ణుపురి కాలనీలో సోమవారం అర్ధరాత్రి దోపిడీ జరిగింది. కుటుంబంలోని వ్యక్తులపై దాడిచేసి దొంగలు 50తేల విలువచేసే సొత్తును దోచుకొని పోయారు.

ఒక అడ్వర్టయిజ్‌మెంట్ కంపెనీలో పనిచేసే శ్రీ వెంకటేశ్వరరావు ఇంటిలో ఈ దోపిడీ జరిగినట్లు జిల్లా పోలీసులు తెలిపారు.

ఇది ఇలావుండగా రాత్రి దాదాపై నిద్ర పోయేందుకని తలుపులన్నీ మూసివేశామనీ, అయితే వాటిని పగులగొట్టి దొంగలు లోపల ప్రవేశించి అల్మారాలూ, ఇతర వస్తువులను దోచుకొని గోడదూకి పారిపోయారని ఇంటి యజమాని శ్రీ వెంకటేశ్వరరావు తెలిపారు. అకస్మాత్తుగా తాను క్రిందకు దిగి చూసేసరికి ఒక దొంగ మరికొన్ని తస్తువులను దోచుకొంటున్నాడనీ, తాను కేకలు వేసే సరికితన భార్య, కొడుకుకిందకుదిగివచ్చారని వాంతో పైఅవున్న నలుగురు దొంగలు లోపలకు రాళ్ళు విసరటంతో తనకు, తన కుమారుడికి దెబ్బలు తగిలాయని ఆయన తెలిపారు.

ఇంటో వస్తువులను దోచుకుంటున్న దొంగ తన భార్య మెడలోని మంగళసూత్రాన్ని లాక్కొనే ప్రయత్నం చేయగా ఆమె ప్రతిఘటించిందనీ, దాంతో ఆమెకు తనభార్యముఖంపై కొట్టడం వల్ల గాయాలయినాయని శ్రీ రావు తెలిపారు.

రు. 24250 విలువచేసే అయిదు రిస్ట్ వాచీలు, ఒక టూఇన్‌వన్‌మన్నయి గ్రాములు బంగారం మొదలయిన వస్తువులను, 15తేల నగదును వాడు దోచుకుని పోయారనీ, దొంగలో తన భార్య ప్రతిఘటించిన కారణంగా మంగళసూత్రం మాత్రం ఇంటిలోనే జారిపోయిందనిఆయన పేర్కొన్నారు.

తమాయిగూడ, మల్కాజ్‌గిరి పోలీసులు వెంటనేవచ్చి దొంగలకోసం గాలింపునప్పటికి పరిశీలకలేకపోయింది. అయితే పోలీసు జాగిలాలు ఇద్దరు పాత శేడిల ఇళ్ళవైపు వెళ్ళటంతో పోలీసులు వారి యిద్దరినీ అరెస్టుచేసి ప్రశ్నిస్తున్నారు.

మా దాడి లిబియా మీదే

వాషింగ్టన్, ఏప్రిల్ 15

లిబియాపై దాడికి అమెరికా విమానాలు బయలుదేరి వెళ్లిన తర్వాత అమెరికాలోని సోవియట్ రాయబార కార్యాలయానికి ఈ విషయాన్ని తెలిపినట్లు అమెరికా విదేశాంగ మంత్రి జార్జిషుల్జ్ వేలెత్తుకుడ చెప్పారు.

ఈ దాడి లిబియామీద మాత్రమేనని, సోవియట్ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉద్దేశించినదికాదని ఆయన స్పష్టంచేశారు.

మాయమైన విమానంజాడ ఇంకా దొరకలేదట!

రాజ్‌కోట్, ఏప్రిల్ 15

గగనతలంలో అకస్మాత్తుగా మాయమైపోయిన భారత వైమానికదళ విమానాన్ని కనుగొనడానికి గత వారంరోజులుగా ముమ్మరంగా గాలింపు కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ఇప్పటివరకు దాని ఆచూకీ దొరకలేదని సైనికదళ చైఫ్‌ఏయిర్‌మార్షల్ శ్రీ ఏ.సి.కె.నైర్ తెలిపారు.

భారత వైమానిక దళం, నౌకాదళం, తీరభద్రతాదళం ఉమ్మడిగా ఈ గాలింపు కార్యక్రమాలు చేపట్టాయి. నౌకలు, పడవలు, హెలికాప్టర్లు, విమానాలను రంగంలోకి దింపినా ప్రయోజనం కనింపకపోయింది.

బాంగ్లా సరిహద్దున కరకట్ట పని తిరిగి ప్రారంభం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

ఒకవంక ఉద్రిక్తత పెరుగుతున్నప్పటికీ భారత సరిహద్దు భద్రతా దళం వారు మహానంది తరకట్ట నిర్మాణాన్ని తిరిగి ప్రారంభించారు.

మహానంది కరకట్ట ప్రాంతం విదాకాస్పదం కావడం వలన బంగ్లా దేశ్ సైఫర్స్, భారత సరిహద్దు భద్రతా దళాలకు మధ్య అదివారం నాడు పెద్దఎత్తున కాల్పులు జరిగాయి.

దక్షిణ త్రిపురలోని సరిహద్దు పట్టణ సైఫర్ బెలోని యాలో యీ ఉద్రిక్తత యింకా కొనసాగుతోంది.

విద్యుచ్ఛక్తి దొంగతనం: శిక్షార్హమైన నేరంగా గుర్తిస్తూ బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

విద్యుచ్ఛక్తి ప్రసారంలో నష్టాలు శిక్షార్హమయిన స్వయంగా గుర్తించబడిన నేరంగా పరిగణించే బిల్లును ప్రస్తుత సమావేశంలో ప్రవేశ పెట్టదలచినట్లు ఇంధనశాఖామంత్రి శ్రీ వసంతసాఠేగారు సభలో తెలిపారు.

శ్రీ కురియన్ ప్రశ్నకు సమాధానమిస్తూ విద్యుచ్ఛక్తి ప్రసారనష్టం దొంగతనం వంటిదేనని కనుకనే శిక్షించడం అవసరమని సూచించారు. ఇలాంటి నష్టాలు మనదేశంలో చాలా అధికమనీ, సంపన్న దేశాలలో ఇది 10 శాతం వుండగా ఇక్కడ 21 శాతం వరకు వుందోందని చెప్పారు.

పారిశ్రామిక, వ్యవసాయిక, గృహ వసర రంగాలలో ఇంధనాన్ని పొదుపు చేయడానికి ప్రభుత్వం ఇదివరకే పెక్కు చర్యలు తైకొన్నదని శ్రీ సాఠే స్పష్టం చేశారు. పారిశ్రామిక రంగంలో ఇంధనం వినియోగానికి ప్రమాణాలు నిర్ణయించే విధానం ప్రారంభమయిందని పరిశ్రమలలో ఇంధనం వాడకాన్ని పర్యవేక్షించడమే ఈ విధానం లక్ష్యమని వివరించారు.

కెపాసిటర్ల అమర్చు బొగ్గు వనరుల పరిరక్షణకు వతకాలు ప్రవేశపెట్టడం, ఇంధనపు తమురు వాడకంపై పలహారూపంలో నేవలు మున్నగునవి ఇతర చర్యలుగా పేర్కొన్నారు. అంచెల వారీగా వాడకం ఈ విధంగా తగ్గించవచ్చన్నారు.

వ్యవసాయ రంగంలో సరిగా పని చేయని పంపుసెట్ల లోపాలు సరిదిద్దడం జరుగుతోందన్నారు. పొగమూరని పొయ్యిలు గురించిన జాతీయ కార్యక్రమం అమలు జరుగుతోందని, కొయ్య వాడకం పొగవ్యాప్తి, దాకీరీ బాగా తగ్గేట్లు చూడడం దీని లక్ష్యమని చెప్పారు.

రాష్ట్రంలో పోలీస్ గృహాల నిర్మాణానికి యూనిట్ ట్రస్టుచేరు 5 కోట్ల రుణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 15:

రాష్ట్రంలో పోలీసులకు గృహాలను నిర్మించేందుకు యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా 5కోట్ల రూపాయల రుణాన్ని మంజూరు చేసింది. ఇందులో మొదటి విడతగా రెండున్నర కోట్ల రూపాయల చెక్కును యూనిట్ ట్రస్టు జనరల్ మేనేజర్ శ్రీ కె.ఎన్. అళ్ళారమణి రాష్ట్ర హోంమంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావుకు నేడు అందజేశారు.

శ్రీ రమణి విలేకరులకు ఈవిషయం వెల్లడించారు. పరిశ్రమలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థకు ఊడా 7 కోట్ల 50 లక్షల రూపాయల ఋణం ఇచ్చామని, ట్రస్టు త్వరలో హైదరాబాద్‌లో ప్రారంభిస్తున్నామని ఆయన చెప్పారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ రంగాలకు చెందిన వివిధ కార్పొరేషన్లకు గృహ నిర్మాణ సహాయ కార్పొరేషన్లకు యూనిట్ ట్రస్టు ఇప్పటివరకు 700 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. ఇందులో 107 కోట్ల రూపాయలు గృహ నిర్మాణ రంగానికి ఇచ్చారని తెలిపారు. ట్రస్టు కార్యక్రమాల గురించి వివరిస్తూ గతంలోలై నుంచి ఈ సంవత్సరం మార్చి వరకు 9 నెలలకాలంలో 710 కోట్ల రూపాయలమ యూనిట్లు అమ్మకం ద్వారా సమీకరించామని గత సంవత్సరం ఈ కాలంలో 560 కోట్ల రూపాయలు మాత్రమే సేకరించినట్లు వివరించారు.

ఈ నెలలో సంస్థ కొత్తగా పిల్లల కోసం గిఫ్ట్ గ్రోత్‌బాండ్ అనే పథకాన్ని, నెలవారీ ఆదాయం యూనిట్ పథకాన్ని ప్రవేశపెట్టిందని ఆయన తెలిపారు. పిల్లల భవిష్యత్తుకు పొదుపు చేయడానికి ఇదొక మంచి పథకమని ఆయన అన్నారు.

"దళితులకు వ్యతిరేకి రామారావు"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 15:

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు పేదలకు, దళితులకు వ్యతిరేకి అని ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ ఆరోపించింది.

దళిత మహాసభ అధ్యక్షులు శ్రీ బొజ్జా తారకం, ప్రధాన కార్యదర్శి శ్రీ కత్తి నరసింహారావు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ, పెట్టుబడిదారీ విధానాలకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించిన మొత్తంలో సమాన మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం ఇస్తుందనీ, గత ఏడాది బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకోసం రు. 50 లక్షలు కేటాయించి, ఈ ఏడాది కేవలం లక్షరూపాయలు మాత్రమే కేటాయించిందని తెలిపారు.

ఈలక్షరూపాయలనుకూడా గుర్తించడుగుడు పెట్టి వారికి వారిని విముక్తిచేసి వారికి పునరావాసం కల్పించడానికి సరిపోతాయని వారు చెప్పారు, ఈ పద్దుకు రాష్ట్ర ప్రభుత్వం తగ్గించడంవల్ల కేంద్రం నుండి వచ్చే డబ్బు కూడా తగ్గిపోతుందన్నారు.

1983 నుండి రాష్ట్రంలో షెడ్యూల్డు కులాలకు చెందిన అయిదుగురు పోలీసు సూపరింటెండెంట్లు ఉండగా శ్రీ రామారావు హరిజనులను ప్రధాన పదవులలో నుండి తొలగించారని ఇప్పుడు ఒక్కరే కలెక్టర్ ఒక ఎస్.పి. ఈ కులాలకు చెందిన వారు ఉన్నారని వారు తెలిపారు. ఇంగ్లీషు మీడియంలో చదివే హరిజన విద్యార్థులకు ముఖ్యమంత్రి స్కాలర్‌షిప్‌లను రద్దుచేశారని వారు చెబుతూ ఈ చర్యలన్నీ ముఖ్యమంత్రి పేదవర్గాలకు వ్యతిరేకి అని వారు ఆరోపించారు.

కులవిద్విషాలు రద్దుచేస్తామని ముఖ్యమంత్రి చెప్పడం హాస్యాస్పదమని వారు అంటూ, ఆయన రాజకీయ సాధనం కులపాతిపదికపైనే నిర్మింపబడిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి తన కులం వారినే ముఖ్యమైన పదవులలో నియమిస్తున్నారనీ, మండల వ్యవస్థలోగూడా కులం ప్రాధాన్యత పెరిగిపోతోందని వారు అన్నారు.

భూస్వాముల అత్యాచారాల నుండి, దోపిడీ నుండి దళిత మహిళలను రక్షించి వారి ఆర్థిక ప్రమాణాలను పెరుగు పరచేందుకు వారికి శిక్షణ ఇచ్చి కుటీర పరిశ్రమలను స్థాపించేందుకు ప్రభుత్వం తర్కుదు తీసుకోవాలని దళిత మహాసభ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

రాష్ట్రంలో ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో దళిత వర్గాల మహిళలను ఉన్నవవనదులనుండి మందిపీడ తెచ్చుకొనేందుకు అగ్రకులస్థులు అత్యంతరం చెబుతున్నారని వారు ఆరోపిస్తూ, ప్రస్తుత పరిస్థితి వనకాలు ప్రవేశపెట్టడం, ఇందనపు తమురు వాడకంపై పలహారూపంలో నేవలు మున్నగునవి ఇతర తర్కులుగా పేర్కొన్నారు. అంచెల వారీగా వాడకం ఈ విధంగా తగ్గించవచ్చన్నారు.

వ్యవసాయ రంగంలో సరిగా పని చేయని పంపుసెట్ల లోపాలు సరిదిద్దడం జరుగుతోందన్నారు. పొగమూరని పొయ్యిలు గురించిన జాతీయ కార్యక్రమం అమలు జరుగుతోందని, కొయ్య వాడకం పొగవ్యాప్తి, దాకీరీ బాగా తగ్గేట్లు చూడడం దీని లక్ష్యమని చెప్పారు.

లిబియాలో భారత్ ఉద్యోగుల క్షేమం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

లిబియాపై అమెరికా దాడిచేయటం అదేశ ప్రాంతీయ సమగ్ర సార్వభౌమాధికారాలపై దురాక్రమణ చేయటమేనని భారత్ ఖండించింది. ఈదాడిని అక్రమ చర్య గా పేర్కొంటూ అలీనోద్యమ దేశాలు తీవ్రంగా ఖండించటానికి భారత్ కృషి చేసింది. అలీనోద్యమ సదస్సు లిబియాకు పూర్తి మద్దతును ప్రకటించింది లోకసభలో ప్రధాని, అలీనోద్యమ నేత శ్రీ రాజీవ్ విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ భగత్ విడివిడిగా ప్రకటనలు చేస్తూ యిప్పటికే ఉద్రిక్తంగా వున్న పరిస్థితిని మరింత దిగజార్చవద్దని అమెరికాను కోరారు. తదితరులను సంయమనం పాటించాలని వ్యవహరించవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు.

అమెరికా చర్య అంతర్జాతీయ న్యాయ సూత్రాలను పూర్తిగా అవమానించిందని శ్రీ భగత్ అన్నారు. ఈ దాడివల్ల ఆ ప్రాంత భద్రత, అంతర్జాతీయ శాంతి సుస్థిరతలు దెబ్బతినగలవని ఆయన చెప్పారు.

ఈ దాడి కారణంగా లిబియాలోని భారతీయులెవరికీ ప్రాణ నష్టం సంభవించలేదనీ, భారత దౌత్యోద్యోగులు క్షేమంగానే వున్నారనీ శ్రీ భగత్ తెలిపారు.

ట్రిపోలీలోని భారత రాయబారి పంపిన సమాచారం ప్రకారం అమెరికా విమానాలు ఒకేసారి రెండు నగరాలపై దాడి చేశాయని, కల్నల్ గడాఫీ భవనంపై దాడి జరిగిందని తెలుస్తున్నట్లు శ్రీ భగత్ వెల్లడించారు. రెండు విమానాలు బాహక నౌకలు. 6 యుద్ధ నౌకలు, రెండు అణు జలంతర్గాములు లిబియాపై ప్రయోగించారని తెలిసింది.

ఫ్రాన్స్, స్పెయిన్‌ల మీదుగా ప్రయాణానికి అనుమతి లభించకపోవటంవలన బ్రిటన్‌లోని అమెరికా విమానాలు పశ్చిమం మీదుగా వచ్చాయి. మూడు అమెరికా విమానాలను లిబియా కూల్చివేసిందని శ్రీ భగత్ వెల్లడించారు.

గత మూడు నెలలుగా భారత్ తర్వాత సమస్యను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా పెడచెవిన పెట్టారని శ్రీ భగత్ పేర్కొన్నారు. భద్రతామండలి శాశ్వత సభ్యదేశమైన అమెరికా అంతర్జాతీయ శాంతికి భంగం కల్గించటం గర్హనీయమని శ్రీ భగత్ అన్నారు.

అదివారం సాయంత్రం విమలా జిన్నింగ్ ఇండస్ట్రీస్‌లో అగ్నిప్రమాదం జరిగింది. సుమారు ఆరువేల లక్షల రూపాయల విలువచేసే ప్రత్తిబేళ్లు దగ్ధం సమయ్యాయని అగ్ని మాపక శాఖ ఉద్యోగిఒకరు చెప్పారు.

ప్రమాదానికిగల కారణాలను జ్ఞ. న్నామన్నారు. ప్రమాదం [illegible] ఫాక్టరీ వాల్‌మేనేజ [illegible] వర్కర్క మంచి పెరుగుతున్న [illegible] రైలు ఇంజనులో నుంచి వచ్చిన నిప్పు రవ్వవలన అగ్నిప్రమాదం జరిగిందని చెప్పారు. (ఇ)

దేశీయాంగ మంత్రిగా అర్జున్‌సింగ్?

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

కేంద్ర మంత్రివర్గంలో మార్పులు జరగవచ్చునని మళ్ళీ ఇక్కడ ఊహాగానాలు ప్రారంభమయ్యాయి ముఖ్యంగా ఆర్థికమంత్రి శ్రీ విశ్వనాథ ప్రతాప్‌సింగ్ అంతరంగిక భద్రతాశాఖ మంత్రి శ్రీ అర్జున్‌సింగ్‌కు సంబంధించి ఈ ఊహాగానాలు విపిస్తున్నాయి.

కాంగ్రెస్ (ఐ) పార్టీలో కూడా మార్పులు జరగుతాయనుకుంటున్నారు.

మానవ వనరుల అభివృద్ధిశాఖ, దేశీయ వ్యవహారాలశాఖలనుంచి రెండు ముఖ్యమైన శాఖలను నిర్వహిస్తున్న శ్రీ పి. వి. నరసింహారావు పేద కూడా ఈ ఊహాగానాలలో వినబడుతున్నది.

కాంగ్రెస్ (ఐ) ఉపాధ్యక్షుడు శ్రీ అర్జున్‌సింగ్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవచ్చునని తెలుస్తున్నది. ఆయనకు దేశీయాంగశాఖను అప్పగించవచ్చును. పంజాబు చరిత్రలో గడ్డు సమయంలో ఆయన పంజాబు గవర్నరుగా పనిచేశారు. ఆ పదవిని ఆయన సమర్థవంతంగా నిర్వహించారని. అందువల్ల ఆయనకు దేశీయాంగశాఖను అప్పగించడం సముచితంగా ఉంటుందని పరిశీలకులు భావిస్తున్నారు.

అధికారులపై దేశం కార్యకర్తల పెత్తనం: కాంగ్రెస్ విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 15

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అధికారులకు ఆదారంగా అధికారులతో ప్రమేయాన్ని, బదిలీలు, నియామకాలు జరుగుతాయని ముఖ్యమంత్రి ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు చేసిన ప్రకటనలు ప్రజాస్వామ్యంలోనే ప్రమాదకర ధోరణి అని, ఇందువల్ల తీవ్ర పరిణామాలు సంభవించగలవని, కాంగ్రెస్ (ఐ) నాయకుడు, మాజీ మంత్రి శ్రీ కె. రోశయ్య యిబాళ ఉదయం ఇక్కడ హెచ్చరించారు.

ప్రభుత్వ యంత్రాంగంపై అన్ని స్థాయిల్లో పార్టీ పట్టును బిగించడంకోసం గండిపేటలోను, జిల్లాల్లోను పెద్దఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నాయని శ్రీ రోశయ్య విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ చెప్పారు. ఇటీవల గండిపేటలో జరిగిన ఒక సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ రామారావు చేసిన ప్రసంగాలు తీవ్ర పరిణామాలకు దారితీసేట్లుగా వున్నాయని శ్రీ రోశయ్య చెప్పారు.

ముఖ్యమంత్రి, ఇతర తె. దే. నాయకులు తమ పార్టీ కార్యకర్తలనుద్దేశించి చేసిన ప్రసంగాల్లో, మండల స్థాయిలుమంది జిల్లా అధికారులు, రాష్ట్ర అధికారులు కార్యకర్తల కోర్కెలను ఎంతవరకు ఆమోదించి పనులు చేస్తున్నదీ, ఆయా అధికారుల ప్రవర్తన గురించి నివేదికలు పంపవలసిందిగా కోరారని దీనివల్ల ప్రభుత్వ యంత్రాంగాన్ని పార్టీసప్పిటలో పెట్టుకోవాలనే దోరణి వ్యక్తమవుతోందని శ్రీ రోశయ్య అన్నారు.

ఇప్పటికప్పుడే కింది స్థాయిలో మండల కార్యాలయాలు, పోలీసుస్టేషన్లను, తె.దే. పార్టీ కార్యాలయాలుగా మార్చివేసి, అక్కడనుంచే పార్టీ కార్యకలాపాలు సాగిస్తున్నారని శ్రీరోశయ్య అరోపించారు. ప్రభుత్వోద్యోగులు పార్టీ బందీలుగా వుండాలని కోరితే ఎవరూ హర్షించరని ఆయన హెచ్చరించారు.

"మా పార్టీ శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యుల మాటలను మన్నించండి అంటూ ముఖ్యమంత్రి కలెక్టర్లకు అదేశాలు పంపగా వారు

గొంతెండిపోతున్న గుత్తి సమితి ప్రజలు

గుత్తి, ఏప్రిల్ 15

వర్షాభావానికి రోడు ఎండలు తోడవటంతో గుత్తి సమితిలోని మండలాల ప్రజలు నీటి కోసం తపిస్తున్నారు.

గత సంవత్సరం సెప్టెంబరు నాటికే వానలు వెనుక బడటం వలన సమితిలోని చెరువులు, కుంటలు, వాగులు, వంకలు అన్నీ కళ్ళిపోయాయి. ప్రజలకు, పశువులకు త్రాగటానికి కూడా నీరుదొరకటం లేదు.

1.80 లక్షల జనాభా వున్న గుత్తి సమితిలో 560 బోరింగులు వేయగా వాటిలో 80 పూర్తిగా పాడయిపోయాయి 60 పాక్షికంగా పనిచేయటంలేదు. మిగిలిన 420 బోర్లు ప్రజలకు తగినంత నీటిని సరఫరాచేయలేక పోతున్నాయి. 535 బావులువున్నా గత ఆయిదేళ్ళుగా వర్షాలు లేక పోవటంతో నీరింకి పోయింది. కొన్ని చోట్ల 200 నుండి 300 అడుగుల వరకు బోర్లు దించినా ఫలితం లేక పోయింది.

గుత్తి పట్టణ జనాభా 20వేలు. నీరికి రోజుకు 1.50 లక్షల గాలన్ల నీరు కావాలి. ప్రస్తుతం లక్ష గాలన్లు మాత్రమే సరఫరా అవుతోంది. కోటలోని బావులో కూడా నీరు లేకుండా పోయింది. కోటలోనికి నీరు సరఫరా చేయటానికి పంచాయతీ నిర్మించిన టాంక్‌కు నీరు ఎక్కటం లేదు.

సాధారణంగా పట్టణంలో నీటి ఇబ్బంది వచ్చినా గుత్తి రైల్వేస్టేషన్‌కు నీటి ఎద్దడి వుండేది కాదు. కాని యీసారి యీ ప్రాంతానికి కూడా బాధ తప్పలేదు. ఈ ప్రాంతంలో జనాభా 15 వేలు. 34 బోర్లున్నా వాటిలో 29 పనిచేస్తున్నాయి. వాటిలో కూడా ఉప్పునీరే వస్తోంది.

రక్షితమంచినీటి పథకం మంజూరైనా యిరం వరకూ పని పూర్తి కాలేదు. కడ 8 లక్షలకు అందనాలు పెంచగా దక్షిణ 5.8 లక్షలకు మాత్రమే మంజూరైనాయి. ఇంతవరకు రెండు బోర్లు. రెండు పంపు గదులు ఏర్పాటయ్యాయి. ఓవర్‌హెడ్ టాంక్ నిర్మాణంలోవుంది.

పట్నవల్లిలో లక్షరూపాయల అంచనాలతో మంజూరైన రక్షిత మంచినీటి పథకం గ్రామస్థుల కలతల వల్ల నిలిచి పోయింది. అసుంపల్లి గ్రామంలోకూడా అలాగే ఆగి పోయింది. అమీన్‌పల్లి గ్రామస్థులు నీటికోసం 2 కి.మీ. దూరం వెళ్ళవలసి వస్తోంది. చిత్రచేడులో రక్షిత మంచి నీటిపథకం మంజూరైనా బిడులు లేక ఆగిపోయింది.

గుంతకల్లు మరీ మోరం

గుంతకల్లు జనాభా 1.25 లక్షలు. నీరికి రోజుకు 35 లక్షలగాలన్ల నీరు కావాలి. అయితే 5 లక్షల గాలన్లు మాత్రమే లభిస్తున్నాయి. 160 బోర్లలో 130 పని చేస్తున్నాయి. వల్లిక్ కొండ యిలు 2000 వున్నాయి.

పట్టణంలోని నీటి సరఫరాకు ఆధారమైన రెండూ బావులుఎండి పోయాయి. సమగ్ర నీటి సరఫరా పథకం యింకా పునాదులలోనేవుంది. మధ్యతరగతి వాడు డబ్బునీరు డు. 10లకు కొంటున్నాడు. పేదవాడు దూరప్రాంతాలనుండి నీరు తెచ్చుకుంటున్నాడు. హోటళ్ళలో కనీసం టీ త్రాగనిదే నిద్ర యివ్వటంలేదు.

పెన్నా పరీవాహక ప్రాంత గ్రామాలు వంకరాజుకాల్వ. పాళ్యం, కంచర్ల గుర్లి, అప్పాజి పేట, ఏటూరు తదితర గ్రామాలలో మంచినీటి కోసం పిల్టర్ పాయింట్ బావులు నెలకొల్పాలని కోరినా ప్రభుత్వం పట్టించుకోవటం లేదు.

ఉడుపల్లి గ్రామంలోని బోరింగులు మండి ఉప్పునీరు వస్తోంది. దిగుడు బావి నీరు త్రాగితే వ్యాధులు సోకుతున్నాయి. అమీన్‌పల్లి, నరూర్ గ్రామాల బావులలో ఫ్లోరిన్ శాతం అధికం. బోర్లు వేసినా నీరు పడలేదు.

అరేళ్ళలో అన్ని గ్రామాలకు మంచి నీటి సౌకర్యం కల్పిస్తామని చేసిన వాగ్దానం ఎన్నికల వాగ్దానంగా మిగిలి పోతోందని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రతి వేసవిలోనూ కొన్ని బోర్లు వేయటమే కాని, శాశ్వత ప్రాతిపదికపై మంచినీటి ఎద్దడి నివారణకు కృషి జరగటంలేదని వాడు అంటున్నాడు. నీటి కోసం వలస పోవలసిన స్థితి దాపురించిందని వాడు వాపోతున్నాడు. తగిన సౌకర్యాలు కల్పించాలని వాడు కోరాడు. (కం)

కర్నాటకలో చిత్రదుర్గ జిల్లాకు చెందిన చల్లకెరె గ్రామంలో ఏప్రిల్ 12 న ప్రధాని శ్రీ రాజీవ్ గాంధి, శ్రీమతి సోనియాగాంధి మంచినీటి సరఫరా పథకానికి ప్రారంభోత్సవం జరుపుతున్న దృశ్యం.

నెహ్రూ అవార్డు గ్రహీత డా॥ సరోజిని

హైదరాబాదు, ఏప్రిల్ 15

పోస్టు గ్రాడ్యుయేట్ స్థాయిలో ఆదివిక వ్యవసాయ వర్ధతులపై పరిశోధన జరిపిన డా॥ శ్రీమతి సరోజిని కి 1983 సంవత్సరపు జవహర్‌లాల్ నెహ్రూఅవార్డు లభించింది.

శ్రీమతి సరోజికి రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన హోమ్‌సైన్స్ కళాశాలలో డా. బిస్టెమ్మరావు పర్యవేక్షణలో ఈ పరిశోధన జరిపారు.

ఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డుకింద ఆమెకు అయిదు వేల రూపాయలనగదు, బంగారు పతకం, ప్రశస్తిపత్రం అందించారు.

బళ్ళారి బస్టాండ్ దుస్థితి

బళ్ళారి, ఏప్రిల్ 15

స్థానిక రాయల్ బస్టాండు దగ్గర వున్న మరుగుదొడ్లలో లాడ్జి ప్రక్కన అనేకమంది మల మూత్ర విసర్జన చేయడంవల్ల దుర్వాసన కొట్టడమేకాక, ఈగలు దోమలు ఎగబడుతున్నాయి. ప్రక్కన హోటళ్ళు, ప్రాంతిషావులు, పళ్ళఅంగడులు, పానీయ షాపులలో జనం కిక్కిరిసి వుంటారు, ఈ అపరిశుభ్ర వాతావరణంలో ప్రయాణీకులు రోగాలకు గురయ్యే ప్రమాదం వుంది. బళ్ళారి జిల్లాలో కలరా సూచనలు వున్నట్లు అధికారులు ప్రకటించారు. పట్టణ పారిశుభ్రతకోసం అధికారులు శ్రద్ధ వహించాలని పౌర్వజనులు కోరారు.

నాటక ప్రదర్శన

బళ్ళారి జనతాబాబు ఉద్యోగుల సంఘం రాతన కళా మందిరంలో "సరకలో సరప్రాణి" కన్నడ భాషనాటకం ప్రదర్శించారు. జిల్లా జనాభాధికారి శ్రీ ఎస్. ఆర్. శ్రీనివాస అయ్యంగార్ అధ్యక్షత వహించారు.

మేము దిగజారడానికి ప్రభుత్వమే కారణం

పార్శ్వజనుల దృష్టిలో విలాస ప్రియులుగా, నీతిహీనులుగా తాము చిత్రీకరించబడడానికి కారణం ప్రభుత్వమేనని జిల్లా లెక్కాధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీ బూసా హనుమంతప్ప అన్నాడు. మంత్రులు, అధికారులు వస్తే, వారికి సంబంధించిన బడ్జలన్నీ తామే భరించాలని, తాలూకా, జిల్లా కేంద్రాలకు తమ స్వంత బడ్జుతో వెళ్ళిరావలసి వుంటుందనీ, యితర ఉద్యోగులలాగా తమకు ప్రవాసభత్యం ప్రభుత్వం మంజూరు చేయదని, ఈ పరిస్థితులలో తాము నైతికంగా దిగిజారడం జరిగిందని యిరముందైన. ప్రభుత్వం తమ స్థితిగతులను పెంచాలని అన్నాడు.

యువజనతా కార్యవర్గం

బళ్ళారి తాలూకా యువ జనతా సూతన కార్యవర్గం — అధ్యక్షుడు హెచ్. ఎం. మార్కండేయ, ఉపాధ్యక్షుడు జి. హనుమంతప్ప, ప్రధాన కార్యదర్శి హెచ్. అబ్దుల్లా పలీం, తిమ్మప్ప, సంయుక్త కార్యదర్శులు జి. నీలకంఠయ్య, సాయినాథ్, కోశాధికారులు హుసేన్ సాహెబ్, ఉమాపతిగౌడ్. (కం)

వి. హి. పరిషత్ ప్రధాన కార్యదర్శి మృతికి సంతాపం

హైదరాబాద్, ఏప్రిల్ 15

విశ్వహిందూ పరిషత్ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి హఠాన్మరణం చెందిన శ్రీ హర్‌మోహన్‌లాల్జీ సంతాప సభ ఇక్కడ కోఠిలోని పరిషత్ భవనంలో శ్రీ డి. నారాయణరెడ్డి అధ్యక్షతను జరిగింది. సర్వశ్రీ డా. బి. వి. నారాయణ, జి. పుల్లారెడ్డి, వై. రాఘవులు, బి. లింగమూర్తి, కె. బి. సోమయాజులు స్వీయ లాల్జా వ్యక్తిత్వం, పరిషత్‌కు చేసిన సేవ గురించి ప్రస్తావించారు. ప్రసంగాల అనంతరం సంతాప తీర్మానం చేసి శ్రీ లాల్జీ కుటుంబ సభ్యులకు తెలియజేశారు.

కాంగ్రెస్ పట్ల ప్రజాభిమానం

జనగామ, ఏప్రిల్ 15:

జనగామ, చేర్యాల మండలాలలో కాంగ్రెస్ పక్షత్వ కార్యక్రమం చురుకుగా సాగుతోందని వరంగల్ జిల్లా ఆ పార్టీ కోశాధికారి శ్రీ పొన్నాల లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ మాధర్ల జగన్నాథం చెప్పారు.

వీరిద్దరి వివరణ ప్రకారం జనగామ, చేర్యాల మండలాలలో యిప్పటి వరకు 25 వేల మంది కాంగ్రెస్, పక్షత్వం స్వీకరించారు. పక్షత్వ ఫారాల కోసం అనేక గ్రామాలనుంచి విజ్ఞప్తులు అందుతున్నాయి. ఈ నెలాఖరులోగా మరో 15 వేల మంది కాంగ్రెస్‌లో చేరే అవకాశం వుంది.

వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీ మాధర్ల జగన్నాథం, శ్రీ పొన్నాల లక్ష్మయ్యలు ఈ మధ్య కాంగ్రెస్ పక్షత్వ కార్యక్రమం పరిశీలనకు వివిధ గ్రామాలు పర్యటించారు. నిత్యావసర వస్తువులు సరిగా అందడంలేదని అనేక గ్రామాలలో ప్రజలు వారికి ఫిర్యాదు చేశారు. మంచినీరు, పశువుల మేత దొరకడంలేదని, వ్యవసాయ కూలీలకు పనులు లేవని ప్రజలు వివరించారు. ప్రజా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తేగలమని ఈ యిద్దరు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. (కం)

సాంకేతిక పరీక్షలు

హైదరాబాదు, ఏప్రిల్ 15

రాష్ట్రంలోని అన్ని సాంకేతిక పరీక్షలు మే నెల 2వతేదీ నుండి లోగడ తెలియజేసిన కేంద్రాలలో జరగుతాయని సాంకేతిక విద్యా శిక్షణ బోర్డు కార్యదర్శి తెలియజేశారు.

ట్రైప్‌రైటింగ్ షార్ట్‌హాండు పరీక్షలు

హైదరాబాద్, ఏప్రిల్ 15:

ప్రభుత్వ సాంకేతిక విద్యా శిక్షణ బోర్డువారు ఈ కింది పరీక్షలు మే, జూన్ నెలల్లో నిర్వహిస్తున్నట్లు బోర్డు కార్యదర్శి ప్రకటించారు. పరీక్ష కేంద్రాలు ఈ వరకే తెలియజేయడం అయింది.

టైపురైటింగ్ లోయర్ (తెలుగు, ఇంగ్లీషు)మే 2 నుండి 5వరకు, హైయర్ మే 7 నుండి 8వరకు షార్టుహాండు హైయర్ (ఇంగ్లీషు) 9, 10తేదీలు. లోయర్ 12వ తేదీ తెలుగు (హైయర్, లోయర్ హైస్పీడ్) 13వతేదీ, ఇంగ్లీషు (హైస్పీడ్, 150, 180, 200 15వతేదీ. టైపింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రవేశపరీక్ష మే 16, 17

సర్టిఫికేట్ పరీక్ష—18వతేదీ. అగ్రికల్చర్ (లోయర్, హైయర్)—19వతేదీ. అకౌంటెన్సీ (లోయర్, హైయర్) —20. కమర్షియల్ ప్రాక్టిస్ (లోయర్, హైయర్) —21. బాంకింగ్—22. కమర్షియల్ జాగ్రఫీ—23. డ్రాయింగ్ గ్రేడ్ — 1 లోయర్— 24 నుండి 27. హాండ్లూమ్ వీవింగ్ (లో—హై)—28. సింగిల్ ఇంజనీరింగ్ సబ్జక్ట్స్ 29 నుండి జూన్ 8 వరకు. ప్రింటింగ్‌గ్రూప్ సబ్జక్టులు 11 నుండి 13 వరకు. సామర్థ్య పరీక్ష—16.

ఖైదీల సంస్కరణ

హైదరాబాద్, ఏప్రిల్ 15

సమాజానికి ప్రయోజనకరం, ఆమోదయోగ్యం అయ్యే విధంగా ఖైదీలలో పరివర్తన తీసుకొని రావటానికి ప్రయత్నాలు జరుగాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టుప్రధాన న్యాయమూర్తి శ్రీ కె. భాస్కరన్ అన్నారు.

కారాగార నిర్వహణపై రెండు వారాల ప్రాంతీయ కోర్టుకు ప్రాంతిస్తూ శ్రీ భాస్కరన్ ఖైదీలను చక్కదిద్దే పద్ధతులను పెంపొందించవలసిన అవశ్యకత ఎంతైనా వుందని అన్నారు.

కేంద్ర పాంథికసంక్షేమ శాఖకు చెందిన జాతీయ సామాజిక రక్షణసంస్థ, ఖైదీల సంస్కరణకు సంబంధించిన రాష్ట్ర సంస్థలు ఈ కోర్సులను సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.

ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, లక్షద్వీపాలు పాండిచేరికి చెందిన జైలు అధికారులు ఈ కోర్సుకు హాజరవుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హోంశాఖ కార్యదర్శి శ్రీ కె.వి.ఎ.ఎస్.సుబ్రహ్మణ్యం అధ్యక్షోపన్యాసంలో జైలు సంస్కరణల విషయంలో ముఖ్య సమస్యలను పరిష్కరించే విషయమై రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించగలదని అన్నారు.

కారాగారాల డైరెక్టర్ జనరల్ శ్రీ షఫీ ఉల్లా ఖాన్ తమ స్వాగతోపన్యాసంలో ఖయిదీలయినప్పటికీ జైలు అధికారులు మానవత్వంతో మెలగిన నారికత పద్ధతులు అవలంబించాలని కోరారు. ఢిల్లీ జైలులో యిటీవల సంభవించిన పరిణామాలను ప్రస్తావించి జైళ్ళలో అత్యధిక భద్రత ఉండేట్లు చూడడానికి పిబ్బందిని పెంచవలసిన అవసరం వుందని ఆయన అన్నారు.

కు. ని. ఆపరేషన్లు చేయించుకున్న వారికి పారితోషికం తగ్గింది

ఆదోని, ఏప్రిల్ 15:

ఆదోనికి వెళ్లి లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు చేయించుకున్న మహిళలు తమకు రు. 245 కు బదులు రు. 145 మాత్రమే యిచ్చారని ఆరోపించారు. కలెక్టరు మంజూరుచేసిన నిధులు చాలక పోవడంతో రు. 145 మాత్రమే చెల్లించామని అధికారులు తెలిపారు. ఈ విషయాన్ని కలెక్టరు దృష్టికి తెచ్చామని ఆయన నిధులు మంజూరు చేయగానే ఆపరేషను చేయించుకున్న వారికి మిగతా వందరూపాయలు ముట్టజెప్పగలమని వారు వివరించారు. (కం)

శోభరాజ్ పరారీలో నేదియా పాత్ర

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

మార్చి 16న తిహార్ జైలునుంచి శోభరాజ్ మరో ఆరుగురు పరారీ కావటానికి జరిగిన కుట్రలో కోట్లాదిరూపాయల బాంబ్ దగా కేసులో ప్రధాన నిందితుడైన రాజీందర్‌సింగ్ నేదియాతోగల సంబంధం వుందని ఢిల్లీ పోలీసులు ధృవీకరించారు.

ఈ కుట్రను బట్టబయలు చేసేందుకు నేదియాను ప్రశ్నించవలసి వుందంటూ పోలీసులు ఢిల్లీ హైకోర్టు నుంచి ఒక ప్రొడక్షన్ వారంటు కూడ సంపాదించారు.

ప్రస్తుతం జైలులోవున్న నేదియా బాంబ్ దగా కేసులో బెయిలు పొందిచుకున్నా జైలు పరారీ కేసులో అరెస్టుచేయగలమని వారు అన్నారు.

[illegible] నేషనల్ బాంకుకు కోటి డాలర్ల [illegible] టోపీ పెట్టినందుకు, పోర్టరీ పాన్‌పోట్టు [illegible] నేదియాపై సి.బి.ఐ. [illegible] వారెంటు దాఖలు చేశారు.

శోభరాజ్ ద్వారా అనేక ఉపకారాలు పొందిన నేదియా తన బంధువుల ద్వారా 10 లక్షల రూపాయలు అతడికి అందజేసినట్లు తెలుస్తున్నది.

ఈ కేసులో అరెస్టయిన తల్లా అరదువాత బెయిలుపై విడుదలచేయబడ్డాడు.

గత సంవత్సరం మార్చి 1న అరెస్టు చేయబడిన నేదియా జుడిషియల్ కస్టడీకు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ శ్రీ వాసన్ ఏప్రిల్ 29వరకు పొడిగించాడు

నేదియా బెయిల్ పిటీషన్ విచారణను మే 5న చేపట్టగలమని శ్రీ వాసన్ ప్రకటించాడు.

శోభరాజ్ కేసులో అరెస్టయిన స్నేహితుడు పోలీసులు ప్రశ్నించడంపై పగటివేళనే ప్రశ్నించాలని శ్రీ వాసన్ ఆదేశించాడు.

ఎ పి టి టి సి ఎఫ్ కార్మిక సంఘాలు

హైదరాబాద్, ఏప్రిల్ 15:

ఎ. పి. పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య కార్మికసంఘాలలో తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ పతాకకింద రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య నేషనల్ వర్కర్స్ అండ్ స్టాఫ్ యూనియన్, తెలుగుదేశం పాడి పరిశ్రమాభివృద్ధి కార్మికసంఘం పనిచేస్తున్నట్లు పై రెండు సంఘాల ప్రధాన కార్యదర్శులు ప్రకటనల ద్వారా తెలియజేశారు.

బ్రహ్మోత్సవాలు

అనంతపురం, ఏప్రిల్ 15

బ్రహ్మసముద్రం మండల వేపలపర్తి గ్రామం శ్రీరంగనాథస్వామి ఆలయంలో 16 నుండి 26 వరకు బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా పశువుల దాతర నిర్వహిస్తారు. వేపలపల్లి చరిత్ర గ్రంథాన్ని ఆవిష్కరిస్తారు. (వి)

చర్మవ్యాధులు

(ఆస్త్మా, ఒళ్లు బలహీనతలకు)

నవ్వు, దురద, బిళ్ళలుగా లేవటం, రంగు మచ్చలు, పల్లరంగుపళ్ళలు చేపలపొట్టు మాదిరిగా రోజూ రావటం తిమ్మిరి, చుడుకు, ఇంకాఅన్ని చర్మ వ్యాధులకు ఆస్త్మా, దగ్గు, ఒళ్లు బలంలేనివారు జీవిత సుఖం లేని వారికి—మా ప్రధాన వైద్యులు.

డా॥ఆర్.వి. రాజన్ గారు R.M.P.(Govt.Regd)(ఇండియా)

ఈ క్రింది కేంద్రాలకు ప్రతి నెలా వస్తున్నారు. రోగము గలవాడు మా వైద్యుడిని వెంటనే సంప్రదించి, వారి సలహాలతో మందువాడి నయము చేసుకొనడానికి ఈ సందర్భాన్ని వదులకండి. సంప్రదించే ఫీజు 10రూపాయలు

సంప్రదించు వేళలు: ఉ. 10 నుండి సా. 4 వరకు.

17వ తేదీ	హైదరాబాదు	బాడ్‌మహల్ హోటల్, అబిడ్స్ రోడ్.
18వ తేదీ	వైజాగ్	బ్యాంబావన్ లాడ్జి, దాదాగార్డెన్,
19వ తేదీ	కాకినాడ	న్యూ ద్వారకా లాడ్జి.
20వ తేదీ	అమలాపురం	గౌరమ్ లాడ్జి, లీలామహల్ దగ్గర.
21వ తేదీ	రాజమండ్రి	శాంతినివాస్ లాడ్జి, మెయిన్ రోడ్.
22వ తేదీ	ఆదోనిగూడెం	తిరుమల గెస్ట్ హౌస్, రైల్వేస్టేషన్ ఎదుట.
23వ తేదీ	విజయవాడ	మోడర్న్ కేఫ్ సామారంగంబాక్.
24వ తేదీ	గుంటూరు	ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్‌రోడ్.

KARTHIKEYA VAIDYASALAI-PALANI 624601 [T.N

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

నం. 12/1986 తేది, 1-4-1986

ఈ క్రింది పనులకు సంబంధించి తేది, 22-5-1986 నాడు ఉ. 11 గంటల వరకు విడివిడిగా నీలువేసిన కెండర్లు ఈ క్రింది సంతకందారునిచే కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని వివరణ	పని సుమారు విలువ రూ.	చెల్లింతవలసిన ధరావతు సొమ్ము డిపాజిట్ రూ.
1)	గుంటూరు-మాచెర్ల సెక్షన్‌ను మీటర్‌గేజ్ నుండి బ్రాడ్‌గేజ్‌కు మార్చుట- తుమ్మలచెరువు మరియు నడికుడి స్టేషన్ల మధ్య సి. హెచ్. 93620 ఎం నుండి 94800 ఎం వరకు వంతెన ఇరువైపుల గట్టు మళ్లింపునందు మట్టి పనితో పాటు సి. హెచ్ 94206 ఎం (CL) వద్ద 4×20 ఎం (PSC) గల ప్రతిపాదింపబడిన వంతెన నం. 86 ను వెల్ ఫౌండేషన్స్, పబ్ స్ట్రక్చర్, మరియు ప్రిఫ్రెస్ట్ కాంక్రీటు గిర్డర్లతో సూపర్ స్ట్రక్చరలు వగైరాలతోపాటు నిర్మించుట.	48.55 లక్షలు	50,000
2)	హోతుమారి — జగ్గయ్యపేట క్రొత్త బ్రాడ్‌గేజ్ మార్గంమీద జగ్గయ్యపేట సమీపంలో గల మీకు మధ్యనే సిమెంట్స్ సమీపానకు తంపెట్టిన సైడింగ్—3×12 ఎం పి ఎస్ సి గిర్డర్లతో వంతెన నం. 7 తో పాటు వంతెనను నిర్మించుట — మరియు సైడింగ్‌నకు సంబంధించి రైల్వే పరిధుల వరకు గట్టు నందు మట్టి పని.	27.80 లక్షలు	50,000

గమనిక:

1) ప్రతి పనికి దరావత్తు సొమ్ము యీ క్రింద యివ్వబడింది.

(i) రు. 25,000/-లను నగదుగా/ఎఫ్ డి ఆర్ / డి డి గాను మిగిలిన రు. 25,000/-లను రైల్వే వారి నిర్ణీత నమూనా ప్రకారం బ్యాంకు గ్యారంటీ రూపంలో చెల్లించవలెను.

లేదా

(ii) రు. 50,000/—లను నగదుగా/ఎఫ్ డి ఆర్/డి.డి.గా చెల్లించవలెను.

2) రు. 25,000/-లు రైల్వే వద్ద శాశ్వత దరావత్తు సొమ్ము డిపాజిట్ క్రింద వుంటే ఆ సొమ్ము యీ కెండరునకు పరిశీలింపబడదు.

3) ప్రిఫ్రెస్డ్ కాంక్రీటింగ్ పనులలో అనుభవం గల కాంట్రాక్టర్లు మాత్రమే యీ పనికి దరఖాస్తు చేయాలి. కెండరుదార్లు తమ కెండర్లతోపాటు వీరు ఇటువంటి పనులలో అనుభవమునకు సంబంధించిన వివరాలు, స్కాల్వెస్సీ వగైరాలు తప్పక పంపవలెను. లేనిపక్షంలో కెండరు అసంపూర్తియైనదిగా భావించి తిరస్కరింపబడును. కెండర్లు తెరిచిన తర్వాత ఈ వివరాలకొరకు కెండరుదార్లతో సంప్రదింపులు జరుపబడవు.

కెండర్లు యీ క్రింద తెలిపిన విధంగా సొమ్మును చెల్లించి చీఫ్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్) దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారి కార్యాలయం నుండి పొందిన కర్ణిత ఫారములందే కెండర్లు పుంపవలెను.

స్వయంగా పోస్టు ద్వారా

పైన 1 వద్ద గల పనికి రు. 70+4.25 APGST 65+4.25 APGST
=74.25 =99.25

పైన 2 వద్ద గల పనికి రు. 50+3.05 APGST 75+3.05 APGST
=53.05 =78.05

కెండరు ఫారములు వ్యయంగా జారీచేయు ఆఖరు తేదీ : 2-5-1986.

కెండరు ఫారాలు పోస్టుద్వారా జారీ చేయబడు ఆఖరు తేదీ : 28-4-1986.

ఈ సొమ్మును చీఫ్ క్యాషియర్ దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారికి గాని లేదా డివిజనల్ క్యాషియర్ (పే) విజయవాడ, సికింద్రాబాద్, గుంతకల్, మరియు హుబ్లీ వారికి లేదా దక్షిణ మధ్య రైల్వేలో గల ఏదైనా స్టేషన్ మాస్టరునకుగాని చెల్లించవలెను. ఒరిజినల్ నగదు రసీదును కెండరు ఫారములు జారీ చేయవలసిందిగా కోరు అధ్యక్షునితోపాటు చీఫ్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్) దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారి కార్యాలయంనకు పంపవలెను. ఈ కార్యాలయంలో సరాసరి చెల్లింపు అంగీకరించబడదు. ఈ సొమ్ము తిరిగి యివ్వబడదు.

ఒకవేళ కెండరుదార్లు దరావత్తు సొమ్ము క్రింద నగదు చెల్లించకోరే పక్షంలో పదరు సొమ్మును చీఫ్ క్యాషియర్ వారి కార్యాలయం, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వద్ద 21-5-1986 నాడు ఉ. 2-30 గం. లకు ముందుగా డిపాజిట్‌చేసి, నగదు రసీదును కెండరుతోపాటు పంపవలెను.

కెండరు పెట్టె 22-5-86 నాడు ఉ. 11 గం.లకు మూసివేయబడును.

కెండర్లు 22-5-86 నాడు ఉ. 11.30 గం.లకు తెరవబడును.

చీఫ్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్)
సికింద్రాబాద్

PUB 13/86-87



నాటు తుపాకులు పట్టివేత

కదిరి, ఏప్రిల్ 15:

కదిరి తాలూకా తలుపుల మండల పరిధిలోని సోమాలగొంది గ్రామంలో పెనుకొండ ఎ. ఎస్. పి. శ్రీ రమణమూర్తి తాలూకా సి.ఐ. శ్రీ టి. కె. రామమూర్తి బృందం దాడి జరిపి 8 నాటు తుపాకులు స్వాధీనపరచుకొన్నారు.

ఎర్రన్న, మల్లిబాబ్జన, జయచంద్ర, వెంకటాద్రి, రామాంజనేయులు, శ్రీనివాసులు, మల్లినాయుడుల వద్ద నాటుతుపాకులు ఉన్నాయనే సమాచారంపై దాడి చేయగా వారివద్ద తుపాకులు దొరికాయి. యాతన కాలువ దగ్గర సుదర్శనరెడ్డి అనే వ్యక్తి వద్ద మరో నాటుతుపాకిని స్వాధీనపరచుకొని కేసు నమోదుచేశారు. (కం)

"విధుర ముఖమెదుగదు" అంటే యిదే: "చెత్త"కన్నలకుంది చిత్తుకాగితాలను—పాలలో నుంచి హంస "నీరు" వేరు చేసిన విధంగా వేరుచేసి, గోనెసంచులెత్తి దాన్ని నెత్తికెత్తుకొని అమ్ముకొనే యీ పిల్లలకిది రోడ్డుప్రక్క "గోడవారి" మంత స్థలం దొరికితే అదే హంసతూలికాతల్పం. అక్కడ చిత్తుకాగితాల గోనెసంచీయే మెత్తని పట్టుపరుపు—యిలాంటి దృశ్యాలు నగరంలోనిండుగా కనబడుతూంటాయి:

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radha Krishna, Phones: 236992, 235867.

సికిందరాబాద్‌లోని కొత్త రిజర్వేషన్ కాంప్లెక్స్.

దక్షిణ మధ్య రైల్వే ప్రగతి - దేశాభివృద్ధి సాధనలో మహత్తర పాత్ర

బొంబాయి లోని విక్టోరియా టెర్మినస్ రైల్వేస్టేషన్‌నుండి 1853 ఏప్రిల్ 16వ తేదీన తొలి రైలు కూత వేసి బయలు దేరింది. అనిదంగా భారతదేశంలో రైలు ప్రయాణం ప్రారంభ మయింది. 1953 లో భారతీయ రైల్వే శతవార్షికోత్సవాలు జరుపుకుంది. అప్పటినుండి ప్రతి సంవత్సరం రైల్వే వప్తాహం జరుపుకొంటున్నాము.

ఈ సందర్భంగా రైల్వేలు సాధించిన ప్రగతిని సమీక్షించుకుని, దానికి కారకులయిన వారిని బహూకృతులను చేయటం, రైల్వేల నిర్వహణను మరింతగా చేస్తున్నాము. అంతేగాక ఈసమయాన్ని ఆత్మ పరిశీలనకు, పునరంకితం కావటానికి సరైన అవకాశంగా భావిస్తున్నాం. గత వైభవాల నుండి పాఠాలు నేర్చుకొని రైల్వేల పని తీరు మెరుగుపరచుకోవడానికి తగిన కార్యాచరణను రూపొందించు కోవటానికి యిదే మాకు తగిన సమయం.

1966 లో దక్షిణ మధ్య రైల్వే ప్రారంభ మయినప్పటినుండి 1985-86 సంవత్సరం యీ విభాగానికి అత్యుత్తమమయిన సమయం. 1980-81 లో దూరాల ప్రయాణంలో ప్రయాణీకుల సంఖ్య తగ్గటం, ప్రభుత్వం రోడ్డు రవాణా ప్రయాణాలను ప్రోత్సహించాలని తమకన్న నిర్ణయ వలితం.

సరుకుల రవాణా

ధరల అదుపునకు, పారిశ్రామిక ప్రగతికి పెద్దయెత్తున సరుకుల రవాణా అత్యవసరమని అందరికీ తెలిసినదే.

పి. కె. శ్రీనివాసన్
జనరల్ మేనేజరు,
ద. మ. రైల్వే.

సింగరేణి గనులనుండి వివిధ తర్మల్ కేంద్రాలకు బొగ్గు, ఇనుప ఖనిజం, ఎరువులు, ఆహార ధాన్యాల రవాణాలలో ఉత్తమ లక్ష్యాలు సాధించింది. 1984-85 లో 21.43 మిలియన్ టన్నుల సరుకుల రవాణా కాగా 1985-86లో 26 మిలియన్ టన్నులు రవాణా చేసి 16 శాతం పెరుగుదల సాధించింది.

అసలు యీ సంవత్సరం రవాణా లక్ష్యం 25.5 మిలియన్ టన్నులు మాత్రమే.

సింగరేణి గనులనుండి యీ ఏడాది 9.3 మిలియన్ టన్నుల బొగ్గు చేరవేయడం వల్ల విజయవాడ, కొత్తగూడెం, తమిళనాడు లోని ఎన్నూర్, మహారాష్ట్ర లోని పర్లి విద్యుత్‌కేంద్రాలలో తగినంత బొగ్గు నిల్వలు సమకూరాయి.

గుంతకల్లు-హొస్పేట విభాగం నుండి మద్రాసు రేవుకు 5 మిలియన్ టన్నుల ఇనుప ఖనిజం ఎగుమతిమిశ్రం రవాణా అయింది.

ఈ ఏడాది 3.2 మిలియన్ టన్నుల సిమెంటు రవాణా జరిగింది. 1986-87 లక్ష్యాలు ఇంకా అధికముగా వున్నాయి. ఆ లక్ష్య సాధనకు తీవ్ర కృషి చేస్తున్నాము.

ఆర్థిక ఫలితాలు

1985-86 లో మొత్తం ఆదాయము రు. 652 కోట్లుకాగా నిర్వహణ వ్యయం పోను రు. 242 కోట్లు మిగులు వుంది. డివిడెండ్లు, అరుగుదల వ్యయం, పెన్షన్లు తీసివేయగా రు 69 కోట్లు మిగులు వుంటుంది.

ప్రయాణీకుల రైళ్ళు

ప్రయాణీకులకు సేవ చేయటానికి ద. మ. రైల్వే తీవ్ర కృషి చేస్తోంది. బస్సు కోచుల కొరత, కొన్ని విభాగాలలో రైల్వే లైన్‌ల సామర్థ్యం కొరతల వలన చేయదలచినంతగా చేయలేక పోతున్నాము. అయినా గతసంవత్సరం మద్రాసు-హైదరాబాద్‌ల మధ్య వారానికి మూడు సార్లు తిరిగే నూపర్‌ఫాస్టు ఎక్స్‌ప్రెస్, బల్లార్షా-గుంతకల్లు మధ్య బ్రాడ్‌గేజ్‌లో కొత్త రైలు, తిరుమల ఎక్స్‌ప్రెస్‌ను కాకినాడ వరకు, గుంతకల్లు-బల్లార్షా పాసింజర్‌ను హొస్పేట వరకు పొడిగించి, తిరుమల, కాకతీయఎక్స్‌ప్రెస్‌లకు అదనపు కోచులు కాచిగూడా-అజ్మీర్ ఎక్స్‌ప్రెస్‌ను వారానికి అయిదుసార్లు నడపటం, 30 స్టేషన్‌లలో కొత్తగా రైళ్ళ నిలుపుదల, హైదరాబాద్-నిజామాబాద్ ఎక్స్‌ప్రెస్‌కి ఎయిర్ కండిషన్ కోచ్, బాలేదు - నిజామాబాద్ ఎక్స్‌ప్రెస్‌ను వారానికి రెండుసార్లు కాజీపేట వద్ద దక్షిణ్ ఎక్స్‌ప్రెస్‌కి అనుసంధింపడం, తిరుపతికి మద్రాసు నుండి అదనపు రైలు ప్రవేశపెట్టడం వంటి సౌకర్యాలు కల్పించాము.

సౌకర్యాలు

ప్రయాణీకులకు అందించే సేవల నాణ్యత పెంచటానికి తగిన ప్రయత్నాలు చేస్తున్నాము. సికిందరాబాద్ స్టేషన్‌లో కొత్త రిజర్వేషన్ విధానం వలన కేవలం 30 నిమిషాలలో రిజర్వేషన్ లభిస్తోంది. రోజుకి 30 రైళ్ళలో 6000 బెర్తులు, సీట్లు రిజర్వు చేస్తున్నాము. ఇతర ముఖ్య స్టేషన్‌లకు దీనిని విస్తరించదలచాము.



దూర ప్రయాణీకులకు వేడివేడి భోజనం అందించే మారిన విధానం కూడా ప్రయాణీకుల అభినందనలను అందుకుంది. దీనివలన రైల్వేలకు 1985-86 లో రూ. 5.65 కోట్ల ఆదాయం లభించింది.

భద్రత

ద.మ. రైల్వేలలో ప్రమాదాల సంఖ్య గణనీయంగాతగ్గింది. గతసంవత్సరం 83 ప్రమాదాలు జరుగగా యీ సంవత్సరం 69 ప్రమాదాలు జరిగాయి. ప్రమాదాలకి కారణమైన 102 మందిని శిక్షించటంతో పాటు, ప్రమాదరహితమైన ఉద్యోగ నిర్వహణ చేసిన 476 మందికి బహుమతులు కూడా ఇచ్చాము. 1985 లో రైల్వే శాఖ భద్రతా నిధులు పొందాము.

మార్గాల ఆధునీకరణ

పాతబడిన రైలు మార్గాల ఆధునీకరణలో భాగంగా 725 కి. మీ. దూరం మార్గాన్ని పునర్నిర్మించాము. కొత్త కాంక్రీట్ స్లీపర్లతో 61 కి. మీ. మార్గం ఆధునీకరించాము. ఈ స్లీపర్‌ల నిర్మాణానికి వాలుగు కర్మాగారాలు నెలకొల్పాము. మొత్తం 593 కి.మీ. మార్గం ఈ స్లీపర్‌లతో నిర్మించారు.

అభివృద్ధి కార్యక్రమాలు

బీబీ నగర్, నడికుడి రైలు మార్గాన్ని ప్రయాణీకుల కోసం నల్లగొండ వరకు, సరుకుల రవాణా నిమిత్తం మిర్యాలగూడ వరకు ప్రారంభించాం. దీనివల్ల 74 కి. మీ. ప్రయాణ దూరం తగ్గటమే కాక, విజయవాడ, కాజీపేట జంక్షన్‌ల రద్దీ తగ్గుతుంది. 1986-87 లో ఈ మార్గానికిగాను రు. 5.5కోట్లు కేటాయించారు.

గుంటూరు - మాచెర్ల రైలు మార్గం మార్పు కొరకు రు 3 కోట్లు కేటాయించారు. ఈరెండు మార్గాలు నాగార్జునసాగర్ నదీజాలాల ప్రాంతములోని వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తుల రవాణాకు ఉపయోగిస్తాయి.

మోతుమర్రి-జగ్గయ్యపేటలైను, హనికిగర్-వందూర్ లైను, కేలాపూర్-పటాన్‌చెరువు లైను పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడతాయి.

విజయవాడ - మచిలీపట్నం వరకు వున్న విద్యుదీకరణను బల్లార్షాకు విస్తరిస్తున్నాం. రేపల్లె వరకు విద్యుదీకరణ 1986 నాటికి, బల్లార్షా వరకు 1988లో పూర్తి అగును.

పోచంపాడు ఎగువకాలువ పథకం వెంటనే చేపట్టాలి

జనగామ, ఏప్రిల్ 15

పోచంపాడు ఎగువ కాలువ పథకంపై సర్వేచేసిన నిపుణుల సంఘం గోదావరి వరద నీటిలో 20 టిఎంసీల నీటిని ఎగువ కాలువ మార్గంలో మూడు రిజర్వాయర్లు నిర్మించి వాటిలోకి మళ్లించవచ్చునని నూచించింది. సంఘం నివేదిక ప్రకారం ఐదువందల కోట్ల రూపాయలు ఖర్చయ్యే ఈ పథకాన్ని అమలు పరిస్తే తొమ్మిది లక్షల 71 వేల ఎకరాలకు సాగునీరు లభిస్తుంది.

ప్రభుత్వం ఈ పథకాన్ని చేపట్టాలని వరంగల్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ మాదర్ల జగన్నాథం కోరాడు. రైతులు అందరు ఐక్యంగా కొంత భాగం భరించడానికి సిద్ధంగా వున్నారని తెలిపాడు.

నీటికి కటకట

నీటి వనరులు పెంచుకోకుండా నిర్వహణా రహితంగా కొత్తగా నల్లాకనెక్షన్లు యివ్వడంవల్ల జనగామలో సహా వివిధ ప్రాంతాలలో మంచినీటి ఎద్దడి ఏర్పడింది. పట్టణంలోని ఐదో ఒక ప్రాంతంలో పైపులు పగిలిపోయి నీరు వృథా అవుతోంది. గత వేసవిలో రోజూ రెండు పూటలా నల్లాకు నీరు విడిచారు. ఈ వేసవిలో యివ్వడానికి రోజుకు ఒకపూట. కొన్ని ప్రాంతాలలో అరగంట మాత్రమే నీరు వదలడంతో పట్టణ పౌరులు యిబ్బందుల పాలవుతున్నారు.

మండల కేంద్రం మార్చాలని వినతి

మొంథాయి, లక్ష్మక్క, అక్కంపల్లి గ్రామాలను దేవరుప్పుల మండలంలో చేర్చాలని వరంగల్ జిల్లా బంజారా సేవా సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. లక్ష్మణ్ నాయక్ విజ్ఞప్తి చేశాడు. ప్రస్తుతం ఈ రెండు గ్రామాలు 13 కిలో మీటర్ల దూరంలోని కొడకండ్ల మండలంలో వున్నాయి. మండల కేంద్రం దేవరుప్పుల నీటికి మూడు కిలో మీటర్ల దూరంలోనే వుంది.

పైగా ఈ రెండు గ్రామాలను దేవరుప్పుల ఆంధ్రా బ్యాంకు దత్తత తీసుకుంది, ఈ గ్రామాల ప్రజలు పనులకోసం యిటు కడకండ్ల అటు దేవరుప్పుల మధ్య తిరుగుతూ సతమత మవుతున్నారు. ఈ కారణంగా మొంథ్రాయి, లక్ష్మక్కపల్లి గ్రామాలను కొడకండ్ల మండలం నుంచి విడదీసి దేవరుప్పుల మండలంలో కలుపాలని ఆయన కోరారు.

జనగామలో గిరిజన బాలికలకు, పాలకుర్తిలో గిరిజన బాలురకు వసతి గృహాలు ప్రారంభించాలని శ్రీ లక్ష్మణ్ నాయక్ కోరారు. (కం)

తెలుగు విశ్వవిద్యాలయంవారు 'ఉగాది' ఉత్సవాలు రవీంద్ర భారతిలో నిర్వహించిన సందర్భమున ప్రముఖ కళాకారులను సన్మానించినపుడు ప్రఖ్యాత ఛాయాగ్రాహకుడు శ్రీ వి. కోటేశ్వరరావు (జనత)ను ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు సన్మానించిన దృశ్యం.

రు. 20 కోట్లతో రాజోలిబండ కుడి కాలువ నిర్మాణం

ఆదోని, ఏప్రిల్ 15

రాజోలిబండ మళ్ళింపు పథకానికిగాను తుంగభద్రానదికి అడ్డంగా ఒక కిలో మీటరు దిగువన ఆనకట్ట నిర్మించడం జరుగుతుందని రాజోలిబండ కుడికాల్వకు సుమారు 20కోట్లుఖర్చుకాగలదని రాష్ట్రనీటిపారుదల శాఖ కమిషన్ ప్రభుత్వ సలహాదారు శ్రీ జి.రాజారావు ఇక్కడ చెప్పారు.

ఇందుకు సంబంధించి ఆయన కర్నూలు మునిసిపల్ కెండింగ్ ఇంజనీర్ శ్రీ మదన్ గోపాల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీ బి. చంద్రశేఖరయ్య శ్రీ లక్ష్మయ్యచెట్టి ఆ ప్రాంతాలను సందర్శించారు.

రాజోలిబండ కుడికాల్వ నిర్మాణంవలన ఎడమకాల్వక్రింద ఆయకట్టుపీడన తగ్గుతుందని అప్రాంతం ప్రజలు భయపడుతున్నారని కానీ అలాంటి అపోహలు అనవసరం అని ఆయన అన్నారు. అంతేగాక ముందు నూచించిన అయకట్టు కుడివైపున తగ్గదని శ్రీ రాజారావు హామీ ఇచ్చారు.

ఈకాల్వ నిర్మాణంవల్ల ఎడమకాల్వకు కాని తె.సి.కెనాల్ సంకేతలక్రింది అయకట్టుకుగాని దెబ్బ వుండదని ఆయన చెప్పారు. రాజోలిబండ కుడి కాల్వ తుంగభద్రానదికి అడ్డంగా ఒక కిలో మీటరు దూరాన దిగువభాగాన ఆనకట్ట నిర్మించడం జరుగుతుందని దీనితోపాటు సూగురు, పులిదిండ్ల, చాలెంగాల్ వద్ద మూడు బాలెన్సింగ్ రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని వాటికి 5.5 టి.ఎం.సి. నీరు కేటాయించడం జరుగుతుందని అన్నారు.

వరదనీరు వృధాగా పోయే బదులుగా ఈ మూడు బాలెన్సింగ్ రిజర్వాయర్లలో నిల్వ వుంచడం జరుగుతుందని ఆయన చెప్పారు. దీనికి రాఘవేంద్ర స్వామి కెనాల్ అని పేరు పెట్టడానికి ప్రభుత్వ అనుమతి కావాలని శ్రీ రాజారావు చెప్పారు

రాజోలిబండ రైతు మహాసభ అధ్యక్షుడు శ్రీ కె. యం. నాగప్ప, కార్యదర్శి శ్రీ విశ్వనాథరావు ఈ పర్యటనలో పాల్గొన్నారు. (కం)

భారత-ఇంగ్లాండ్ ఒకరోజు క్రికెట్ పోటీ టికెట్లకు గిరాకీ

లండన్, ఏప్రిల్ 15

మే 24న లండన్ ఓవల్‌మైదానంలో జరిగే భారత్ - ఇంగ్లాండ్‌జట్ల మధ్య ఒక రోజు అంతర్జాతీయ క్రికెట్ పోటీ టికెట్లకు విపరీతమైన గిరాకీ ఏర్పడింది. కేవలం 800 టికెట్లు మాత్రం మిగిలి ఉన్నాయి. ఇంతవరకు లక్ష, 15 వేల పౌండ్ల విలువగల టికెట్లు అమ్ముడయ్యాయి.

మున్సిపల్ చైర్మన్‌కు సిబ్బందికి మధ్య సమన్వయం లేక పనులు జరగడంలేదు

అనంతపురం, ఏప్రిల్ 15

స్థానిక మునిసిపల్ చైర్మన్‌కు, సిబ్బందికి మధ్య సమన్వయం సరిగా లేక అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడుతున్నాయని మాజీ చైర్మన్ శ్రీ ఏ. నారాయణరెడ్డి ఆరోపించారు. కాగా చైర్మన్‌గా వుండగా మంజూరు చేసిన పనులలో కొన్నిటిని ఈనాటికీ చేపట్టలేదుకు ఆయన వివరాలు ప్రకటించారు.

శ్రీ నారాయణరెడ్డి కథనం ప్రకారం పట్టణంలో పారిశుద్ధ్యం లోపించింది. పాకశాలల మరమ్మతు పనులు స్తంభించిపోయాయి. బోరింగులలో నీరు వచ్చేలా చేయడంలేదు. కుళాయిలలో నీళ్లు సరిగా రావు. కుళాయిలు లేని ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా అంతంత మాత్రంగానే వుంది. వీధి దీపాలు వెలగడంలేదు. కొత్తవి వేయించే నాథుడులేడు.

మంజూరైన బైపాస్ రోడ్డు పని చేపట్టలేదు. వాలుగయిదేళ్ళ క్రితం కుళాయిలకోసం పెట్టుకున్న దరఖాస్తులలో కొడుతున్నాడు. ఎక్కువ భాగం మంజూరికి నోచుకోలేదు. మంజూరైనవాటికి కనెక్షన్లు యివ్వలేదు.

పట్టణ ప్రజలు ప్రాథమిక సౌకర్యాలు లేక అనేక యిబ్బందులు పడుతున్నారు. ఇప్పటికయినా చైర్మన్, సిబ్బందికి కలిసి కట్టుగా వ్యవహరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు వేగిర పరచాలని శ్రీధరాయుడు రెడ్డితో పాటు వలువురు కౌన్సిలర్లు కూడా కుళాయిలకోసం పెట్టుకున్న దరఖాస్తులలో కోడుతున్నారు. (వి)

ఢిల్లీ మేయర్, డిప్యూటీ మేయర్ పదవులు కాంగ్రెస్ కైవసం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:

ఢిల్లీ మేయర్, డిప్యూటీ మేయర్‌గా శ్రీ మహేందర్‌సింగ్ సాథీ, శ్రీమతి అంజనా కన్వర్‌లు తిరిగి ఎన్నికయ్యారు.

కాంగ్రెస్ (ఐ) అభ్యర్థులయిన వీరు ప్రతిపక్షాలు ఉమ్మడిగా పోటీపెట్టిన బి.జె.పి. అభ్యర్థులు శ్రీ కాంతిదేశాయ్, శ్రీ బల్వాన్ సింగ్ సోలంకీలను వోడించారు. ఢిల్లీ మేయర్‌గా శ్రీ సాథీ కొనసాగడం యిది నాలుగో పర్యాయంకాగా శ్రీమతి కన్వర్ డిప్యూటీ మేయర్‌గా రెండో దఫా ఎన్నికయ్యారు.

సికిందరాబాద్‌లో చీఫ్ రేషనింగ్ ఆఫీసు కొత్త భవనాన్ని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. ఆర్. ప్రారంభిస్తున్న దృశ్యం. సభాపతి శ్రీ జి.నారాయణరావు ప్రభృతులనుకూడాచూడవచ్చు.



ఏప్రిల్ 12 న హైదరాబాదులో 'గ్రామీణ ప్రజలకు విద్య' అనే అంశంపై గోష్ఠిని ప్రారంభిస్తున్న పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ టి. వెంకటరెడ్డి.



మీకు బాగుగా సేవ చేయుటకు రైల్వేలకు తోడ్పడండి.

ముఖ్య ప్రజా సంబంధాల అధికారి,
దక్షిణ మధ్య రైల్వే, సికిందరాబాదు.